11-4Pg1exHMNWJQE.qxd:11-4Pg1exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1

సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
11-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 69 పేజీలు: 16 వెల: 6.50

రూ. 3880 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన

రెచ్చగొడితే మేం భయపడం చైనా విదేశాంగ ప్రతినిధి

5లో

## ఐటి కంపెనీలకు నామమాత్రపు ధరకే
# భూ కేటాయింపులు



### రూ. 31,167 కోట్లు పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు
### ఉపాధి పొందినవారి వివరాలతో ప్రత్యేక పోర్టల్

**విజయవాడ, ఏప్రిల్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్య రూపం దాల్చడంకూడా అంతేముఖ్యం అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపిబి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఐ అండ్ సీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి..ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు.
సమావేశంలో పాల్గొన్న ఐటిఅండ్ హెఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకు తగ్గట్టు ఐటీపాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచిం >>2



## తహవ్వుర్‌రాణా
# అరెస్టు
### తీహార్ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ముంబయి ఉగ్రదాడి సూత్రధారి తహవూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయంలో దిగింది. ఆతడిని అక్కడినుంచి తీహార్‌జైలుకు తరలించే ఏర్పాట్లుచేస్తున్నారు. కమాండర్ల భద్రతా వలయంతో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నిండిపోయింది. రాణా భారత్‌కు వచ్చాడని తెలియగానే ఎంతోమంది భారతీయులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. దేశ వాణిజ్య రాజధానిపై ఉగ్రదాడి జరగడానికి కారకుడైన తహవూర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. జైలులో అతడికి ప్రత్యేక ఏర్పాట్లేవీ చేయొద్దని కోరుతున్నారు. వీలైనంత త్వరగా రాణాను ఉరితీయాలని వాదిస్తున్నారు. రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకురావడం అనేది మోడీ సర్కారు ఘన విజయమని అభినందిస్తున్నారు. తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చి జైల్లో వేశాక, ప్రత్యేక వసతులేవీ కల్పించకూడదన్నారు. బిర్యానీ, ప్రత్యేక సెల్ వంటివేవీ రాణాకు ఇవ్వకూడదని తౌఫిక్ పేర్కొన్నారు.
రాణా లాంటి నీచులకు ఉరే సరి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రముఖ వార్తాసంస్థతో ఛోటూ చాయ్‌వాలా మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎదుర్కోవడానికి దేశంలో కఠినమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ముంబయి ఉగ్రదాడిలో ఎంతోమందిని చంపిన టెర్రరిస్ట్ అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవూర్ రాణాకు జైలులో ప్రత్యేక సెల్ కానీ, బిర్యానీ కానీ ఇవ్వకూడదు. ఆ నీచుడికి అదనపు సౌకర్యాలేవీ కల్పించకూడదు. అందుకోసం రూ.కోట్లు ఖర్చు చేయకూడదు" >>2

## లే అవుట్లకు పట్టణాభివృద్ధి సంస్థల్లోనే
# అనుమతులు

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పది పట్టణాభివృద్ధి సంస్థల్లో భవన నిర్మాణాలకు లేఅవుట్లకు పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకుని కార్యాలయం నుంచి ఇక అనుమతులు తీసుకోవాల్సిన పనిలేదు. పట్టణాభివృద్ధి సంస్థల్లోనే అనుమతులిచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏలూరు, కడప, ఒంగోలు, చిత్తూరు, పలమనేరు, బొబ్బిలి, శ్రీకాకుళం, పల్నాడు, బాపట్ల అమలాపురం పట్టణాభివృద్ధి సంస్థల్లో అధికారులు ఉద్యోగుల కొరత కారణంగా వాటి పరిధిలో వివిధ నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకుని కార్యాలయం నుంచి ఇప్పటివరకు అనుమతులు తీసుకునేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఐఎఎస్, గ్రూపు-1 అధికారులను పది పట్టణాభివృద్ధి సంస్థల్లో వైస్ ఛైర్మన్లుగా నియమించింది. పట్టణ ప్రణాళిక విభాగంలోనూ అధికారులు ఉద్యోగులను అందుబాటులో ఉంచారు. ఇకనుంచి పట్టణాభివృద్ధి సంస్థల్లోనే అన్ని రకాల అనుమతులు తీసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## 17 మంది డిఎస్పీలు బదిలీలు

**విజయవాడ,ఏప్రిల్10, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెయిటింగ్‌లో ఉన్నవారితో సహా 17మంది డిఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసారు. వెయిటింగ్‌లో ఉన్న బి.జయరామ్‌ను రాజమండ్రి డీఎస్ఆర్పీగా నియమించారు. పి.మల్లిఖార్జున రావును వీ అండ్ ఈ డిఎస్పీగాను,ఎం.భక్తవత్సలంను తిరుపతి ఎస్‌డిపివోగాను.వివి రమణ కుమార్‌ను ప్రకాశం జిల్లా విమెన్ పీఎస్ డీఎస్పీగాను, డి.సోమన్నను ఎసిబి డీఎస్పీగాను టి.శ్రీనివాసులను ఒంగోలు ఏపీఎస్పీ సెవెంత్ బెటాలియన్‌డీఎస్పీగాను. యు.బంగా ర్రాజుకు వీ అండ్ఈ డిఎస్పీగా కె.రవికుమార్‌కు సిఐడి డిఎస్పీగాను, >>2

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు టిడిపి కార్యకర్త అరెస్టు



**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌పై టిడిపి అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. పార్టీ నుంచి కిరణ్‌ను సస్పెండ్ చేసింది. అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని నేతలను టిడిపి అధిష్ఠానం ఆదేశించింది. దీంతో పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతో గుంటూరు పోలీసులు చేబ్రోలు కిరణ్‌పై కేసు నమోదు చేశారు.
**చేబ్రోలు కిరణ్ అరెస్ట్...**
మాజీ సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన >>2

# రోల్ మోడల్‌గా మంగళగిరి ఆసుపత్రి
## 13న శంకుస్థాపన: మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.
**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం..**
ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.
**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం..**
చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్‌లో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటుచేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.
**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్..**
యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేష్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.
**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల...**
1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేష్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది.



**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి..**
దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషిచేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసంఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించను న్నారు. వీటితో పాటు చెరువులు, పార్కులు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో లోకేష్ ప్రజలమనస్సు గెలుచుకున్నారు.

## భారీగా పెరిగిన ఎక్సైజ్ ఆదాయం
### బెల్టు షాపులు నిర్వహిస్తే లైసెన్సులే రద్దు చేస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

**అనంతపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మద్యం షాపుల వారు ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి ఫైనేసి రెండోసారి ఆయా దుకాణం లైసెన్సును రద్దు చేస్తా మన్నారు. సిఎం చంద్రబాబుతో మాట్లాడి రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేస్తామన్నారు. మద్యం కుంభకోణంపై దర్యాప్తుకు సిట్ వేసామని, ఆ నివేదిక ఆధారంగా మద్యం కుంభకోణంలో బాధ లేని వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని సోముల దొడ్డి గ్రామంలో నూతనంగా 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో గోడౌన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు, అనంతపురం, మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత దగ్గుబాటి వెంకటేశ్వర >>2

# 49% పెరిగిన ఆస్తిపన్ను వసూళ్లు
## పురపాక మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీలు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపును నిర్వహించారు.. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్ల పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్‌లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్‌లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు గతేడాది కంటే ఈసంవత్సరం పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పనకు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మరియు మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు.
నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014- 19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకు >>2



గురువారం నర్సింగ్ విద్యాసంస్థల ప్రతినిధులతో సమీక్షిస్తున్న ఆరోగ్య మంత్రి సత్యకుమార్

## కామన్ ఎంట్రన్స్‌తోనే
# నర్సింగ్ విద్య
### ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మే 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నిర్వహణ,విద్యా నాణ్యత ప్రక్షాళనపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం నర్సింగ్ విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు పలు నిర్ణయాల్ని తీసుకుందని ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో గురువారం మూడు గంటలకు పైగా పలు అంశాలపై డాక్టర్ ఎన్టీయార్ వైద్య విశ్వ విద్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యా రంగాన్ని మెరుగుపర్చేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలకు ఈ సమావేశంలో పరిష్కారాలు కనుగొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి నర్సింగ్ కాలేజీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పలు సమస్యలకు పరిష్కారాలను కోరారు.వివిధ కారణాల వల్ల ప్రతి ఏడాదీ నవంబరులో జరుగుతున్న ప్రవేశాలకు చరమగీతం పాడి జులై నాటికి ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. నర్సింగ్ కాలేజీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ఈ నిర్ణయం పరిష్కరిస్తుందంటూ అసోసియేషన్ స్వాగతించింది.
2025-26 విద్యా సంవత్సరంలో నర్సింగ్ కామన్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ పరీక్షను ప్రతి ఏడాదీ జూన్ రెండో వారంలో నిర్వహించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియను ఏప్రిల్‌లో మొదలుపెట్టి జులైనాటికిపూర్తిచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో బియస్సీ (నర్సింగ్) కోర్సుల్ని అందించే కాలేజీల్లో ప్రతి ఏటా దాదాపు 13,000 ప్రవేశాలు జరుగుతాయి. ఇట్టి ప్రవేశాలకు కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం మొదటి సారిగా ఎపిలో జరుగనుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్, రాష్ట్రాల స్థాయిలో జరిగే ఎంసెట్ వంటి పోటీ పరీక్షల ద్వారా నర్సింగ్ విద్యలో ప్రవేశాలు చేస్తున్నారు. పలు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా >>2

# పెట్టుబడులకు పూర్తి భరోసా మాదే
## పర్యాటక మంత్రి దుర్గేష్



ప్రముఖ అతిథ్యరంగ సంస్థల ప్రతినిధులతో మంత్రి దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పర్యాటక విధానం 2024-29తో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఇన్వెస్టర్లతో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తొలి రోజు 30 కంపెనీలతో భేటీ అయిన మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట బృందం రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్‌లో ఏప్రిల్ 8-10 వరకు జరిగిన దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న 15 జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత హోటల్స్ గ్రూప్స్, ట్రావెల్స్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రధానంగా ఆస్కాట్, అకార్ హోటల్స్, వెల్‌నెస్ రిసార్ట్స్‌లో పేర్గాంచిన బెల్జియం కంపెనీ >>2

11-4pg2exHMNWJQE.qxd:11-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1





స్లోవేకియాలోని బ్రటిస్లావా నగరంలో జరిగిన రామాయణ పప్పెట్‌షో తిలకించిన రాష్ట్రపతి ముర్ముకు హనుమాన్ జ్ఞాపికను బహూకరిస్తున్న దృశ్యం

# ఎంట్రన్స్‌తోనే నర్సింగ్ విద్య

>> ప్రవేశాలు జరుగుతున్నా అది నర్సింగ్ విద్య చదివే వారి ప్రయోజనాలకు అవరోధంగా మారుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. బైపిసి గ్రూపుతో ఇంటర్‌లో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు ఆన్ లైన్‌లో నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. జిఎన్ ఎం నర్సింగ్ కోర్సుల్లో కూడా ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు చేపట్టేందుకు చట్టబద్ధమైన బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌ను ఏర్పాటు చేయాలన్న సూచనను మంత్రి అంగీకరించి తగు చర్యల్ని చేపట్టాలని ఆదేశాలిచ్చారు. మూడేళ్ల వ్యవధితో కూడిన జిఎన్ ఎం నర్సింగ్ కోర్సులకు వార్షిక బోధనా రుసుం రూ.15,000, నాలుగేళ్ల పాటు సాగే బియస్సీ(నర్సింగ్) కోర్సులకు రూ.19,000 గా మాత్రమే నిర్ధారించడం వల్ల నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బోధనా రుసుంను నిర్ధారించడానికి అనుసరిస్తున్న విధివిధానాల్ని క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవిక దృక్పథంతో ఈ విషయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, వాటి నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు ఆయా ప్రభుత్వాలు 52 జీఓలను విడుదల చేశాయని, దీని ఫలితంగా పరస్పర వైరుధ్యాలతో కూడిన పలు జీఓల వల్ల గందరగోళం నెలకొందని, వీటన్నిటినీ పరిశీలించి సులభతర దిశానిర్దేశం చేసే ఒక సమగ్ర జీఓను రూపొందించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ విషయాన్ని పరిశీలించిన మంత్రి మూడు నెలల్లో జులై మాసంలో సమగ్ర జిఒను రూపొందించేలా తక్షణ చర్యల్ని తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణలపై పలు ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో ఆయా విద్యా సంస్థల పత్రాల పరిశీలనలో వెల్లడైన అంశాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసే నిరభ్యంతర సర్టిఫికెట్, కాలేజీలు నిర్వహించే ట్రస్టు/ సొసైటీల ఏర్పాటుకు సంబంధించిన పత్రాలు, స్వంత భవనాల లభ్యత, నియమాల మేరకు పేరెంట్ ఆసుపత్రుల లభ్యత వంటి అంశాలకు సంబంధించిన పత్రాల్ని అధిక మోతాదులో ఆయా సంస్థలు సమర్పించని వైనాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ అసోసియేషన్ ప్రతినిధులకు వివరించారు.

నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, నాణ్యమైన విద్యను అందించడంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీకి అవకాశంలేదని, ఈ విషయాల్లో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. నిర్ధారించిన ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేయడం, పలు రకాలైన ఒత్తిళ్ల ద్వారా విద్యార్థుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని కాలేజీ యాజమాన్యాలపై ఫిర్యాదులొస్తున్నాయని, ఈ వైఖరిని మార్చుకోవాలని మంత్రి హెచ్చరించారు. విద్యా సంవత్సరాన్ని నవంబరుకు బదులుగా జులైలోనే ప్రారంభించడానికి అంగీకారం కుదిరినందున ఇటీవల జరిగిన పత్రాల పరిశీలనలో పలు అంశాలకు సంబంధించి వెల్లడైన లోపాల్ని ఆయా సంస్థలు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సవరించుకోవాలని, లేకుంటే ప్రవేశాలకు అనుమతించేది లేదని మంత్రిసత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. 20 ఏళ్ల తర్వాత నర్సింగ్ కాలేజీల యాజమాన్యాలతో పలు విషయాలపై చర్చించేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసి, పలు సమస్యలకు పరిష్కారాలు చూపినందుకు నర్సింగ్ కాలేజీల అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆశయాల మేరకు నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించేందుకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు

**శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 8వ తేదిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలీ ప్యాడ్ వద్ద హెలీకాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తేలా చేశారన్న విషయమై రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం, పాపిరెడ్డిపల్లి గ్రామంలో మృతి చెందిన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అక్కడ జరిగిన అల్లర్లకు బాధ్యుడిగా పేర్కొంటూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డితో పాటు ఆయన అనుచరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సిఐ తెలియజేశారు. వైసిపి సెక్షన్ 186,188,341,332ల క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా హెలికాప్టర్ నిలబడే ప్రదేశంలో మట్టుం ఏర్పడిన బారికేడ్లను ధ్వంసం చేసి విధులలో ఉన్న పోలీసులపై దాడిచేయడంతో పాటు వారిని తోసేసి హెలికాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తేలా వ్యవహరించారని పేర్కొంటూ తోపుదుర్తి ఆయన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఈ ఘటనలో ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉందో సిసి ఫుటేజ్ ల ఆధారంగా తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపింది. కాగా జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

# పెట్టుబడులకు పూర్తి భరోసా మాదే

>> కొర్యెండాంక్, గ్రీన్ పార్క్ హోటల్స్, ఫెర్న్ హోటల్స్, యూఎస్ఏ కి చెందిన వైల్డ్ ఫ్లవర్ హోటల్స్,ట్రిడెంట్ హోటల్స్, వెల్ నెస్ బ్రాండ్ అయిన ఎలెనా తదితర హోటల్స్ (గ్రూప్) ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ నేపథ్యంలో సింగపూర్‌కు చెందిన అస్కాట్ గ్రూప్ తమ సిటాడైన్స్ హోటళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టైర్ 2,3 నగరాల్లో నెలకొల్పేందుకు ఆసక్తిని కనబరిచారు. ఐకార్ హోటల్స్ ప్రతినిధులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఐబిస్ బ్రాండెడ్ హోటళ్లను ఏర్పాటు చేయాలని భావించారు. ట్రైడెంట్ హోటల్స్ యాజమాన్యం విశాఖపట్నం, తిరుపతి, హార్సిలీ హిల్స్ లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తం చేసింది. మొత్తంగా రెండు రోజుల ముంబయి పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ బృందం దాదాపు 45 ప్రఖ్యాత సంస్థలతో సమావేశమైంది. ఈ సందర్భంగా పిపిపి విధానంలో పర్యాటకాభివృద్ధి చేయాలని సంకల్పించామని ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. పెట్టుబడిదారులకు మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రముఖ గమ్యస్థానాలు, పెట్టుబడుల కోసం ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్న ప్రదేశాలు, అందుబాటులో ఉన్న కనెక్టివిటీ, ప్రోత్సాహకాలు, సింగిల్ విండో క్లియరెన్స్, రాష్ట్ర పర్యాటక ప్రత్యేకతలు తదితర అంశాలను స్పష్టంగా వివరించారు. ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ ఇంకా ఏమన్నారంటే వైజాగ్, తిరుపతి, శ్రీశైలం పిచ్చుకలంక, అరకు, అమరావతి మరియు కొత్తగా చేపట్టబోయే పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్ట్ నెలకొల్పాలని కోరారు. ప్రస్తుతం చేపట్టిన పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించిన నిర్వహణపై దృష్టిపెట్టాలని అవసరాన్ని వ్యక్తపరిచారు. ప్రఖ్యాత బ్రాండ్లతో ఇన్వెస్టర్లను అనుసంధానించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. విశాఖపట్నం, తిరుపతిలలో పర్యాటక ప్రాజెక్టులకు అవసరమైన భూమిని గుర్తించామన్నారు. గోల్ఫ్ రిసార్ట్ కోసం బెంగళూరు అనంతపురం జాతీయ రహదారిపై భూమి అందుబాటులో ఉందన్నారు. ఇన్వెస్టర్లకు సైట్ సందర్శన చేసేందుకు గూగుల్‌తో సంబంధిత సమాచారం పొందుపరచడమేకాక, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం ఉండేలా ఎస్కార్ట్ బృందాన్ని నియమించామని వెల్లడించారు.పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో విశాఖపట్నంలో 117 గదుల హోటల్ నిర్మాణం కోసం మైనర్ హోటల్స్ మరియు సనోర్ రిసార్ట్‌ల మధ్య కీలక అవగాహన ఒప్పందం జరిగింది. ఇరు సంస్థలు సంతకాలు చేసుకున్నాయి. ఈ సంస్థల రాష్ట్రంలో పర్యావరణ అనుకూల లగ్జరీ రిసార్ట్స్ ఏర్పాటు చేయనున్నాయి.తొలిరోజు మారియట్, హోటల్ గ్రూప్, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హామా, బీఎస్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్రూక్‌ఫోర్, హిల్టన్,సుజా హోటల్స్, ది బీవ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ బీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి తదితర జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయిన బృందం రెండో రోజు మరింత ఉత్సాహంతో ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమల ప్రతినిధులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిసి కీలక అంశాలపై చర్చించారు.

# భూ కేటాయింపులు

>> చారు. ఇప్పటివరకు రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపిబి సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,71,379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపిబి సమావేశాలు ఇప్పటికే నిర్వహించడం విశేషమన్నారు.. 5వ ఎస్ఐపిబి ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు గమనిస్తే, మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ విజయనగరం జిల్లా రూ.2,063 కోట్ల పెట్టుబడులుతో 1,000 ఉద్యోగాలను కల్పిస్తోంది.ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ ఎంపీ సెజ్, నాయుడుపేట రూ.4,200 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు కల్పిస్తోంది.ఎల్జీ వెండర్స్ సంస్థ శ్రీసిటీ, తిరుపతి జిల్లా రూ. 839 కోట్ల పెట్టుబడులు, 692 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. ప్రొటీరియల్ లిమిటెడ్‌సంస్థ శ్రీసిటీ, తిరుపతి జిల్లాలో రూ. 1,055 కోట్ల పెట్టుబడులు, 515 ఉద్యోగాలు కల్పిస్తోంది. స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.459 కోట్ల పెట్టుబడులు, 559 ఉద్యోగాలు కల్పిస్తోంది. ఎట్రా సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.585 కోట్ల పెట్టుబడులు, 477 ఉద్యోగాలు కల్పిస్తోంది.డిక్సాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ తిరుపతి జిల్లా, కడప జిల్లాలుల్లో అవిశా ఫుడ్స్ అడ్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెట్టుబడులు పెడుతుంది.కృష్ణా జిల్లాలో రూ.500 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు కల్పిస్తోంది.రామ్కో సిమెంట్స్ నంద్యాల జిల్లాలో రూ.478 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు కల్పిస్తోంది. హెచ్ఎఫ్‌సీఎల్ ఎంఎండబ్ల్యుఎల్ సంస్థ సత్యసాయి జిల్లాలో రూ.1,198 కోట్లు, 870 ఉద్యోగాలు కల్పిస్తోంది, టాప్‌స్టోన్ మెటల్స్, అలాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీకాకుళం జిల్లాలో రూ. 32 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విశాఖపట్నంలో రూ.1,370 కోట్ల పెట్టుబడులు, 12,000 ఉద్యోగాలు కల్పిస్తోంది.ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నంలో రూ.5,728 కోట్ల పెట్టుబడులు, 2,500 ఉద్యోగాలు కల్పిస్తోంది. జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ సంస్థ కర్నూలు జిల్లా, 88 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్, రూ. 660 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అనంతపురం జిల్లాలో 540 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్, రూ.3,000 కోట్ల పెట్టుబడులు, 1,860 ఉద్యోగాలు కల్పిస్తోంది. చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ తిరుపతి జిల్లాలో 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.2,450 కోట్ల పెట్టుబడులు, 2,400 ఉద్యోగాలు కల్పిస్తోంది. చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సత్యసాయి జిల్లా, 2,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.7,000 కోట్ల పెట్టుబడులు, 6,900 ఉద్యోగాలు కల్పిస్తోంది. తాజాగా రాష్ట్రంలో 17 సంస్థలు వివిధ జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నాయి. వీటన్నింటని క్షేత్రస్థాయిలో కార్యచరణకు తీసుకుని రావాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.మనం పెట్టుబడుదారులకు అవసరాన్ని బట్టి ఆదాయపు పన్ను రాయితీలు కల్పిస్తాం.భూసేకరణలో సహకారాన్ని అందిస్తామన్నారు.ఈ అంశం గుర్తించి రాష్ట్రీయ,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఇన్వెస్టర్లుకు అవగాహన కల్పించాలన్నారు. అప్పుడే మన అంచనాలకు అనుగుణంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్. టిజి భరత్, బిసి జనార్ధన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌గారు తదితరులు పాల్గొన్నారు.

# 49% పెరిగిన ఆస్తిపన్ను వసూళ్లు

>> రాగలి టగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్‌గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 50 స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50 యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్‌కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్లినప్పుడుకూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2లోపు తొలగించాలని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్‌గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకాలంలో ఏం చేయబోతున్నామో నిర్ధేశించుకుని తెలుసుకోవాలన్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయమన్నారు.. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు.. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## డిఎస్పీలు బదలీలు

>> ఎం.మహేశ్వరరావును విజయనగరం పిటిసి డిఎస్పీగాను, బి.సుబ్బారావును గుంటూరు విమెన్ పిఎస్ డిఎస్పీగాను బి.వి సుబ్బారావుకు ఎసిబి డిఎస్పీగాను,. కెవి.సత్య నారాయణకు రాజమండ్రి విమెన్ పిఎస్ డిఎస్పీగాను బి.నాగేశ్వరరావును, నార్త్ కోస్టల్ సెక్యూర్టీ డిఎస్పీగాను నియమించారు. ఇంటిలి జెన్స్ డిఎస్పీ జీఆర్‌ఆర్ మోహన్‌ను సిఐడి డిఎస్పీగాను,నార్త్ కోస్టల్ సెక్యూర్టీ డిఎస్పీ టి.గోవిందరావును డిఎస్పీ వి అండ్ ఈ కు అప్పాకు చెందిన యు.నరసింగప్పను పెను కొండ డీఎస్పీగాను బదిలీచేసారు.అక్కడి డిఎస్పీ వై.వెంకటేశ్వర్లునుపోలీసు హెడ్‌కు రిపోర్ట్ చేయాలని డిజిపి ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## అనుచిత వ్యాఖ్యలు

>> టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను మంగళగిరి గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ ఇబ్రహీంపట్నం వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే టిడిపి అధిష్టానం కిరణ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. పార్టీ నుంచి కిరణ్‌ను సస్పెండ్ చేసింది. టిడిపి నేతలే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి మంగళగిరి తరలిస్తున్నారు.

## పోలీసుల అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల

**విజయవాడ,ఏప్రిల్10, ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చేబ్రోలు కిరణ్‌ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఆయన అడ్డగించారు. అంతేకాక అతని అంతు చూస్తామని బెదిరించారు. కిరణ్‌ను మంగళగిరి నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గుంటూరు వరకూ పోలీసు వాహనాన్ని మాధవ్ వెంబడించారు. ఈ క్రమంలో విధులను అడ్డుకుంటున్నారని మాజీ ఎంపీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల విచారణలో ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి రా.3.32
ఉత్తరఫల్గుణి మ.3.11
వర్జ్యం రా.12.37-రా.2.25
దు.ఉ.8.25-9.15, 2) మ.12.34-మ.1.24
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**వృషభం :** బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందు కుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ఖర్చులు పెరుగుతాయి వాహనసౌఖ్యం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు ఆశా జనకంగా ఉంటాయి. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఋణ వత్తిడులు తొలుగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**తుల :** పూర్వపు మిత్రులనుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి. స్వల్ప ధనలాభాలు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణ బాధలు ఎదురైన అధిగమిస్తారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తువులు కొనుగోలు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. భూతగాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. తగాదాలు కొంత వరకు తీరుతాయి.

**మీనం :** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. ఖర్చులు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం తమిళనాడులోని వెల్లింగ్‌టన్‌లో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# భారీగా పెరిగిన ఎక్సైజ్ ఆదాయం

>> ప్రసాద్ ఎమ్మెస్ రాజు బండారు శ్రావణి శ్రీ, ,జి.ఏ.డి (పొలిటికల్) రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, ఏపిఎస్‌బిసి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, డిస్టలరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, సబ్ కమిటీని వేసుకొని ఆరు రాష్ట్రాలను పరిశీలించి నూతన మద్యం పాలసీని తీసుకొచ్చామన్నారు. తద్వారా ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని, నేడు 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఎంఎఫ్ఎల్ డిపో 30వ గోడౌన్‌ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, మద్యం దుకాణాల కేటాయింపు కోసం 90 వేల దరఖాస్తులు అందాయని,దరఖాస్తుల ఫీజు ద్వారా సుమారు1800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు.వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు.మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు.మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి అయితే అయిదు లక్షలు రూపాయలు కాంపౌండ్ను వసూలు చేయడం జరుగుతున్నదని, రెండవసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆషాపుల లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలోజరిగిన మద్యం కొనుగోళ్ల అక్రమాలన్నీ వెలికి తీస్తున్నామని, మద్యం అక్రమాలను నిగ్గుతేల్చడానికి సిట్ ను ఏర్పాటు చేశామని, మద్యం స్కాం లో బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కప్రజా ప్రతినిధిపై అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడం జరిగిందన్నారు. మొన్న రాప్తాడు నియోజకవర్గానికి వచ్చి కుటుంబ కలహాలతో జరిగిన హత్యను రాజకీయం చేయడానికి డబ్బులు ఇచ్చి జనాలను పోగుచేసి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నారని దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు.

# తహవ్వూర్ రాణా అరెస్టు

>> అని భారత ప్రభుత్వాన్ని తౌఫిక్ కోరాడు. రాణాకు మరణశిక్ష విధిస్తే సంబరాలు చేసుకుంటా. 'ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొస్తున్నారు అనేది పెద్ద శుభవార్త. అతడ్ని 15 రోజులు లేదా రెండు, మూడు నెలల్లోగా బహిరంగంగా ఉరితీయాలి. రాణాకు మరణశిక్ష విధిస్తే నేను సంబరాలు చేసుకుంటాను. అతడిని రక్షించేందుకు ఇతరులు ప్రయత్నించేలోగా ఉరితీసేయాలి. అలాంటి ఉగ్రవాదులను అంతం చేసేందుకు కఠిన చట్టాలు కావాలి. రాణాను భారతదేశానికి అప్పగించినందుకు అమెరికా ప్రభుత్వానికి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు" అని మహ్మద్ తౌఫిక్ పేర్కొన్నారు. "ముంబై ఉగ్రదాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన సహాయం చేసింది. అయితే డబ్బులతో ఎవరి ప్రాణాలనూ తిరిగి తీసుకురాలేమని మనం గుర్తించాలి" అని ఆయన కామెంట్ చేశారు. తహవూర్ రాణాను న్యూఢిల్లీలోని తీహార్ జైలులో అత్యంత భద్రత కలిగిన వార్డులో ఉంచుతారని అంటున్నారు. ఈ నేపథ్యంలో తౌఫిక్ సహా కోట్లాది మంది భారతీయుల వాదన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

# మార్క్ శంకర్ ఇంటికి వచ్చేశాడు

## కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ క్రమంగా కొలుకొంటు న్నారు.అతను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి అక్కడి నివాసగృహానికి చేరుకున్నారు.మార్క్ ఆరోగ్యంపై పవన్ అన్నయ్య మాజీ కేంద్రమంత్రి చిరంజీవి గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. మాట్లాడుతూ.. మాబిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు. మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మామూలుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటుంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటుంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు.

# ఆర్సీబీపై ఢిల్లీకేపిటల్స్ విజయం

## ఆరువికెట్ల నష్టంతో రాయల్ ఛాలెంజర్స్ ఓటమి



**బెంగళూరు, ఏప్రిల్ 10:** చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ పరువు తీసుకుంది. సొంతగడ్డపైనే ఢిల్లీ కేపిటల్స్ విజయాన్ని కట్టడిచేయలేకపోయింది. ఐపిఎల్ 18వ సీజన్‌లో 24వ మ్యాచ్‌గా జరిగిన ఆర్సీబీ, ఢిల్లీకేపిటల్స్‌జట్ల మధ్య హోరాహోరీ జరిగినా ఢిల్లీని ఆర్సీబీ బౌలర్లు నిలువరించలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ ఏడు వికెట్ల నష్టానికి 163 పరుగులుచేసి ప్రత్యర్థికి 164 పరుగులు లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ కేపిటల్స్ నాలుగు వికెట్ల నష్టానికి 169 పరుగులుచేసింది. 13 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో గెలిచి ఢిల్లీసేనసత్తాచూపించింది. పవర్‌ప్లేలో కీలక వికెట్లు పడినా అదరన బెదరని కెఎల్‌రాహుల్ 93 పరుగులుచేసి విజృంభించాడు. 38 కీలకభాగస్వామ్యాలు నెలకొల్పిజట్టును గెలుపు బాటపట్టించాడు. దాంతో ఢిల్లీ ఆడుతూ పాడుతూ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. టేబుల్‌టాపర్స్‌పోరులో ఢిల్లీ కేపిటల్స్ ఇపుడు పైచేయి సాధించింది. ఆర్సీబీ ఓటమితో రెండోస్థానానికి రాలేకపోయింది. తొలుత ఢిల్లీకేపిటల్స్‌లో 3 ఓవర్లకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్‌చేరారు. యశ్‌దయాల్‌బౌలింగ్‌లో ఫాఫ్ డుప్లెసిస్ రెండు,రజత్‌పటిదార్‌క క్యాచౌట్ అయ్యాడు. కాసేపటికే మెఖ్‌గుర్క్ ఏడు పరుగులకే భువనేశ్వర్ వెనక్కిపంపించాడు. జితేశ్‌శర్మ ఒడుపుగా బంతిని అందుకునానడు. పది పరుగులవద్దనే ఢిల్లీ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఇంపాక్ట్ ప్లేయర్ అభిషేక్ పోరెల్, అక్షర్‌పటేల్‌లు దూకుడుగా ఆడేక్రమంలో వికెట్లు నష్టపోయారు. 54కే నాలుగు వికెట్లుపడిన ఢిల్లీని కెఎల్‌రాహుల్ 93 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ఆదుకున్నాడు. యశ్‌దయాల్ వేసిన 14 ఓవర్‌లో సింగిల్‌తో అర్థసెంచరీచేసాడు. 37 బంతుల్లో 3 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అర్థసెంచరీకొట్టి జట్టును ఓటమి నుంచి బయటపడేసాడు. యువ కెరటం ట్రిస్టన్ స్టబ్స్‌తోకలిసి కీలక భాగస్వామ్యం తెచ్చాడు. హేజిల్‌వుడ్ వేసిన 15వ ఓవర్‌లో మూడుఫోర్లు, ఒకసిక్స్‌బాది 22 పరుగులుచేసాడు. మరోవైపు ట్రిస్టన్‌స్టబ్స్ 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. సుయాశ్‌బౌలింగ్‌లో నాలుగు, ఆరు కొట్టిన స్టబ్స్ భువీ వేసిన 17వ ఓవర్‌లో రెండుఫోర్లు రాబట్టాడు. ఆ తర్వాత దయాల్‌బౌలింగ్‌లో 6,4,6 బాదిన రాహుల్ ఢిల్లీకి ఆరువికెట్లతో విజయం తెచ్చాడు.

# ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లలోని పనులను ఎపి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక కారిడార్‌ల అభివృద్ధిలో భాగంగా ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్ లలోని పనులను ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లోని ఓర్వకల్ నోడ్ తో పాటు విశాఖ చెన్నై కారిడాం లోని కొప్పర్తిలో చేపట్టే పనులను ఏపీఐసీడీసీ అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. పారిశ్రామిక నోడ్ ల డిజైన్ల నిర్మాణం, టెస్టింగ్, నిర్వహణలను ఏపీఐసీ ఆధీనంలోని ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కు అప్పగించారు. ఈపీసీ ప్రాతిపదికన రూ.1,264 కోట్లతో కొప్పర్తిలో, రూ.1771 కోట్లతో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్ లలో పనులు చేపట్టేందుకు పాలనానుమతి ఇచ్చారు. ఈ రెండు ప్రాజెక్టులలోనూ ఏపీఐసీడీసీకి టెండర్ ప్రీమియంలో 5 శాతాన్ని మినహాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ఇంప్లిమెంటేన్ ట్రస్ట్ బోర్డులో నిర్ణయం మేరకు ఈ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్లగ్ అండ్ ప్లే, వాక్ టు వర్క్ విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ రెండు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనాశాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేసారు.

# మహిళా సాధికారతకుచేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం

## - రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా సాధికారతకు , వ్యాపార అభివృద్ధికి , కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయం– రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి తెలిపారు,.స్వర్ణాంధ్ర 2047 కు అనుగుణంగా ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త చేనేత మహిళా కార్మికులకు ఆరోగ్య పరిక్షల కొరకు హెల్త్ కార్డు మంజూరు దిశగా కోవె ఆలోచనలు సాగుతున్నాయి. విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్‌లోని ఒక హోటల్ గురువారం కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని కోవే జాతీయ కార్యదర్శి అపర్ణ . జాతీయ సహాయ కార్యదర్శి రాధికా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జౌళి, చేనేత శాఖ కమిషనర్ రేఖా రాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు , వ్యాపార అభివృద్ధికి , కోవె చేస్తున్న నిరంతర కృషి ప్రశంసనీయమన్నారు. ప్రత్యేకంగా తిశి చాప్టర్ యొక్క దూరదృష్టి గల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ ఇది మహిళ సాధికారత సమాఖ్య అనడం కంటే అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కృషి చేస్తున్న మహిళల యొక్క నమ్మకాన్ని సాధించే సంస్థ అని కొనియాడారు. కోవె సంస్థ మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటులో ప్రభుత్వ సహకారం ఖచ్చితంగా ఉంటుందన్నారు. మహిళా చేనేత కార్మికుల ఆరోగ్య పరిక్షల కొరకు హెల్త్ కార్డ్స్ వంటి సదుపాయాలను కల్పించాలని దానికి ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని ఆమె అన్నారు. స్వచ్ఛాంధ్ర లో భాగంగ చేనేత మరియు టైలర్ దగ్గర మిగిలిన క్లాత్ ముక్కలను ఉపయోగించి సంచుల తయారీ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం దీనికి సంబంధించిన వస్తు సామాగ్రిలను, యంత్రాలను కొనుగోలులో రాయితీ అందచేస్తుందని తెలిపారు. ఇదే కాకుండా ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తలకు అందచేస్తున్న పలు సదుపాయాలను రాయితీలను కోవె వారి సభ్యులకు తెలియపరిచి వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చేనేతకు రాబోయే రోజుల్లో మరింత ప్రాముఖ్యం పెరగనుందని, మహిళా సాధికారతే లక్ష్యంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సంస్థ(కోవె)జాతీయ కార్యదర్శి అపర్ణ వెల్లడించారు కోవె సంస్థ ద్వారా భవిష్యత్తు లో చేనేత క్లస్టర్ల స్థాపన కు సహకరిస్తామని తెలిపారు.

ప్రస్తుతం"చేనేత రథం" అనే ఉపాది హామీ పథకం ద్వార నేరుగా నేతన్నల నుండి ఉత్పత్తులను వాహనాలలో నగరం లోని వీదులలో, అపార్ట్మెంట్ ల వద్ద విక్రయాలను జరిపే కార్యక్రమం చేపట్టామన్నారు.

దీనికి ప్రభుత్వ సహకారం తో పాటు పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువ ఉండటం వలను అటు నేతన్నలు ఇటు విక్రయదారులు కూడా ఈ పథకం పట్ల ఆసక్తి చూపుతున్నారని, కోవె సంస్థ ద్వారా ఈ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆసక్తి ఉన్న వారు జౌళి మరియు చేనేత శాఖ వారిని సంప్రదించాలని కోరారు. వీటితో పాటు సాధికారత అంటూ మహిళలు తమ ఆరోగ్యాన్ని పూర్తిగా అశ్రద్ధ చేస్తున్నారని, ప్రతీ మహిళా తనకోసం కొంత సమయం కేటాయించుకోవాలని అప్పుడే ఒక మహిళా వారి కుటుంబానికి ఆదర్శంగా నిలబడగలదని అన్నారు. చివరగా పలు మహిళా వ్యాపార వేత్తలతో కమీషనర్ రేఖా రాణి ముఖాముఖి మాట్లాడారు. అనంతరం ఏపీ కోవె చాప్టర్ నూతన అధ్యక్షురాలు గా యార్లగడ్డ గీతా శ్రీకాంత్ , కార్యదర్సులుగా , విజయలక్ష్మి, జయలక్ష్మి , కోశాధికారిగా యాళ్ల పద్మలత ప్రమాణ స్వీకారం చేశారు . ఎగ్జిక్యూటివ్ కమీటీ గా శోభ రాణి , స్వాతి చంద్ర ,కోడాలి కవిత ,శ్రావణి జెట్టి , లక్ష్మి సుజన , అడ్వైసరి కమిటీ గా మోహిని దేవి , మాలతి , రాజమణి , శ్రీదేవి భాద్యతలు స్వీకరించారు.

కోవె ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ నూతన అధ్యక్షురాలు యార్లగడ్డ గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాలలో మహిళా వ్యాపారవేత్తలను అభివృద్ధి పరిచే దిశగా కోవె బృంద సభ్యులందరు కృషి చేస్తున్నారని తెలిపారు.



కోవే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రేఖారాణి

# జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో బియ్యంతో పాటుగా రాగుల పంపిణీ

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే జూన్ నెల నుంచి రేషన్ షాపుల్లో బియ్యంతో పాటుగా రాగులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బియ్యానికి బదులుగా రాగులను ఉచితంగా అందించనుంది. ప్రతి నెలా 20 కేజీల బియ్యం తీసుకునే కుటుంబం 2 కేజీల రాగులు కావాలంటే ఆ మేరకు బియ్యాన్ని మినహాయిస్తారు. ఇందుకు ఏటా 25వేల మెట్రిక్ టన్నుల రాగులు అవసరమవుతాయని అంచనా. ఆ మేరకు రాగుల సేకరణకు టెండర్ జారీ చేసింది. రాగులతో పాటు ఇతర చిరు ధాన్యాలను రేషన్ దుకాణాల ద్వారా అందించే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది, ఇప్పటికే చిరు ధాన్యాలను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలను తీసుకుంటుంది. ఈ క్రమంలో రాగులను ప్రజలకు ఉచితంగా ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా చర్లపల్లి-శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 10,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా చర్లపల్లి–శ్రీకాకుళం–చర్లపల్లి మధ్య నేటి(ఈ నెల 11)నుంచి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07025 వెళ్లే నెంబర్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 11 నుంచి జూన్ 27వరకు ప్రతి శుక్రవారం రాత్రి 9.15గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి శనివారం మధ్యాహ్నం 12.15గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07026 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12నుంచి జూన్ 28వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.15గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుపతి నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07121ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి మే 25వరకు ప్రతి ఆదివారం మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07122ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14నుంచి మే 26వరకు ప్రతి సోమవారాల్లో బయలుదేరుతాయి. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీ వెళ్లే నెంబర్ 07637ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి జూన్ 29వరకు సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638ప్రతి సోమవారాల్లో బయలుదేరుతాయి.

# రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎం.శివప్రసాద్


**విజయవాడ,ఏప్రిల్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఎఫ్ఎస్ అధికారి ఎం.శివప్రసాద్ నియమితులయ్యారు. ఆ స్థానంలో పనిచేస్తున్న రాజాబాబు ఏపీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. దీంతో గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ శివప్రసాద్‌కు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షకు శాప్ ఛైర్మన్ అభినందన



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో సైతం అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచాలని భీమవరానికి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారిణి మంతెన ధృతి సమీక్షకు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో రవినాయుడిని గురువారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఒరిస్సా రాష్ట్రం కటక్‌లోని జేఎన్ ఇండోర్ స్టేడియంలో మార్చి 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరిగిన 26వ జాతీయ సబ్ జూనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఫాయిల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు క్రీడాకారిణి వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ ప్రభుత్వం పరంగా శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని, భవిష్యత్తులో అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ఏపీ సత్తా చాటాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ జీఎస్‌వీ కృష్ణమోహన్, భీమవరం ఫెన్సింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# టిటిడికి వంద టివి సైకిళ్లు విరాళం




**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి తమిళనాడు చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టిఐ సైకిళ్ళను 100వాటిని విరాళంగా అందించారు. గురువారం

సాయంత్రం ఆలయం ముందు వంద సైకిళ్ళకు సంస్థ ప్రతినిధులు పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు, పేష్కార్ రామకృష్ణకు అందజేశారు.

# రెండు రోజులు తుంబురుతీర్థ ముక్కోటి

## - ఉదయం 10గంటల వరకే అనుమతి

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని పవిత్రతీర్థాలలో తుంబురుతీర్థముక్కోటికి ఎంతో విశిష్టత ఉంది. శుక్ర, శనివారాలు రెండురోజులు తుంబురుతీర్థంకు వెళ్ళేందుకు భక్తులకు ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు మాత్రమే అనుమతినిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. తీర్థానికి విశేషంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భద్రతపరంగా, రవాణా, అన్నప్రసాదాలు, తాగునీరు, ప్రథమచికిత్స, అంబులెన్స్‌లు, మందులు ,పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60ఏళ్ళు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాసకోశసమస్యలు, స్థూలకాయం ఉన్నవారిని అనుమతించబోమన్నారు. పోలీసు, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పానవినాశనం నుండి తుంబురుతీర్థం వరకుఅక్కడక్కడా భద్రతా సిబ్బందిని ఉంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తుంబురుతీర్థముక్కోటి ఏర్పాట్లుపై గురువారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుమల అదనపుఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, వివిఎస్ఒ సురేంద్ర పాల్గొన్నారు.





# ఒంటిమిట్ట కోదండ రామాలయానికి సీతారాముల కళ్యాణ శోభ

### మోహిని అలంకారంలో శ్రీరామచంద్రుడు
### ముస్తాబైన సీతారాముల కళ్యాణ వేదిక
### నేడే ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం
### పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** ఆంధ్ర అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట లోని కోదండ రామాలయంలో రాష్ట్ర పండుగగా నేడు సీతారాముల కళ్యాణాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసింది. సీతారాముల కళ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేస్తున్న ఈ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి బందోబస్తుగా ఇప్పటికే 2000 పైబడి పోలీసులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. సీతారాముల కళ్యాణం వీక్షించేందుకు గ్యాలరీలో కూర్చునే భక్తుల కోసం 70,000 తిరుమల లడ్డూలు సిద్ధమయ్యాయి. కళ్యాణ వేదిక అంగరంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నేడు జరిగే కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్టు కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కళ్యాణోత్సవానికి విచ్చేస్తున్న భక్తులకు సేవలు ఇచ్చేందుకు వందల మంది శ్రీవారి సేవకులు తరలి వచ్చారు. సీతా రాముల కళ్యాణానికి వినియోగించే కోటి గోటి తలంబ్రాలను దాతలు గురువారం రామాలయానికి తీసుకువచ్చి టిటిడి అధికారులకు అప్పగించారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు.

ఈ తలంబ్రాల కోసం మూడు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, మూడు ఏళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటిమిట్ట రామునికి కళ్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని కళ్యాణ అప్పారావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఉదయం శ్రీరామచంద్రుడు మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి గరుడసేవలో సీతారామ చంద్రులు తరించారు.

# చింతూరు ఐటిడిఎలో చారిత్రక ఘట్టం

# ఒకేరోజు 32 ముంపు గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ

## తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు - పెసా కమిటి సభ్యులు

**చింతూరుక్రూనవరం ఎప్రిల్ 10 ప్రభాతవార్త** చింతూరు ఐటిడిఎలో బుధవారం అధికారులు పొలవరం సర్వేలో చారిత్ర ఘట్టానికి తెరలేపారు. పొలవరం ముంపు గ్రామాల జాబితాలో ఫేజ్ 1బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాశితులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, రాజకీయపక్షాలు, గ్రామ కమిటి సభ్యులతో అధికారులు వేర్వేరుగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్ శ్రీకారం చుట్టారు. ఉదయం9గం॥లకు ప్రారంభమైన ఈ కార్యక్రమము సాయంత్రం వరకు కొనసాగింది. పొలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న అధికారులు మొదటి దశలో ఫేజ్1(ఎ)లో ఉన్న గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు పూర్తి స్థాయిలో నిర్వహించి ఆర్ అండ్ ఆర్ చెల్లించే కార్యక్రమాన్ని ఒక కొల్కితీసుకోని రావటంతో పాటు జూన్ 6నాటికి ఆయా గ్రామాల్లోని నిర్వాశితులకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి గ్రామాలను తరలించటానికి సన్నాహాలు చేస్తున్న విషయం విధితమే. ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో అడుగు ముందుకు వేసి పొలవరం పరిహార కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం చింతూరు ఐటిడిఎ సమావేశ మందిరంలో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ,8మంది స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు, నాలుగు మండలాల తాశీల్దార్‌లు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు, పెసా కమిటి, గ్రామకమిటి సభ్యులతో అధికారులు చర్చించి ఆయాముంపు గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ కాలని ఎక్కడ కోరుకుంటున్నారు, భూమికి భూమి అంశం, కాలనీలకు వెళ్ళిన తరువాత జీవనోపాధి ,వ్యవసాయ రాయితీలు, స్వయం ఉపాధి, 18సం॥నిండిన యువతి యువకులకు నైపుణ్యశిక్షణ వంటి అంశాల గురించి గ్రామాల వారిగా చర్చించిన అధికారులు, ప్రతి నిధులు ఒక అభిప్రాయానికి వచ్చారు. అలా ఫేజ్ 1బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాశితులతో అధికారులు ప్రత్యేక చర్చలు జరిపి ప్రజాభిప్రాయాన్ని ఒక కొలిక్కి తీసుకొచ్చారు. మిగిలి గ్రామాలకు కూడా ఈనెల 20 తరువాత గ్రామసభలు నిర్వహిస్తామని, అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నామని, ప్రతి నిర్వాశితుడి ఫిజికల్ ప్రూఫ్స్ ఖచ్చితంగా అందజేయాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్‌కు సంభంధించి ముంపు ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు ,సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఆర్ అండ్ ఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులకు పివో సూచించారు.



ఐటిడిఎలో నిర్వహించి సమావేశ దృశ్యం

# ఎపి మోడల్ స్కూల్స్‌లో 6 వ తరగతి ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే 164 ఆదర్శ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశ పరీక్ష తేదీలో మార్పు చేసారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్ష ఏప్రిల్ 20 న జరగాల్సి ఉండగా ఈస్టర్ పర్వదినం నేపథ్యంలో ఏప్రిల్ 21కి రీషెడ్యూల్ చేసినట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలని విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలంలో ఆదర్శ పాఠశాలలు ఉన్నాయో అక్కడే ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాక విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ .సిఎస్ఇ.ఎపి.జిఓవి.ఇన్ లేదా డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.ఎపిఎంఎస్. ఎపిసిఎఫ్ఎస్ఎస్. ఇన్ వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. మరోవైపు, ఇంటర్‌లో ప్రవేశాలకు ఇప్పటికే మొదలైన దరఖాస్తుల ప్రక్రియ మే 22 వరకు కొనసాగనుంది.

# మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రణాళిక రూపొందించాలి

## పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తేజ్ భరత్

**విజయవాడ ఏప్రిల్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో మహిళలు పారిశ్రామిక రంగాల్లో రాణించేందుకు అన్ని విధాలుగా కృషిచేయాలని చిన్న, మధ్య తరహా పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తేజ్ భారత్ కోరారు. 30వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు తాడేపల్లిలో నిర్వహించిన సదస్సులో భరత్ మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక వాతావరణం సృష్టించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేకమంది మహిళలు వివిధ ఉత్పత్లుఉ తయారు చేస్తున్నారని వారందరికీ మార్కెటింగ్‌పై శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. గత 9 నెలల్లో పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ.16 వేల కోట్ల రుణాలు అందించామని వివరించారు. సదస్సులో ఎస్ఎంఈ అధ్యక్షుడు వినోద్‌కుమార్ వూతే, డైరెక్టర్ సుష్మ మోర్దారియా, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతికి రేపు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరకు వెంకయ్యనాయుడు రెండురోజుల పర్యటనకు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేస్తున్నారు. 12,13 శని,ఆదివారాలు రెండు రోజులు తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. 12వతేదీ శనివారం ఉదయం 7.45గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10గంటలకు తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే ఒకే దేశం ఒకే ఎన్నిక సదస్సులో పాల్గొంటారు. సాయంత్రం 5గంటలకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో హాస్టల్ బిల్డింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. 13వతేదీ ఉదయం 8.20గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హైదరాబాద్ బయలుదేరి వెళతారు.


**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
**OPERATION CIRCLE : PARVATHIPURAM MANYAM**

**Open Tender Notice No.04/25-26 of EE/O/PVPM/Pur/D.No.317/25, Dt: 09.04.2025**
Sealed tenders are invited from the registered contractors of APEPDCL for the work of "Engaging of 04 Nos various types of vehicles ie., 1 Nos Cars of Model 2021 or later, 2 No Utility vehicle of model 2019 or later and 3.0MT diesel van of Model 2019 or later on hire basis to the various officers in Operation Division, Parvathipuram for the period from 01.05.2025 to 31.03.2026" vide Tender Specification No: 01 to 03/2025-26. Last date & Time for receipt of Tenders through offline is **25.04.2025 upto 12:00Hrs.** For further details please visit our website **www.apeasternpower.com** or contact Phone No.**7382585686.** Advt-08 **Sd/- Executive Engineer**

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
TN No.: 01/2025-26/SE (WS)/EE-III(WS-M)/DB-III, Dt: 08.04.2025
No. of Works : 1, Value of Work : Rs.57.02 Lakhs
Downloading Starting Date : 10-04-2025
Tender Closing Date : 25-04-2025
Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o EE (WS) Cell No.: 9912255228. For Commissioner

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | 01 to 19/15th FC/General Funds/2025-26/TO |
| 2. | Scope of work | Laying of CC Road and Drains, Replacing of Panel Board, and Supply of 375 KW/500 HP Square Guage Induction Motor, Supply of Wheel Loader and Bins in various places in Anantapuramu Municipal Corporation. |
| 3. | No. of Works | 19 Nos |
| 4. | Estimate Cost | Rs. 0.82 to 78.00 Lakhs |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in.
sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

**ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED**
Head Office: 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada - 520007
Mktg/M6/0888/ICDS/FP.Oil Tender/Jul 25 to Sep 25 Dt : 10.04.2025
**TENDER NOTICE**
BIDS ARE INVITED FROM THE ELIGIBLE BIDDERS FOR SUPPLY OF 1362 KLS OF FORTIFIED EDIBLE P.OIL WITH VITAMIN A & D IN ONE (1) LITRE & HALF (1/2) LITRE WITH SECONDARY PACKING SHALL BE 12/16 LITER POUCHES IN 1 CARTON TO ALL MLS POINTS OF THE THREE ZONES COMPRISING OF 26 DISTRICTS IN ANDHRA PRADESH FOR DISTRIBUTION UNDER ICDS/THR SCHEME FOR THE MONTHS OF July 2025 to Sep 2025 THROUGH NCDEX e-Markets Limited (NeML) PLATFORM
Andhra Pradesh State Civil Supplies Corporation Ltd invites Short Tenders for supply of 1362 KLs of Fortified Edible P.Oil with Vitamin A & D in One (1) Litre & Half (1/2) Litre with Secondary Packing shall be 12/16 Liter Pouches in 1 Carton to all MLS Points of the three zones comprising of 26 Districts in Andhra Pradesh.
All the interested bidders may visit **www.apscscl.in & www.neml.in** to view and download tender documents at free of cost.
Interested bidders need to register in portal as vendor i.e., in NCDEX e Markets Limited **Contact: Tel: 9962059599 or 9032429420 or 9885549722 and Email: askus@neml.in.**
Last date for registration and completion of formalities for the e-auction shall be up to **24.04.2025 up to 5.00 pm** and the tentative date of online e- auction through NCDEX e-MARKETS LIMITED (NEML) platform would be **26.04.2025 at 11 am** onwards.
**Sd/- VC & MANAGING DIRECTOR**

11- 4pg6exHMNWJQE.qxd:11- 4pg6exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1



# రావణ వాహనంపై ఆదిదంపతులు నగర విహారం

### - నేడు శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం - వైదికోక్తంగా చైత్రమాస బ్రహ్మోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** ఆది దంపతులు రావణవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. కైలాసనాథునికి పరమభక్తుడైన రావణవాహన సేవను సాయం సంధ్యాకాలంలో నిర్వహించారు. ముందుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను ప్రత్యేకపూజలనంతరం చూడముచ్చటగా సిద్ధం చేసిన రావణ వాహనంపై మంత్రయుక్తంగా వేంచేపు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను రావణవాహనం ప్రారంభమై కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట, సామారంగం చౌక్, మెయిన్‌బజార్ ల మీదుగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లు నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో సాగుతుండగా అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

నేడు నంది వాహన సేవ :

ఏప్రిల్ 11 శుక్రవారం నాడు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లునంది వాహనంపై నగర విహారం చేసి భక్తులను అనుగ్రహిస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అలాగే

12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయి.

- నేడు శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం:

ఏప్రిల్ 11 శుక్రవారం నాడు రాత్రి 10.30 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం ప్రారభమవుతుందని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు, కవులు సాయంత్రం 7 గంటలకు జరిగే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణానికి సంబంధించిన రాయభారం జరుపుతారని, ఈ సందర్భంగా వధూవరులయిన శ్రీ స్వామి అమ్మవార్ల వైభవాన్ని, వారి గొప్పదనాన్ని వివరిస్తారన్నారు. అనంతరం 10.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం జరుగుతుందన్నారు. ఆర్జిత సేవగా నిర్వహించే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొంటే శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి చక్రపీఠం, 1పెద్దలడ్డు, ఇరువురికి ముఖమండప దర్శనము కల్పిస్తామన్నారు.



- దుర్గమ్మను దర్శించుకున్న శ్రీస్వామి నిరంజనానంద సరస్వతి :

దుర్గమ్మవారిని గురువారం ప్రసిద్ధ స్వామి సత్యానంద యోగ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి నిరంజనానంద సరస్వతి దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఇఒ కె రామచంద్ర మోహన్ ఆగమోక్తంగా స్వాగతం పలికారు.

అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- దుర్గమ్మను దర్శించుకున్న ఏపి ఎన్నికల కమీషనర్లు :

దుర్గమ్మవారిని గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమీషనర్స్ రాణి కుముదిని, నీలం సాహ్ని దర్శనం చేసుకున్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- శాశ్వత అన్నదానంకు విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన డి మాల్యాద్రి తమ కుటుంబీకులతో కలిసి రు.1లక్ష 1వెయ్యి,

116లను ను విరాళంగా గురువారం ఆలయాధికారులకు అందించారు.

దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# తిరుమల సమాచారం

## వేసవితాపంలో వసంతోత్సవం

### మలయప్పకు ఉపశమనోత్సవం

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు వేసవితాపం నుండి ఉపశమనం కోసం వసంతోత్సవాలు మొదలయ్యాయి. మూడురోజులు జరిగే ఈ వసంతోత్సవాల్లో తొలిరోజు గురువారం ఉదయం నిత్య కైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవిభూదేవిమలయప్పస్వామిని మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతమండపానికి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. అక్కడ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు శ్రీభూసమేత మలయప్పకు స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. అంతకుముందు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర వ్యజన దర్పణాది నైవేద్యం,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు,పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను ఆగమోక్తంగా స్నపనం జరిపించారు. ఉత్సవర్ల అభిషేకసమయంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతిమంత్రాలు,దివ్యప్రబంధంలోని అనుసంధానం చేసే పాశురాలను పఠించారు.ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి,అమ్మవార్లకు అలంకరింపజేశారు. సాయంత్రం వసంతమండపం నుండి బయలుదేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. వసంతోత్సవాల్లో రెండవరోజు నేటి ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగుతారు.



## ప్రకృతి పరవశంతో వసంతమండపం శోభాయమానం

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితాపం నుండి ఉపశమనోత్సవం జరిపించేందుకు సిద్ధమైన వసంత మండపాన్ని టిటిడి ఉద్యానవనవిభాగం సహజప్రకృతిసిద్ధమైన వనంగా తీర్చిదిద్దారు.మండపాన్ని పలు రకాల వివిధ జాతి పండ్లు, పుష్పాలు, వన్యప్రాణుల చిహ్నాలు, వట్టివేర్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో మూడురోజుల వసంతోత్సవాలకు ఈ మండపాన్ని వివిధ రకాల పండ్లు, కోతులు, నెమళ్ళు, చిరుతలు, జింకలు, బాతులు, కొంగలు, సుగంధపుష్పాలతో అందంగా ముస్తాబుచేశారు. భక్తులను విశేషంగా ఆకట్టుకొంటోంది.



## 18న థియేటర్లలోకి 'సన్నాఫ్ వైజయంతి'

### - చిత్రం విజయవంతం కావాలని వేడుకున్నాం

### - సినీనటులు విజయశాంతి, కల్యాణ్‌రామ్

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** నందమూరి కల్యాణ్‌రామ్ నటుడుగా, సీనియర్ సినీనటి రాములమ్మ విజయశాంతి కీలకపాత్రలో నటించిన "సన్నాఫ్ వైజయంతి"చిత్రం ఈనెల 18వతేదీ థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. ఈ చిత్రంలో వీరిద్దరూ తల్లికొడుకుగా కనిపించనున్నారు. సాయిమంజ్రేకర్ సినీనటిగా, కొత్తదర్శకుడు ప్రదీప్‌చిలుకూరి దర్శకత్వంలో ఈ చిత్రం తాజాగా రెండవ పాటను విడుదల చేశారు.గురువారం ఉదయం సినీనటి విజయశాంతి, నటుడు కల్యాణ్‌రామ్ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్ళి ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.ఆశీస్సులందుకుని కానుకలు సమర్పించారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన విజయశాంతిని,కల్యాణ్‌రామ్‌ను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు. 18న ప్రేక్షకుల ముందుకు చిత్రం వస్తుందని, ఈ సందర్భంగా చిత్రం విజయవంతం కావాలని శ్రీవారిని కోరుకున్నామన్నారు.కాగా రాజకీయాల్లోకి వచ్చిన తరువాత చాలాకాలం అనంతరం మళ్లీ విజయశాంతి మళ్ళీ సినిమాలో కనిపిస్తోంది.



## సూళ్లూరుపేట పోలీసుల కేసు - పోసానికి ఊరట

### తదుపరి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు ఆదేశాలు

### - విచారణ అధికారిపై హైకోర్టు సీరియస్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ క్రమంలో హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు పోసానిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. కేసులో అదనంగా 111 సెక్షన్ తో పాటు మహిళను అసభ్యంగా చిత్రీకరించారంటూ సెక్షన్లు నమోదు చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసింది. రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## అభివృద్ధి పనులలో అక్రమాలపై విజిలెన్స్ అధికారుల విచారణ

### నాలుగు బృందాలుగా ఏర్పడిన అధికారులు - దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న విచారణ - మొదటి రోజు నాలుగు చోట్ల సాగిన దర్యాప్తు

**పులివెందుల,ఏప్రిల్10, ప్రభాత వార్త:** పులివెందులకు చెందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో పాడా సంస్థ ద్వారా పులివెందుల ఏరియా డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన సుమారు 1200 కోట్ల రూపాయల అక్రమాలను వెలికి తీసేందుకు, నీగ్గు తేల్చేందుకు అభివృద్ధి పనుల పేరుతో జరిగిన దోపిడీని తేల్చేందుకు విచారణకు విజిలెన్స్ బృందం గురువారం పులివెందులలో పర్యటించింది.దాదాపుగా 1200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను పులివెందులలో చేపట్టారు. ఈ పనుల వ్యవహారంలో తీవ్ర అవకతవకలు, భారీ స్థాయిలో అక్రమాలు అవినీతి చోటుచేసుకున్నాయని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి లు ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ చేపట్టినట్లు సమాచారం. గత ముఖ్యమంత్రి ఎంతో సదుద్దేశంతో 1200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే అధికారులు తమకు నచ్చిన విధంగా, తోచిన విధంగా భారీ ఎత్తున మామూలులు తీసుకొని పనులను చేపట్టడం విశేషం. ప్రధానంగా పులివెందులలో గరండాల్ వంక ప్రాంతంలో ఎటువంటి ప్రణాళికలు లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఈ పనుల విషయంలో పులివెందుల ప్రజలు తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్మంతా దాదాపు 100 కోట్ల రూపాయలు వంకలో పోశారని దుమ్మెత్తి పోస్తున్నారు. అలాగే పులివెందుల పట్టణంలో నడిబొడ్డులో బోలే వార్డు రహదారి, రింగురోడ్డు సుందరీకరణ పనులు, ఉల్లిమెల్ల చెరువు లేక్ వ్యూ పనులు, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, సెక్రటేరియట్ నిర్మాణం, వేంపల్లిలో రహదారుల నిర్మాణానికి 35 కోట్ల రూపాయల నిధులు, తాగునీరు, రోడ్లు, సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనుల పూర్తికి ఈ 1200 కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంది.కానీ అధికారుల అలసత్వం భారీ ఎత్తున ముడుపులు ఇచ్చి ఇస్టాను సారం నిధులు వ్యర్థం అయ్యాయి. విజయవాడ కు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి ఆధ్వర్యంలో విజయవాడ తిరుపతి, కర్నూలు తదితర జిల్లాల నుంచి అధికారులను విచారణకు నియమించారు.



సిసి రోడ్లను పరిశీలిస్తున్న విచారణ అధికారులు

ఏవో రామాంజనేయులు, ఏజీ సిద్దయ్య, ఏఈ లు ఆనంద్, వెంకట రమణ ,కిషోర్, అశోక్ మరియు సిఐ లు శివయ్య,నారాయణ తదితరులు విచారణ అధికారులుగా ఉన్నారు.విచారణ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి విచారణ ను చేపట్టారు.మొదటి రోజు అన్ని పనుల యొక్క దస్త్రాలను స్వాధీనం చేసుకోవడానికి సమయం పట్టింది. అనంతరం పులివెందుల పరిధిలోని సీబీఆర్ డ్యాం పరిధిలో జరిగిన పనులను , సింహాద్రిపురం మండలం భాను గుట్ట నందు ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను, పులివెందుల ప్రాంతంలో జరిగిన ఇరిగేషన్ పనులను, పులివెందుల పట్టణ పరిధిలో చేపట్టిన సీసీ రోడ్ల పనులను పరిశీలించి నివేదికలు తయారు చేశారు.

మొత్తం 1200 కోట్ల రూపాయల పనులను విచారణ పూర్తి చేయడానికి అధికారులకు ఈ నెల అంతా సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఆడ కింద చేపట్టిన ప్రతి పనుల యొక్క శాంపిల్స్ ను అలాగే నాణ్యతను పరిశీలించారు. నేడు కూడా విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## నగరంలో యువకుడి దారుణ హత్య

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** చిన్నపాటి ఘర్షణ చివరికి ఒక యువకుడి ప్రాణాన్ని తీసుకుంది. వివరాల్లోకి వెళితే... ప్రకాశం జిల్లా కు చెందిన వాసు (28) గత కొన్ని ఏళ్లగా స్థానిక పొదలకూరు ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇతనికి స్థానికంగా ఉన్న కొంతమందితో వివాదం ఉంది. ఈ క్రమంలో బుధవారం ఇదే ప్రాంతానికి చెందిన ఒక యువకుడు పై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సదరు యువకుడు తన స్నేహితులైన మణికంఠ, లోకేష్, వినయ్‌లకు తెలిపాడు. అప్పటికే వాసు పై కక్షగట్టిన సదరు యువకులు బుధవారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వాసుని బలవంతంగా తీసుకెళ్లి ప్రగతి నగర్ ఏ బ్లాక్ వద్ద చెరువు సమీపంలో దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని అక్కడే ఉన్న చెత్తకుప్పలో వేసి పైన చెత్త కప్పారు. గురువారం తెల్లవారుజామున స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హత్య విషయం వెలుగు చూసింది. వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకున్న దర్గామిట్ట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వరకట్నం కోసం భార్యను చంపిన భర్త

**విడవలూరు (నెల్లూరు), ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** వరకట్నం కోసం భార్యను చంపిన భర్త ఈ ఘటన విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులకు వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరు మండలం తాడిచెట్లపాలెం గ్రామానికి చెందిన సుగుణ 2001 సంవత్సరంలో పెద్దపాలెం గ్రామానికి చెందిన హరికృష్ణతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వరకట్నం వేధింపులలో సుగుణ(24) మృతి చెందింది. సంఘటన స్థలాన్ని డి.ఎస్.పి శ్రీనివాసరావు, తహసిల్దార్ చంద్రశేఖర్ పర్యవేక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పి. నరేష్ తెలిపారు.

## ఉపాధి నిధులు దుర్వినియోగం

### - పశు నీటి తొట్టె ప్రక్కనే మరో నీటి తొట్టి నిర్మాణం మంజూరు

**పాలసముద్రం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పాలసముద్రం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. మండలంలోని కృష్ణజిమ్మాపురం బస్టాప్ సమీపంలో గతంలో నిర్మించిన పశు నీటి తొట్టె ఆవరణలోనే మరొక కొత్త పశు నీటి తొట్టె నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం మండలంలో ఉపాధి నిధులు దుర్వినియోగం అవుతున్నాయనడానికి ప్రత్యక్ష సాక్ష్యం. వేసవి కాలంలో పశువుల దాహార్తి తీర్చడానికి అనువైన ప్రదేశాల్లో ఉపాధి నిధుల కింద పశు తొట్టెలు నిర్మించడానికి అనుమతి వుంది. ఈ క్రమంలో కృష్ణజిమ్మాపురం బస్టాప్ సమీపంలో గతంలో ఉపాధి నిధుల కింద ఒక పశు తొట్టెను నిర్మించారు. ప్రస్తుతం ఈ పశు నీటి తొట్టి నిరుపయోగంగా వుంది. ఈ పరిస్థితుల్లో మళ్ళీ వేసవి కాలం రావడంతో ఇక్కడే మరొక పశు తొట్టి నిర్మించాలని కూటమి ప్రభుత్వ నేతలు పక్కాగా ప్రణాళిక రచించి పనులు మంజూరు చేయించుకున్నారు. మండల అధికారులు సైతం ఉపాధి నిధులతో ఎక్కడ పశు తొట్టెలు నిర్మిస్తే పశువులకు ఉపయోగంగా వుంటుందనేది పరిశీలన చేయకుండా ఇక్కడ తొట్టె నిర్మాణంను మంజూరు చేశారు. ఈ మేరకు భూమి పూజ నిర్వహించి పశు తొట్టె నిర్మాణ పనులు చేపట్టడంతో ఉపాధి నిధులు దుర్వినియోగం అయినప్పటికీ ఎదో ఒక పని చేసినట్లు వుంటుందని భావించి అవసరం లేకపోయినా అక్కడ తొట్టె నిర్మాణ పనులను నాయకులు ప్రారంభించినట్లు తెలిసింది.

ఇప్పటికైనా అధికారులు పరిశీలించి పశువుల దాహార్తి తీర్చడానికి అవసరమైన చోట్ల నీటి తొట్టెలు మంజూరు చేసి అవసరమైన ప్రదేశాల్లో మంజూరు చేసిన నీటి తొట్టెలను రద్దు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## హోమియోపతి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న వైద్యవిధానం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హోమియోపతి అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్యవిధానమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 10 ప్రపంచ హోమి యోపతి దినోత్సవం సందర్భంగా మంత్రి దామోదర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి యేట ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యేల్ హనెమన్ జయంతిని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2025 థీమ్ ఆరోగ్యకర భవిష్యత్తు కోసం- సహజ, సురక్షితం, సమర్థవంతమైనది అనే నినాదంతో హోమియోపతి వైద్యం ప్రాముఖ్యత, సూత్రాలు, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. తెలియజేశారు.

## గిరిజన విద్యార్థుల స్కాలర్షిప్ కోసం కృషి చేస్తా - కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరం

**తిరుపతి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** జాతీయ సంస్కృత వర్సిటీలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరం తెలిపారు.గురువారం ఆయన తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో పర్యటించి అధికారులతోనూ, గిరిజన విద్యార్థులతోనూ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృత భాష వ్యాప్తికి వర్సిటీ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.వర్సిటీ పరిశోదనలలోనూ, విద్యాభివృద్ధిలోనూ అగ్రస్థానంలో కొనసాగుతుండటం ప్రశంసనీయమన్నారు. కఠోర శ్రమతో విద్యనభ్యసించి భారతీ సంస్కృతిని కాపాడాల్సిన భాద్యత విద్యార్థులపై ఉందన్నారు. అనంతరం ఆయన వర్సిటీలోని శ్రీ జగన్నాథ ఆలయాన్ని సందర్శించి దేశ శ్రేయస్సుకోసం ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒడిశా చైర్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్ పాండా, అధ్యాపకులు,అధికారులు పాల్గొన్నారు.

## అక్రమడబ్బుతో యూట్యూబ్ ఛానళ్లకు బిఆర్ఎస్ పోషణ

**హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అక్ర మ డబ్బుతో యూట్యూబ్ ఛానల్స్‌ను పెంచి పోషి స్తోందని జర్నలిజం ముసుగులో అబద్దాలు చెపుతామంటే ఊర్కోమని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జర్న లిస్టులు ప్రభుత్వాన్ని తిట్టినా విమర్శించినా పర్వా లేదు.

## లబ్ధిదారుల ఇంట ప్రజాప్రతినిధులు భోజనం చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్దిదారుల ఇంట్లో ఒకరోజు భోజనం చేయాలని ఉంటుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో గురు వారం జల సౌధలో విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సన్న బియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోప ణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థ వంతంగా తిప్పికొట్టాలని అన్నారు.గతంలో సంవ త్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశామని ఆయన గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సంవత్సరంకు 13600కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉత్తమ్ గణాంకాలతో వివరించారు. గతంలో 10, 665కోట్లు మాత్రమే ఖర్చు చేసేది.గతంలో 2.81 లక్షల రేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు 3.10 లక్షల మందికి రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 29 లక్షల రేషన్ కార్డులు పెరిగాయని తెలిపారు.సన్నబియ్యం కేంద్రం ఇస్తుందన్న దాంట్లో వాస్తవం లేదని ఆయన చెప్పారు.కేంద్రం ఇచ్చే బియ్యానికి 20శాతం ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వివరించారు. కేంద్రం ఇచ్చేది మొత్తం దొడ్డు రకమే అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రేషన్‌కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు.ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నార ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని అన్నారు.

## కుటుంబ కలహాలతో అక్కను హత్య చేసిన సోదరుడు

**హైదరాబాద్ (మలక్‌పేట), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో సోదరుడు సొంత అక్కను కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఓల్డ్ మలక్‌పేట్‌లోని వెంకటరమణ అపార్టుమెంట్స్‌లో అనసూయ (90) తన ఇద్దరూ కుమారులు సుదర్శన్ (70) మదన్‌రావు (63) కూతురు లక్ష్మి (68) తదితరులతో కలిసి నివసిస్తున్నది. తండ్రి రిటైర్డ్ ఆర్మీఅధికారి, రెండేళ్ల క్రితం మరణించారు. కాగా బుధవారం రాత్రి మదన్‌రావు తాగి ఇంటికి వచ్చి తల్లిని డబ్బులు అడగగా అక్క లక్ష్మి, అన్న సుదర్శన్ ఇద్దరు కలిసి తల్లిని డబ్బులు అడగవద్దని వారించారు. దీంతో ఆగ్రహాన్ని గురైన మదన్‌రావు వంటగదిలోని కత్తితో అక్క లక్ష్మిని పొడిచి హత్య చేశాడు. సంఘటనను అడ్డుకోబోయిన అన్న సుదర్శన్‌కు కూడా గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యు లు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రాంతానికి విచ్చేసిన పోలీసులు నిందితుడు మదన్‌రావు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. కుటుంబ సభ్యులలో ఎవరికి వివాహం కాకపోవడంతోపాటు కుటుంబకలహాల నేపథ్యంలో గొడ వలు జరిగి హత్య జరిగి ఉండవచ్చునని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా అన్నపై దాడిచేసి గాయపరచడంతో మదన్‌రావుపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

11-4Pg5exN.qxd:11-4Pg5exN.qxd 1/1/02 5:49 AM Page 1



# డేవిడ్ హెడ్లీని ఎందుకు అప్పగించలేదు?



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత అభ్యర్థన నేపథ్యంలో ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా అప్పగించింది. ఈ నేపథ్యంలో మరో కీలక సూత్రధారి డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకొస్తారనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే అతడిని భారత్‌కు తీసుకురావడం సాధ్యం కాదని తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబయి దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరిం చినట్లు చెబుతున్నారు. అయితే ఇప్పుడు రాణాను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్ప గించింది. కానీ హెడ్లీని అప్పగించేందుకు అమెరికా సుముఖంగా లేదని తెలుస్తోంది. అందుకు కొన్ని చట్ట, దౌత్య, వ్యూహాత్మక కారణాలు న్నాయని నిఘా వర్గాలు వెల్లడించాయి. తనను భారత్, పాక్, డెన్మార్క్‌కు అప్పగించ వద్దని 2010లో యుఎస్ అధికారులతో హెడ్లీ ఒక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపాయి. ఇది చట్టపరమైన ఒప్పందమని, రాణా వంటి కుట్రదా రులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు బదు లుగా అతడికి మరణ శిక్ష తప్పిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ముంబయి దాడుల్లో ప్రమేయం, లష్కరే తొయిబా, పాకిస్థాన్ ఐఎస్ఐ సంబంధాల గురించి అతడు అంగీకరించిన నేపథ్యంలో అమెరికా దర్యాప్తుసంస్థలకు కీలకంగా మారాడు. ఇప్పుడు అతడిని అప్పగించడం వల్ల నిఘా కార్యాకలాపాలు, ప్రస్తుతం విచారణకు ఆటంకం ఏర్పడుతుందని అమెరికా భావిస్తున్నట్లు చెప్పాయి. యుఎస్ ఏజెన్సీలైన ఎఫ్‌బిఐ వంటి వాటితో అతడికి సంబంధాలు ఉన్నాయి. అతడు గతంలో వాటికి ఇన్‌ఫార్మర్‌గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబయి దాడి గురించి ముందుగానే యుఎస్ నిఘా సంస్థ దృష్టికి వచ్చిందని, అయితే దానిని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీకైన పత్రాలను బట్టి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడిని అప్పగించడం వల్ల నిఘా సమాచాన్ని సేకరించే విధానాలు, ఉగ్రవాది-ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బయటపడవచ్చని పేర్కొ న్నాయి. ముందస్తు ఒప్పందం ప్రకారం అతడికి మరణశిక్ష విధించకూడదు. అయితే అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠినవైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించ లేదని నిఘా వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకిగా మారినట్లు తెలుస్తోంది. రాణా ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచమయ్యాడు. ముంబయి ఉగ్రదాడికిముందు రాణాతో పాకిస్థాన్- అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్ఐఎ తెలిపినట్లు ఇటీవల ఓ మీడియా కథనం వెల్లడించింది.

26/11 దాడికి ముందు ఎనిమిదిసార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబరు 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించా డని..అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహరించాడో ఎన్ఐఎ పత్రాలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయని పేర్కొంది.



# రెచ్చగొడితే మేము భయపడం..

## చైనా విదేశాంగ ప్రతినిధి

**బీజింగ్, ఏప్రిల్ 10:** చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యలకు భయపడమని పేర్కొంటూ ఒక పాత విడియోను ఆమె పంచుకున్నారు.

డ్రాగన్ దిగుమతులపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టుచేశారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్ విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953 నాటి విడియోను పంచుకున్నారు. నాడు యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన విడియోఅది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది వాళ్ల ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించే వరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. డ్రాగన్ దిగుమతులుపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. బీజింగ్ చర్యపై ట్రంప్ భగ్గుమన్నారు.


చైనాకు డెడ్‌లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, లేదంటే 104 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజులపాటు ఆయా టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10 శాతం సుంకాలు అమలులో ఉంటాయన్నారు.



# రూ.3880 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన

**వారణాసి, ఏప్రిల్ 10:** ప్రధానిమోడీ తన సొంత నియోజకవర్గం వారణాసిని సందర్శించను న్నారు. ఈ పర్యటనలో ఆయన ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్‌రాజ్‌శర్మ వివరాలప్రకారం 130 తాగునీటిప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథా టలయాలు. పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. ప్రధాని పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్; రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభిస్తారు. శాస్త్రి ఘాట్, సమ్మేఘాట్‌లను కూడామోడీ ప్రారంభిస్తారు. వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ చేపట్టిన వివిధప్రాజెక్టులను కూడా ప్రధానిమోడీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధానిమోడీ వారణాసి లాల్ బహదూర్‌శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. 4వేల మందికిపైగా పోలీసులను మొహరించారు. మోడీ రాక సందర్భంగా జరిగే బహిరంగసభలో 50వేలమందికిపైగాప్రజలు పాల్గొంటారని అంచనా.

# సుంకాలపై 90 రోజులు బ్రేక్



**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. చైనా మినహా అనేక దేశాలపై టారిఫ్‌ల అమలుకు 90 రోజుల విరామం ప్రకటించారు. సుంకాలపై ముందునుంచీ 'తగ్గేదేలే' అంటూ దూసుకెళ్లిన ట్రంప్.. ఇప్పుడు ఉన్నంటుండి వాటికి ఎందుకు నిలిపివేశారన్నది చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం 'బాండ్ మార్కెటే' అంటున్నారు విశ్లేషకులు..!

ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై భారీ స్థాయిలో ప్రతీకార సుంకాలతో ట్రంప్ విరుచుకుపడ్డారు. దీంతో ప్రపంచ మార్కెట్లన్నీ భారీ ఒడుదొడుకులను చవిచూశాయి. అయితే, ఈ టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యద్ధ భయాలు నెలకొడంతో పాటు అంతర్జాతీయ మాంద్యం రావొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే విషయాన్ని తోటి రిపబ్లికన్ నేతలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ పదేపదే హెచ్చరించారు కూడా..! అయినా అధ్యక్షుడు టారిఫ్‌లను సమర్థించుకున్నారు. ఈ విషయంలో తన నిర్ణయం ఎప్పటికీ మారదు అని గట్టిగా చెప్పారు. ఆయనకు సర్దిచెప్పేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. అయితే, చివరి నిమిషంలో అనూహ్యంగా సుంకాలపై విరామం ప్రకటించడం గమనార్హం.

## ట్రంప్ నిర్ణయానికి కారణం ఏమిటి?

**ఆ ఒక్క కారణం వల్లేనా..?**

ట్రంప్ నిర్ణయం వెనక 'బాండ్ మార్కెట్' ఒక్కటే కారణమని తెలుస్తోంది. ఈ మార్కెట్‌లో నెలకొన్న పరిణామాలతో యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో మొదలైన ఆందోళనలవల్లే అధ్యక్షుడు వెనక్కి తగ్గినట్లు కథనాలు వస్తు న్నాయి. అటు ట్రెజరీమార్కెట్‌లో వేగంగా జరుగు తున్న అమ్మకాల గురించి వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారులు కూడా అధ్యక్షుడికి వివరించారట..! ఇదిలా ఉండగా టారిఫ్ విరామం ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ బాండ్ మార్కెట్ గురించి ప్రస్తావించడం గమనార్హం. 'బాండ్ మార్కెట్ చాలా గమ్మత్తయినది. ప్రస్తుతం చాలా అద్భుతంగా ఉంది. దీని భవిష్యతు గురించి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అర్థమైంది. కొంతమంది కోపంగానూ ఉన్నారు' అని ట్రంప్ అన్నారు.

**ఏమిటీ బాండ్ మార్కెట్..**

కచ్చితమైన రాబడితోపాటు దీర్ఘకాలంలో నష్ట భయం తక్కువగా ఉండే పెట్టుబడి సాధనం బాండ్లు. వీటిని జారీ చేసే సంస్థలు మదుపర్ల దగ్గరి నుంచి నిధులు సమీకరించి ఒక నిర్దిష్టం కాలంలో ముందుగా నిర్ణయించిన వడ్డీరేటు ప్రకారం తిరిగి పెట్టుబడిని చెల్లిస్తాయి. బాండ్లు, స్టాక్స్ మధ్య ప్రధాన వ్యత్యాసం ఏంటంటే.. కంపెనీలో స్టాక్‌హోల్డర్లకు ఈక్విటీ వాటి ఉంటుంది. అదే బాండు హోల్డర్లకు కంపెనీలో క్రెడిటార్ వాటా దక్కుతుంది. చాలా దేశాల్లో ప్రభుత్వంతోపాటు పలు కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ బాండ్లను జారీ చేస్తుంటాయి.

# విమానం లాండ్ అయిన వెంటనే గుండెపోటుతో పైలట్ మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** విమానయాన సంస్థ ఎయిరిండియాలో పనిచేస్తున్న 28 ఏళ్ల పైలట్ గుండెపోటుతో మృతిచెందాడు. విమానం ల్యాండ్‌చేసిన తర్వాత అస్వస్థతకుగురై ప్రాణాలు కోల్పోయారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ ఆర్మాన్ బుధవారం శ్రీనగర్‌నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విమానాన్ని ల్యాండ్ చేసారు. ఆ తర్వాత డిస్పాచ్ ఆఫీసుకువెళ్లిన ఆయన అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. తక్షణమే స్పందించిన తోటి సిబ్బంది ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. కానీ దారిలోనే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అంతకుముందు విమానంలో కూడా వాంతులు చేసుకున్నారని సిబ్బంది తెలిపారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత డిస్పాచ్ ఆఫీస్‌కు వెళ్లేముందు కాస్త నీరసంగా కనిపించారని ఆవెంటనే గుండెపోటుకు గురయ్యారని చెప్పారు. తమ కళ్లముందే సహోద్యోగికి ఇలా జరగడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయనకు ఇటీవలే వివాహం జరిగింది. ఘటనపై ఎయిరిండియా తీవ్ర విచారం వ్యక్తంచేసింది. అర్మాన్ ఆకస్మిక మృతికి తీవ్రంగా చింతిస్తున్నాం. ఆయన కుటుంబం గురించే మా ఆలోచన అంతా. ఈ క్లిష్టసమయంలో ఆకుటుంబానికి మా సహాయ సహకారాలు అందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ గోప్యత పాటించాలని ఊహాగానాలు చేయొద్దని కోరుతున్నాం అని సంస్థ ప్రతినిధి అభ్యర్థించారు. ఈ ఘటన నేపథ్యంలో పైలట్ల పని గంటల గురించి మరోసారి చర్చ మొదలయింది.

# వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్లపై 16న విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటు ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు ఈనెల 16న విచారణ జరపనుంది. ఈ పిటిషన్లను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌తో కూడిన ముగ్గురు సభ్యులు ధర్మాసనం విచారించనుంది. ఇంతకుముందు ఏప్రిల్ 15న సుప్రీం విచారణ జరపనున్నట్లు వార్తలు వచ్చాయి. కొత్త వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జమియత్ ఉలమాయె హింద్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఇతర ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా పిటిషన్లు దాఖలు చేశారు. మొత్తం 10 పటిషన్లు సుప్రీం కోర్టులో దాఖలు అయ్యాయి. వీటిని పరిశీలించిన సుప్రీం



కోర్టు బెంచ్, వాటి అత్యవసర విచారణకు అంగీకారం తెలిపింది. ఏప్రిల్ 15 విచారించనున్నట్లు తెలిపింది.

అయితే దీనిపై కేంద్రం మంగళవారం సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో కేవియట్‌ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దంటూ ఈ పిటిషన్ వేసింది. అంతకుముందే కేవియట్‌పై విచారణ జరపాలంటూ విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే వక్ఫ్ వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను ఏప్రిల్ 16న విచారణ చేపట్టనున్నట్లు సుప్రీం తెలిపింది. వక్ఫ్ చట్టం అమలు ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఈనెల 8నుంచే అమల్లోకి తెచ్చింది కేంద్రం. ఈమేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో పాస్ అయిన వక్ఫ్ బిల్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ)బిల్లు, చట్టంగా మారింది. ఇదిలా ఉండగా, విపక్ష ఇండియా కూటమి కొత్తవక్ఫ్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొంటున్నాయి. బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పేశారు.

# కాపురంలో చిచ్చురేపిన నీటి ఎద్దడి

## మధ్యప్రదేశ్‌లో ఘటన

**భోపాల్, ఏప్రిల్ 9:** గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడి ఓ కుటుంబంలో చిచ్చురేపింది. మంచినీళ్లు లేని ఊళ్లో తాను ఉండలేనంటూ ఓ ఇల్లాలు తన భర్తను వదిలి పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్‌లోని దేవ్ర గ్రామంలో జరిగిన అ ఘటన మంగళవారం వెలుగు చూసింది. దేవ్ర గ్రామంలో నివసించే జితేంద్ర సోని రోజువారీ కూలీ చేసుకుని బతికే కార్మికుడు. జిల్లా ప్రధాన కార్యాలయానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవ్ర గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఉంది. గ్రామంలో ఉన్న ఒకే ఒక్క బోరుబావి వద్ద బిందెడు నీళ్ల కోసం గ్రామస్థులు రోజంతా బారులు తీరి ఉండాల్సిందే. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును ప్రభుత్వం నిర్మించినా దానికి నీటి సరఫరా ఏర్పాట్లు లేవు.

గ్రామంలో నల్లా కనెక్షన్లు అసలే లేవు. నీటి సమస్యను భరించలేక తన భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయిందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని చెప్పినా భవిష్యత్తు లేని గ్రామంలో తన పిల్లలు ఏం బాగుపడతారని ఆమె నిలదీసిందని జితేంద్ర జిల్లా అధికారుల వద్ద వాపోయాడు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్ (పీహెచ్ఇ) శాఖను ఆదేశించారు.

# పశుపతినాథ్ ఆలయం సందర్శించిన కేంద్ర మంత్రిచౌహాన్



**ఖాట్మండు, ఏప్రిల్ 10:** కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పశుపతినాథ్‌ను దర్శించుకన్నారు. బిమ్స్‌టెక్ దేశాలకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రులు ఖాట్మండులో సమావేశం అవుతున్నారు. ఆ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన పశుపతినాథుడి దర్శనంచేసుకున్నారు. తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో పశుపతినాథ్ ఆలయ సందర్శనకు చెందిన విడియోనుపోస్టు చేసాడు. ఆలయ ఆవరణలో రుద్రాక్ష, హార్ సింగార్‌మొక్కలను కేంద్ర మంత్రి నాటారు.

# రేప్‌కేస్ నిందితుడికి బెయిల్ ఇచ్చిన హైకోర్టు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అలహాబాద్ హైకోర్టు ఓ రేప్ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరీ చేసింది. అత్యాచారానికి గురైన మహిళే.. ఆ సమస్యకు కారణమైందని కోర్టు అభిప్రాయపడింది. ఆమె సమస్యకు ఆమే బాధ్యురాలు అని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ ఆ కేసులో తీర్పును వెలువరించారు. 2024 సెప్టెంబర్‌లో ఢిల్లీలోని హౌజ్ ఖాస్ బార్‌లో ఓ మహిళకు ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. అయితే ఆ వ్యక్తే తనను రేప్‌కు గురి చేసినట్లు ఆ మహిళ ఫిర్యాదు చేసింది. డిసెంబర్ 2024లో నిందితుడిని అరెస్టు చేశారు. ఆ కేసులో ఇవాళ అలహాబాద్ హైకోర్టు తీర్పుఇచ్చింది. ఒకవేళ బాధితురాలు చెప్పిన విషయాలన్నీ నిజమే అయినా.. ఆ సమస్యకు కారణం ఆమే అని కోర్టు చెప్పింది. సమస్యను ఆమే ఆహ్వానించిందని న్యాయమూర్తి తెలిపారు. బాధితురాలి హైమెన్ పొరకు డ్యామేజ్ అయినా.. అది లైంగిక దాడి వల్లే జరిగినట్లు డాక్టర్లు ధ్రువీకరించలేకపోయారు. ఆ మెడికల్ రిపోర్టును కోర్టు



పరిగణలోకి తీసుకున్నది. ముగ్గురు మహిళా మిత్రులతో కలిసి బార్‌కు వెళ్లిన యూనివర్సిటీ విద్యార్థిని అక్కడ ఫుల్‌గా తాగింది. మత్తులో ఉన్న ఆమెకు ఓవ్యక్తి ఆ పబ్‌లో పరిచయం అయ్యాడు. ఆ వ్యక్తే ఈ కేసులో నిందితుడు. తెల్లవారుజామున 3 గంటల వరకు బార్‌లో ఉన్న ఆ వ్యక్తి.. ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. రెస్ట్ తీసుకునేందుకు అతని ఇంటికి వెళ్లినట్లు ఆ మహిళ తన ఫిర్యాదులో తెలిపింది. అయితే ఆ వ్యక్తి తనను అసభ్యకరంగా టచ్ చేశాడని, తన ఇంటికి బదులుగా బంధువుల ఇంటికి తీసుకెళ్లి రేప్ చేసినట్లు ఆమె ఆరోపించింది. నోయిడా పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి నిందితుడిని అరెస్టు చేశారు. బెయిల్ పిటీషన్‌లో నిందితుడు ఆ రోజు జరిగిన సంఘటనలను వివరించారు. ఫుల్‌గా తాగిన ఆ మహిళకు సపోర్ట్ అవసరమైన నేపథ్యంలో ఆమెను ఇంటికి తీసుకెళ్లినట్లు అతను చెప్పాడు. బంధువుల ఇంటికి ఆమెను తీసుకెళ్లినట్లు చేసిన ఆరోపణలను అతను కొట్టివేశాడు. తానేమీ రేప్‌కు పాల్పడలేదని, కానీ ఇరువురం ఇష్టపూర్వకంగా శృంగారంలో పాల్గొన్నట్లు చెప్పాడు. కోర్టు ఈ కేసులో తీర్పునిస్తూ.. బాధితురాలు ఓ పీజీ విద్యార్థి అని, ఆమె చర్యలపై ఆమెకు అవగాహన ఉంటుందని తెలిపింది. కేసు పూర్వాపరాలు, పరిస్థితులు, సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుని తీర్పును ఇస్తున్నట్లు జస్టిస్ పేర్కొన్నారు. పిటీషనర్ బెయిల్‌కు అర్హుడని, అందుకే అతని బెయిల్ పిటీషన్‌ను ఆమోదిస్తున్నట్లు జస్టిస్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు. సీనియర్ అడ్వకేట్ వినయ్ సరన్, అడ్వకేట్ బల్బీర్ సింగ్‌లు నిందితుడి తరపున వాదించారు.

# డిప్యూటీ ప్రధానిగా నితీశ్‌కుమార్?

## కేంద్ర మాజీ మంత్రి అశ్విని కుమార్ చౌబే సంచలనం



**పాట్నా, ఏప్రిల్ 10:** బీహార్ సిఎం నితీష్‌కుమార్ దేశ ఉపప్రధాని పదవిని చేపడతారా అవునంటూ వస్తున్న వార్తలు దేశరాజకీయాల్లో చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్ చౌబీ మాట్లాడుతూ జెడియు అధినేత నితీశ్‌కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. ఎన్డీయేకు నితీశ్‌చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ ప్రభుత్వంలో కీలకపాత్రపోషిస్తున్నారు. ఈసేవలను గుర్తించి ఆయనకు డిప్యూటి పిఎం పదవి ఇవ్వాలన్నది నాకోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఒకవేళ అదే జరిగితే బీహార్‌నుంచి ఆ స్థానానికి చేరిన రెండో వ్యక్తిగా నితీశ్ నిలుస్తారని అన్నారు. అంతకుముందు బీహార్‌నుంచి బాబూ జగజ్జీవన్‌రామ్ ఉపప్రధానిగాపనిచేసారు. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీఎన్నికలకు వెళ్లనుంది. నితీశ్‌మరోసారి ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్రరాజకీయాల్లో కీలకపాత్రపోషిస్తున్ననితీశ్ ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి మారే ప్రయత్నంచేస్తారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏపార్టీతో జట్టుకట్టినా సీఎం స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈరాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన బిజెపి ఆయన్ను గౌరవ ప్రదంగా పక్కనపెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సీఎం అభ్యర్థిగా నితీశ్‌కుమార్‌ను ప్రకటించేందుకు బిజెపి ఆసక్తిచూపించడంలేదంటూ ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత కిశోర్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల మధ్య బిజెపినేత చేసిన ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పిడుగుపాటుకు బీహార్‌లో 21 మంది మృతి

**పాట్నా, ఏప్రిల్ 10:** రాష్ట్రంలో వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఈదురుగాలులు, వడగళ్ల వానలు రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలాకుతలంచేసాయి. వర్షం కారణంగా అనేక చోట్ల పిడుగులు పడ్డాయి. ఈపిడుగుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగుసరాయ్, దర్భంగా జిల్లాల్లో ఐదుగురుచొప్పున, మధుబనిలో నలుగురు, ఔరంగాబాద్, సమస్తిపూర్, సహర్సా జిల్లాల్లో ఇద్దరేసి చొప్పున మృతిచెందారు. ఔరియాలో ఒకరు చనిపోయారని అధికారులు తెలిపారు. సిఎం నితీష్‌కుమార్ ఈ పిడుగుపాటుకు 21 మంది మృతిచెందడంపై తీవ్ర విచారం వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షలుచొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వర్షం పడుతున్న సమయాల్లో బహిరంగప్రదేశాలకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండాలనిసూచించారు.

# రూ.63 కోట్ల అవకతవకలపై ఇడి దర్యాప్తు

**బెంగుళూరు:** కర్నాటకలోని కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన ఓ బ్రాంచీలో సుమారు రూ.63 కోట్ల ఆర్థిక అవకతవకలు జరిగాయి. ఆ కేసులో సహకార బ్యాంక్ మాజీ చైర్మెన్ ఆర్ఎం మంజునాథ గౌడ్‌ను ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. మనీల్యాండరింగ్ చట్టం కింద అతన్ని అదుపులోకి తీసుకున్నారు. బెంగుళూరులోని ప్రత్యేక కోర్టులో అతన్ని ప్రవేశపెట్టారు. మంజునాథ గౌడను సుమారు 14 రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. బెంగుళూరుతో పాటు శివమొగ్గ జిల్లాల్లో ఇడి ఇటీవల తనిఖీలు చేపట్టింది. శివమొగ్గ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్‌లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. భారీ స్థాయిలో నిధుల అవకతవకలు జరిగాయని, గౌడ ఆదేశాల మేరకు సిటీ బ్రాంచ్ మేనేజర్ బీ శోభ అక్రమాలకు పాల్పడినట్లు ఇడి ఆరోపించింది. ఇడి చేసిన ఆరోపణలపై స్పందించేందుకు బ్రాంచ్ మేనేజర్లు అందుబాటులో లేరు. లోకాయుక్త పోలీసుల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మేనేజర్ శోభతో కలిసి చైర్మెన్ 63 కోట్ల నిధుల్ని అక్రమంగా తరలించినట్లు ఇడి పేర్కొన్నది. అకౌంట్ హోల్డర్లకు తెలియకుండా గోల్డ్ లోన్ అకౌంట్లు అక్రమంగా ఓపెన్ చేసి నిధుల్ని స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని కోసం నకిలీ డాక్యుమెంట్లు సమర్పించినట్లు ఈడీ పేర్కొన్నది. బ్యాంక్ నుంచి అక్రమంగా తీసిన డబ్బును .. మేనేజర్ శోభ చైర్మెన్ గౌడకు పంపినట్లు ఇడి తన రిపోర్టులో తెలిపింది. ఆ డబ్బుతో మంజునాథ గౌడ్ వివిధ ప్రదేశాల్లో ప్రాపర్టీలను కొనుగోలు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు లోకాయుక్త పోలీసులు గుర్తించారు.

# అమిత్‌షాది డేరింగ్ పర్సనాలిటీ.. నేనూ అలానే ఉంటా

## ఢిల్లీ సిఎం రేఖాగుప్తా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్‌షాలన కొనియాడారు. మోడీని ఆమె సాధువు మనస్తత్వంతో పోల్చారు. అమిత్‌షా మాదిరిగా తాను ఉండాలని కోరుకుంటున్నట్లు ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిఎం వెల్లడించారు. ప్రధాని మోడీ సాధువు మనస్తత్వం కలవారుగా భావిస్తున్నా. సాధారణంగా కొందరు భగవంతుడి సేవకు తమ జీవితాన్ని అంకితం చేస్తారు. కానీ, దేశానికి సేవ చేసేందుకు ప్రధాని తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన బాటలో నడుస్తున్న వారు మా పార్టీలో చాలా మంది ఉన్నారు. వారితో కేంద్రమంత్రులు అమిత్‌షా, నితిన్‌గడ్కరీ కూడ ఉన్నారు' అని పేర్కొన్నారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా డేరింగ్ పర్సనాలిటీ. ఎంత క్లిష్ట పరిస్థితులనైనా ఆయన ఎదుర్కోగలరు. ఆ సమయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని చివరి వరకు వాటిని పాటిస్తారు. సామర్థ్యం ఆయనకుంది. ఆయన మాదిరి నేను ఉండాలని కోరుకుంటున్నారు. దేశం పట్ల బిజెపి ఎంతో విధేయతతో ఉంటోంది.' అని కొనియాడారు.

# సత్తా ఉన్న నాయకులతోనే అభివృద్ధి సాధ్యం

విశాఖపట్నం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి స్థానికంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు వంటి సత్తా నాయకులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. గురువారం పర్యటనలో భాగంగా 27వ వార్డు శివపురంలో చేపట్టిన పలు రోడ్లు, డ్రైనేజీ పనులకు బుధవారం ఆయనతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ 27వ వార్డులో ఇప్పటివరకు రూ. 45 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ వార్డులో మా కుటుంబానికి అత్యంత ఆత్మీయులున్నారు. మేమంతా కష్టసమయంలో ఉన్నప్పుడు వీరంతా మాకు అండగా నిలిచారని కొనియాడారు. గత ప్రభుత్వ హాయాంలో రోడ్లు వెడల్పు పేరుతో మున్సిపల్ నిధులు వ్యయం చేసి, దుబారా చేశారన్నారు. అదే సమయంలో శివపురం సమీపంలో ఉన్న కల్వర్టు దెబ్బతింటే తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కల్వర్టు కొత్త నిర్మాణానికి రూ. 50లక్షల నిధులు కేటాయించారని, ఆ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయన్నారు. అదేవిధంగా వార్డులో ఉంటే తలుపులమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని సైతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం ఎటువంటి ఎన్నికలు లేకపోయినా, పట్టణ అభివృద్దినికాంక్షించి చేస్తున్న ఈ పర్యటనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 27వ వార్డ్ కౌన్సిలర్ కాశీరత్నం, పైలాగోవింద్, తాతీలు మాస్టారు, ఇతర వార్డ్ కౌన్సిలర్ లు, వార్డుమహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించాలి

## జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి

అనకాపల్లి, ఏప్రిల్ 10, ప్రభాత వార్త :

సాంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. జిల్లాలో 12500 మంది రైతులు 20 వేల ఎకరాలలో మామిడి పంటను సాగుచేస్తున్నారని, సుమారు 50 వేల మెట్రిక్ టన్నులు పంటను ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు తెలియజేయాలని, సబ్బవరం మండలం పినగాడి వద్దగల రయిపనింగు ఛాంబర్లను వినియోగించుకొనే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా మామిడి పండ్ల సీజను మొదలవుతున్న కారణంగా మానవులకు హానికలిగించే కాల్షియమ్ కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టెవిధానాన్ని పూర్తిగా అరికట్టాలని తెలిపారు. అందుకుగాను రైతులకు, అవగాహన కల్పించాలని, వ్యాపారులకు కార్బైడ్ వినియోగిస్తే తీసుకొనే చర్యలను గూర్చి తెలియజేయాలని తెలిపారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది అదికంగా శాంపిల్స్ సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయాలన్నారు. జిల్లా పంచాయతీ శాఖ, మునిసిపల్ సిబ్బంది చిన్న వ్యాపారులకు కార్బైడ్ వినియోగం వలన కలిగే అనర్ధాలను తెలియజేయాలని, రవాణాశాఖ సిబ్బంది మామిడి పండ్ల రవాణా వాహనాలను తనిఖీచేయాలన్నారు. నర్సీపట్నం మరియు పాయకరావుపేట మార్కెట్ యార్డులు, విశాఖపట్నం రైతుబజార్లలో గల రయిపెనింగు చాంబర్లను వెంటనే వినియోగం లోనికి తీసుకురావాలని మార్కెటింగు శాఖ అదికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ఏకైక కర్తవ్యం

(7వ పేజీ నుంచి తరువాయి)

కష్టాలు తీరుస్తానంటూ హెూం మంత్రి వంగలపూడి అనిత భరోసానిచ్చారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం హెూంమంత్రి నిర్వహించిన ప్రజదర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది . అనకాపల్లి జిల్లాలో వివిధ నియోజకవర్గాలు, పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి హెూంమంత్రి అనిత సమస్యలు తెలుసుకున్నారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 600కు పైగా అర్జీలు వచ్చాయన్నారు. భూమి సమస్యలు, కొత్త ఫించన్లు,రేషన్ కార్డులు, కుటుంబ కలహాల నేపథ్యంలో కేసులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. పరిష్కారానికి అవకాశం ఉన్న కొన్ని అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. భవిష్యత్తులో ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా పూర్తిస్థాయిలో పనిచేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజలందరూ శ్రేయస్సుకోసం పనిచేయడమే లక్ష్యంగా మీ ఆడపడుచు నడుస్తుందని అన్నారు.

# నర్సీపట్నం ట్యాంక్‌బండ్‌ను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం

(7వ పేజీ నుంచి తరువాయి)

ఒక్క ఏడవ వార్డులోని ఒకే ఒక్క రోడ్డుకు రూ.46 లక్షలు కేటాయించామని, త్వరలోనే అక్కడ కూడా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో కొబ్బరికాయ కొట్టే కార్యక్రమాలకే పరిమితమైందని, కానీ తమ ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిన ప్రతీ పనిని పూర్తి చేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గత 8 నెలల కాలంలో రూ.20 కోట్లు అభివృద్ధి నిధులు తీసుకొచ్చారని తెలిపారు. రాబోయే రెండేళ్లలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఖాళీ స్థలాలు చెత్తతో నిండిపోయి డంపింగ్ యార్డులుగా మారుతున్నాయని, వర్షాకాలంలో వాటిలో నీరు నిలిచి చెరువుల్లా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పక్కన నివసించే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, స్థల యజమానులకు మున్సిపాలిటీ తరఫున నోటీసులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నర్సీపట్నం ట్యాంక్‌బండ్‌ను ఒక పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయనున్నట్లు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు ఇన్‌ఛార్జ్ మార్కెట్ రాజా, మల్ల నాగేశ్వరరావు, సూరిబాబు, 7వ వార్డు కౌన్సిలర్ రావాడ లక్ష్మి, రావాడ నాయుడు, ఇతర వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 30న జరగనున్న చందనోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

తగిన సంఖ్యలో %జ% బస్సుల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి, మజ్జిగ కేంద్రాలు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులు, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు , పార్కింగ్ సమస్య నివారణకు అదనపు స్థలాలు అభివృద్ధి చేయాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ చందనోత్సవం జరుగు ప్రతిచోట కొండపై మరియు దిగువ ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.పార్కింగ్ కోసం అదనపు స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, ఇతర రెవెన్యూ, వైద్య, రవాణా, ఆర్టీసీ, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అన్ని విభాగాల మధ్య సమన్వయం కీలకం అని చెబుతూ, అధికారులు తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ వేడుకను విజయవంతం చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

# విశాఖలో మరో ప్రేమోన్మాది

(7వ పేజీ నుంచి తరువాయి)

దూరికిపోయి. తలుపు గడియ పెట్టేశాడు. ఆ సమయంలో బాలిక తండ్రి ఇంట్లో లేరు. తల్లిదండ్రుల మధ్య తగాదాల నేపథ్యంలో వేరుగా ఉంటున్నట్టు తెలిసింది. తన వ్యవహారం తేల్చుకుంటా బాలిక తల్లి నజీన్ బేగం (40) తో సదరు యువకుడు గొడవకు దిగాడు తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. దీంతో బాలిక తల్లి మెడ, చేతులపై తీవ్ర గాయాలయ్యాయి. బేగం పీక పిసికేందుకు ప్రయత్నించాడు. ఇంతలో వారి అరుపులు విన్న స్థానికులు అక్కడకు చేరుకుని బాధితురాల్ని రక్షించగలిగారు. తర్వాత పోలీసులకు సమాచారమివ్వగా సీఐ ఆక్తురు సత్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. బాధితురాల్ని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి లో చికిత్స కోసం తరలించారు ప్రస్తుత ఆమె ఆరోగ్యం కుదుట పడిరదని యువకుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# జీవీఎంసీ జనసేన పార్టీ కార్పొరేటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

(7వ పేజీ నుంచి తరువాయి)

శిరోధైర్యం అని చెప్పారు .ఇందులో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద్ , కార్పొరేటర్లు మూర్తి యాదవ్ ,కందుల నాగరాజు , సాదిక్ , లీలావతి , మేరీ జోన్స్ , ఉషశ్రీ , పూర్ణ శ్రీ , బట్టు సూర్యకుమారి , కంటిపాము కామేశ్వరి పాల్గొన్నారు.

# రుషికొండ బీచ్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సాగర్‌నగర్ బీచ్ ను కూడా బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. రుషికొండ బీచ్ లో మెరైన్ టవర్ పునరుద్ధరణ, మెట్ల నిర్మాణం, లైటింగ్ ఏర్పాటు, శౌచాలయాల నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, నీటి సరఫరా వ్యవస్థ వంటి పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### స్వచ్ఛత.. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

పరిశుభ్రత చర్యలను పక్కాగా చేపట్టాలని, చెత్తను వేరుచేసే విధానాన్ని ప్రోత్సహించడానికి, చెత్త బుట్టలపై ఎరుపు, ఆకుపచ్చ రంగుల స్టిక్కర్లను అతికించాలని, బీచ్ మెట్ల వెంబడి అందంగా కనిపించేలా తోట కుండీలు (పాట్స్) ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. సందర్శకుల నుంచి వచ్చే ఫిర్యాదులతో పాటు, వారి విలువైన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను స్వీకరించడానికి ప్రస్తుతం ఉన్న "కంప్లయింట్బాక్స్"ను "సలహాలు - అభిప్రాయాలు బాక్స్‌గా మార్చాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. మొక్కలను పరిరక్షించడానికి వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసేలా సూచిక బోర్డులను చెప్పారు. ఈత నిషేధిత ప్రాంతాలను స్పష్టంగా గుర్తించేలా సూచికలను ఏర్పాటు చేయలన్నారు. సందర్శకులు సేద తీరడానికి అనువుగా వెదురుతో చేసిన బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. రెండో లైఫ్‌గార్డ్ టవర్‌కు అవసరమైన పరికరాలను సమకూర్చాలని, లైఫ్‌గార్డ్‌లు బీచ్‌ను బాగా గమనించడానికి వీలుగా వారికి ఎత్తైన కుర్చీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గ్రే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్. బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అన్ని అంశాలను, సంఘటనలను పొందుపరిచేలా ప్రత్యేక రిజిస్టర్‌ను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రాంతీయ సంచాలకులు, కార్యనిర్వహణ అధికారి జగదీశ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధాసాగర్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్, మత్స్య, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ఐటీడీఏలో చారిత్రక ఘట్టం. ఒకేరోజు 32 ముంపు గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ.

## తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు -పెస కమిటీ సభ్యులు.

చింతూరు / కూనవరం ఏప్రిల్ 10. ప్రభాతవార్త

చింతూరు ఐటిడిలో బుధవారం అధికారులు పోలవరం సర్వేలో చారిత్రక ఘట్టానికి తెర లేపారు. పోలవరం ముంపు గ్రామాల జాబితాలో ఫేస్ వన్ బి లో ఉన్న 32 గ్రామాల నిర్వాసితులు,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రాజకీయ పక్షాలు, గ్రామ కమిటీ సభ్యులతో అధికారులు వేరువేరుగా చర్చలు జరిపారు.ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ శ్రీకారం చుట్టారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ప్రజాభిప్రయా సేకరణ చేపడుతున్న అధికారులు మొదటి దశలో ఫేసు వన్( ఏ) లో ఉన్న గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు పూర్తిస్థాయిలో నిర్వహించి, ఆర్ఎన్ఆర్ చెల్లించే కార్యక్రమాన్ని ఒక కొలిక్కి తీసుకొని రావటంతో పాటు జూన్ 6 నాటికీ, ఆయా గ్రామాల్లోని నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి గ్రామాలను తరలించడానికి సన్నాహాలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో అడుగు ముందుకు వేసి పోలవరం పరిహార కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం చింతూరు ఐటిడిఏ సమావేశ మందిరంలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్, మరియు ఎనిమిది మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,4 మండలాల తాసిల్దారులు ప్రజాభిప్రాయ శాఖలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు,పెస కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులతో అధికారులు చర్చించి ఆయా ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎక్కడ కోరుకుంటున్నారు, భూమికి భూమి అంశం, కాలనీకి వెళ్లిన తర్వాత జీవనోపాధి, వ్యవసాయ రాయితీలు, స్వయం ఉపాధి,18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు నైపుణ్య శిక్షణ, వంటి అంశాల గురించి గ్రామాల వారీగా చర్చించిన అధికారులు, ప్రతినిధులు ఒక అభిప్రాయానికి వచ్చారు. అలా ఫేస్ వన్ బి లో ఉన్న 32 గ్రామాల నిర్వాసితులతో అధికారులు ప్రత్యేక చర్చలు జరిపి ప్రజాప్రాయాన్ని ఒక కొలిక్కి తీసుకొచ్చారు. మిగిలిన గ్రామాలకు కూడా ఈ నెల 20 తర్వాత గ్రామ సభలు నిర్వహిస్తామని, అభ్యంతరాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని, ప్రతి నిర్వాసితుడి ఫిజికల్ ప్రూఫ్ కచ్చితంగా అందజేయాలని సూచించారు.ఆర్ అండ్ ఆర్ కు సంబంధించి ముంపు ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఆర్ అండ్ ఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులకు పీవో సూచనలు జారీ చేశారు.

# రుషికొండ బీచ్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలి...

## పర్యాటకులకు అన్ని రకాల సమాచారం తెలిపేలా ఇన్ఫర్మేషన్ సెంటర్ నెలకొల్పాలి

## బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా సాగర్ నగర్ బీచ్ ను కూడా అభివృద్ధి చేయాలి

## బీచ్ మ్యానేజ్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, ఏప్రిల్ 10 : ప్రభాతవార్త

రుషికొండ, సాగర్ నగర్ బీచ్ ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రుషికొండ బీచ్ లో మరిన్ని ఆధునిక వసతులు కల్పించాలని, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నెలకొల్పాలని సూచించారు. సందర్శకుల సౌకర్యాలు, ఇతర సమాచారాన్ని తెలిపే విధంగా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ నేపథ్యంలో గురువారం ఉదయం రుషికొండ బీచ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తు కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్లూఫ్లాగ్ బీచ్ లో పని చేస్తున్న సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సాగర్‌నగర్ బీచ్ ను కూడా బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. రుషికొండ బీచ్ లో మెరైన్ టవర్ పునరుద్ధరణ, మెట్ల నిర్మాణం, లైటింగ్ ఏర్పాటు, శౌచాలయాల నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, నీటి సరఫరా వ్యవస్థ వంటి పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### స్వచ్ఛత.. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

పరిశుభ్రత చర్యలను పక్కాగా చేపట్టాలని, చెత్తను వేరుచేసే విధానాన్ని ప్రోత్సహించడానికి, చెత్త బుట్టలపై ఎరుపు, ఆకుపచ్చ రంగుల స్టిక్కర్లను అతికించాలని, బీచ్ మెట్ల వెంబడి అందంగా కనిపించేలా తోట కుండీలు (పాట్స్) ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. సందర్శకుల నుంచి వచ్చే ఫిర్యాదులతో పాటు, వారి విలువైన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను స్వీకరించడానికి ప్రస్తుతం ఉన్న "కంప్లయింట్బాక్స్"ను "సలహాలు - అభిప్రాయాలు బాక్స్‌గా మార్చాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. మొక్కలను పరిరక్షించడానికి వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసేలా సూచిక బోర్డులను చెప్పారు. ఈత నిషేధిత ప్రాంతాలను స్పష్టంగా గుర్తించేలా సూచికలను ఏర్పాటు చేయలన్నారు. సందర్శకులు సేద తీరడానికి అనువుగా వెదురుతో చేసిన బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. రెండో లైఫ్‌గార్డ్ టవర్‌కు అవసరమైన పరికరాలను సమకూర్చాలని, లైఫ్‌గార్డ్‌లు బీచ్‌ను బాగా గమనించడానికి వీలుగా వారికి ఎత్తైన కుర్చీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. (గ్రే వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అన్ని అంశాలను, సంఘటనలను పొందుపరిచేలా ప్రత్యేక రిజిస్టర్‌ను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రాంతీయ సంచాలకులు, కార్యనిర్వహణ అధికారి జగదీశ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధాసాగర్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్, మత్స్య, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 13న శ్రీ భువనేశ్వరి దేవి అమ్మవారికి 'వేప పత్రితో' అదివాస మహోత్సవం

జగదాంబ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



శ్రీ భువనేశ్వరి దేవి అమ్మవారికి "వేప పత్రితో" అదివాస మహెూత్సవమును ఘనంగా సబ్బవరం చెల్లాయమ్మ తోటలో గల భువనేశ్వరి దేవి ఆరాధన పీఠంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్నట్టు ఓం భువనేశ్వరి సంస్థాన్ ట్రస్ట్ నిర్వాహకులు మురళి కృష్ణ తెలిపారు. శాఖంభరీ దేవి, జగదీశ్వరి, త్రిశక్తి స్వరూపిణికి భువనేశ్వరి దేవి ఆరాధన పీఠంలో అమ్మవారి శిలాప్రతిమకు 13న ఆదివారం ఉత్తరాయణంలో "వేప పత్రితో" ఆదివాస మహెూత్సవమును దివ్యజ్ఞులైన పండితులతో, దివ్య పంచామృతాలతో, పాలు, సుగంధిలతో శుద్ధిచేసి అలంకరణ చేసి, పూజలు నిర్వహిస్తారని, భక్తులంతా హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు మురళి కృష్ణ కోరారు.

# భవిత బాటకు భావం చెప్పేవి కలలే..

## ప్రభుత్వ పరముగా ప్రోత్సాహం - జిల్లా కళాకారులకు సత్కారం

దాబా గార్డెన్స్, ఏప్రిల్. 10 ప్రభాతవార్త





కళలు భాష్యం చెబుతాయని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు.గురువారం ఉదయం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభావంతుల ప్రోత్సాహ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో చోటు చేసుకుంటున్న అంశాలపై ప్రజల్లో అవగాహన కలిగించటంతో పాటు జన జాగృతికి కళలు ఎంతో తోడ్పడుతున్నాయన్నారు. విశాఖ జిల్లాలోని ప్రతిభావంతులైన ఎంతోమంది కళాకారులు ఉన్నారని ఎన్నో సందర్భాల్లో వుడా వి.ఎం.ఆర్.డి.ఏ వీరిని ప్రోత్సహించిందన్నారు ప్రభుత్వ పరముగా కళా కారులు కి తగిన సహకారం అందిస్తా మన్నారు... కళాకారుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీ ను బాబు మాట్లాడుతూ విశాఖలో ఉన్న ప్రతిభావంతులను జిల్లా యంత్రాంగం మరింతగా ప్రోత్సహించాల్సి ఉందన్నారు. గతంలో వలే స్థానిక ఉత్సవాల్లో ప్రాంతీయ కళా ప్రతిభకు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కళా కారులు కి, జర్నలిస్ట్ లకు ఎప్పుడు తన పరిధి మేరకు సహకారం అందిస్తా మన్నారు.. సంస్థ ప్రధాన సలహాదారులు, అంతర్జాతీయ స్థాయి కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ మాట్లాడుతూ గతంలో వుడా ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలకు ఒక కమిటీ ఉండేదని ఈ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభకు అవకాశాలు ఇచ్చేవారన్నారు. రాష్ట్రస్థాయి కళారత్న పురస్కారాలు వలె ప్రాంతీయ ప్రతిభను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం ప్రతిభా పురస్కారాలను అందించి ప్రోత్సహిస్తే మంచిదన్నారు. విశాఖ జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్యాలు జనార్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు యాద కుమార్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి, ప్రజాపిత బ్రహ్మకుమారీస్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి. కే. రామేశ్వరి, ఈ టీవీ పాడుతా తీయగా సంగీత కళాకారులు కీరవాణి ప్రసాద్, ధనుంజయ, తాళ్లపాక సందీప్, పక్కి అరుణ్ సాయి, కరెమ్ మమత తదితరులు పాల్గున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి గిరిజన జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఓలేసి ప్రసాద్, 35వ వార్డ్ శానిటర్ ఇన్స్పెక్టర్ సింగూరు సత్యనారాయణ లను ప్రణవ్ గోపాల్, గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు.

# వ్యాపార అవకాశాలకు పారిశ్రామిక , ఇంజనీరింగ్ ప్రదర్శన

విశాఖపట్నం ఏప్రిల్ 10. ప్రభాతవార్త



దేశంలోని ప్రముఖ పారిశ్రామిక ప్రదర్శనల సంస్థ ఇండోర్ ఇన్ఫో లైన్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే గాదిరాజు ప్యాలస్ లో ఇండస్ట్రియల్ , ఇంజనీరింగ్ ఎక్స్ పో ప్రారంభించారు. ఈ పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ఏప్రిల్ 11, 12 %ఽ% 13 తేదీలలో మూడు రోజులుపాటు పారిశ్రామిక మరియు ఇంజనీరింగ్ సంబంధిత నూతన ఆవిష్కరణలతో కూడిన ఉత్పత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఇండోర్ ఇన్ఫో లైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత దశాబ్ద కాలంగా పారిశ్రామిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నాది.ఈ ప్రదర్శనకు , ఆం.ప్ర. ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రీస్ అసోసియేషన్ మరియు ఫెడరేషన్ ఆఫ్ ఏ పి స్మాల్ అండ్ మీడియం ఇండస్ట్రీస్ అసోసియేషన్స్ ఇతర అసోసియేషన్‌లు మద్దతు అందిస్తూన్నాయి. ఈ ప్రదర్శన వలన విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల రంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ ప్రదర్శన సందర్శనకు దేశం నలుమూలల నుండి సుమారు 10,000 మందికి పైగా సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ ప్రదర్శన ఎం ఎస్ ఎం ఈ రంగ విస్తరణకు దోహదపడటమే కాక, సందర్శించే ప్రతి ఒక్కరికి వ్యాపార అవకాశం కల్పించే అవకాశం ఉంది. ఈ పారిశ్రామిక ప్రదర్శనలో 5000 యూనిట్ల వివిధ పారిశ్రామిక ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు, ఈ ఉత్పత్తుల స్థూల విలువ రూ. 25 కోట్లు పైగా ఉంటుంది. ఈ ప్రదర్శనలో పాల్గొన్న అన్ని బ్రాండ్‌ల ద్వారా వచ్చే ఏడాది కాలంలో రూ.50 కోట్ల విలువైన అమ్మకాలను నమోదు చేస్తామని విశ్వసిస్తున్నామని నిర్వాహకులు చెపుతున్నారు . ఈ ప్రదర్శనను సందర్శించి, త్వరలో రాయపూర్, నాగపూర్ , హైదరాబాద్ ముంబైలలో జరగబోయే పారిశ్రామిక ప్రదర్శనలలో పాల్గొని తమ ఉత్పత్తులను బ్రాండ్ ప్రచారాన్ని ప్రోత్సహించాలని కోరుతున్నారు.ప్రదర్శన సమయం ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7 గంటలు వరకు ఉంటుంది. అందరికి ప్రవేశం ఉచితం.

# సెల్ ఫోన్ ప్రభావిత కళ్ళ జబ్బులకు సత్వర వైద్యం అందించండి

జగదాంబ ఏప్రిల్ 10 ప్రభాతవార్త



సెల్ ఫోన్ ప్రభావంతో నెలకొనే వివిధ కళ్ల జబ్బులకు గురయ్యే పిల్లలకు ప్రభుత్వ ప్రాంతీయ కళ్ళ ఆసుపత్రి వైద్యులు సత్వర వైద్యం అందేలా చర్యలను ముమ్మరం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. గురువారం సీతమ్మపేటలో గల రెడ్నం సూర్య ప్రసాదరావు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.మీనాక్షి, ఇన్చార్జి ఆర్ఎంఓ వాసుపల్లి శ్రీలక్ష్మి ల నేతృత్వాన సందర్శించారు,ఈ ఏడాది జనవరిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో ఏర్పాటైన పిల్లల ప్రత్యేక ఓ.పి.చీటీల కేంద్రాన్ని,వైద్యుల తనిఖీ గదిని, పిల్లల శస్త్ర చికిత్సల వార్డులను పరిశీలించారు,ప్రధానంగా పిల్లల కంటి వ్యాధులు ఏ రూపంలో వస్తున్నాయి,సెల్ ఫోన్ ప్రభావం ఎంత వరకు ఉందో వివరాలు రాబట్టారు. అనంతరం ప్రత్యేక వార్డు,బెడ్లు ఏర్పాటు చేయడం వల్ల చక్కని ఫలితాలు అందుతుండటం బాలల హక్కుల పరిరక్షణ విజయంగా భావిస్తున్నామని చెప్పారు. కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.మీనాక్షి మాట్లాడుతూ ఇటీవల కాలంలో తమ ఆసుపత్రిలో వివిధ బాలల హక్కులు,వారి సంక్షేమానికి పూర్తి మద్దతునిచ్చేల చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి వైద్యులు,పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రీసర్వే ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోంది..

## ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పంపాన కనక బాబు.

విశాఖపట్నం ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ విశాఖ జిల్లా కార్యాలయంలో ఘనంగా జాతీయ సర్వే దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా విశాఖ జిల్లాలో వ్యాప్తంగా ఉన్న మండల సర్వేయర్లకు గ్రామ సర్వే అధికారులుకు దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సర్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పంపాన కనక బాబు రాష్ట్ర ప్రజలకు, సర్వేయర్లకు మరియు సర్వే ఎంప్లాయిస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో రీ సర్వే ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోందని అన్నారు. ఈ సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఇంకా పొలం గట్లపై తిరుగుతూ ఉద్యోగులు సర్వే చేస్తున్నారని పేర్కొన్నారు... కూటమి ప్రభుత్వం సరిగ్గా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు బీమిలి మండల్ సర్వేయర్స్ - పైడిరాజు, కృష్ణ రావు, రమేష్.పద్మనాభం మండల్ సర్వేయర్స్ హరీష్, లీల, వెంకటేశ్వశ్వరావు, సూర్య భగవాన్, శివాజీ, రామకృష్ణ.పెందుర్తి మండల్ సర్వేయర్స్ రాజగోపాల్, రమేష్, శ్యాం సుందర్, రామచంద్రమూర్తి.డిప్యూటీ ఇన్స్పెక్టరు అఫ్ సర్వేయర్స్ లక్ష్మణరావు, చంద్రశేఖర్, సూర్యభాగభాన్, పంపన కనక బాబు.అసిస్టెంట్ డైరెక్టర్ విజయ కుమార్ గారు, సూర్యారావు తదితరులు ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్ గతములో మరియు ఇప్పుడు పని చేస్తున్నవారు అభినందనలు తెలుపుకుంటూ ఘనంగా వేడుకలు నిర్వహించారు.

# నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

ఆనందపురం 11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పెద్దిపాలెం ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆపరేషన్ జోన్ -3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు చందక, పొడుగుపాలెం, వెంకటాపురం, జగన్నాధ పురం, గొట్టిపల్లి, కుసులువాడ తదితర ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.





## సత్తా ఉన్న నాయకులతోనే అభివృద్ధి సాధ్యం

6 లో



వివరాలు 6లో..

సాంప్రదాయ విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించాలి జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

26

వార్త

శుక్రవారం 11 ఏప్రిల్ 2025




### ప్రజా సమస్యల పరిష్కారమే

# కూటమి ప్రభుత్వం ఏకైక కర్తవ్యం

- హోంమంత్రి అనిత
- ప్రజాదర్బార్‌కు విశేష స్పందన.!
- ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కార్యాలయ తలుపులు తెరిచే ఉంటాయి..
- ప్రతి సమస్యనూ పరిష్కారిస్తా:
- అర్జీదారులకు హోంమంత్రి హామీ.!

నక్కపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 10:-

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం గా ముందడుగులు వేస్తున్నామని హెూంమంత్రి వంగలపూడి అనిత ప్రజాదర్బార్ కు హాజరైన అర్జీదారులకు తెలిపారు. హెూం మంత్రి అనిత క్యాంప్ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



అర్జీదారుల సమస్యలు అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. నేరుగా కలిసి, ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, వారి గోడు వింటూ, వినతులు స్వీకరించారు. హెూంశాఖకు సంబంధించిన సమస్యలపై అప్పటికప్పుడు సంబంధిత శాఖ అధికారులను పరిష్కారం దిశగా ఆదేశించారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా వింటూ పరిష్కారం చేస్తానని హెూంమంత్రి హామీ ఇచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల కోసం తన కార్యాలయం ద్వారాలు తెరిచే ఉంటాయని ఎప్పుడైనా కలిసి సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని ఆమె ప్రజలకు వెల్లడించారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సమస్యల్లో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తూ..వారి



తరువాయి 6లో..

### నర్సీపట్నం ట్యాంక్‌బండ్‌ను

# పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం

### చింతకాయల విజయ్



విశాఖపట్నం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ట్యాంక్ బండ్ పనులు పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం చేయనున్నట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి అని చెప్పారు. ఈ నేపథ్యంలో 6, 7, 9వ వార్డుల్లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబంధించిన 7 పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి తో పాటు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ వరుసగా నాలుగో రోజు కూడా పాల్గొన్నారు.



ప్రతి వార్డులో స్థానిక మహిళలు హారతులతో స్వాగతం పలకడం విశేషంగా నిలిచింది అన్నారు. వార్డు వాసులు పెద్దఎత్తున హాజరై అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు శంకుస్థాపన అనంతరం చింతకాయల విజయ్ మాట్లాడుతూ, ఏడవ వార్డు తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని పేర్కొన్నారు.
మూడు వార్డుల కలిపి సుమారు రూ.54 లక్షల విలువైన పనులకు నిధులు కేటాయించామని,

తరువాయి 6లో..

### ఏప్రిల్ 30న జరగనున్న చందనోత్సవాన్ని

# ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

### ఎవరికీ ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయండి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఏప్రిల్ 10: ప్రభాతవార్త

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం ఈ నెల 30వ తేదీన జరగనుందని, ఈ యాత్రను సజావుగా, శోభాయమానంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయాలని టిక్కెట్ల విక్రయం నుండి వాహనాల నిర్వహణ వరకు ప్రతీ అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి అని పేర్కొన్నారు. ఏప్రిల్ 29 సాయంత్రం 6 గంటల నుంచి సాధారణ దర్శనాలు నిలిపివేత చేయనున్నారని, రూ.1000, రూ.300 ధరల టిక్కెట్ల విక్రయాన్ని అనుకూల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు పాసుల జారీ చేయాలని, కొండపైకి, దిగువన భక్తుల రవాణా కోసం

తరువాయి 6లో..



### విశాఖలో

# మరో ప్రేమోన్మాది

### ప్రేమ విషయంలో ప్రియురాలి తల్లిపై కత్తి దూసిన 18 ఏళ్ల యువకుడు

### హత్యాయత్నం కేసులో ఆర్మీ అధికారి కుమారుడి అరెస్టు

### ఫోర్త్‌టౌన్ పీఎస్ పరిధిలో ఘటన

విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రేమించి పెళ్లికి నిరాకరించిందని యువతి దీపిక, ఆమె తల్లిపై ప్రేమోన్మాది కత్తితో ఇటీవల దాడి చేసిన ఘటన మరువక ముందే, అలాంటి ఘటన మరొకటి నగరంలో చోటు చేసు కోవడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే ఫోర్ట్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. తమ పెళ్లికి అడ్డోస్తుందనే ఆగ్రహంతో ప్రియురాలి తల్లిపై ఓ ఆర్మీ అధికారి కుమారుడు కత్తి దూశారు. సకాలంలో అంతా అప్రమత్తం కావడంతో పెనుగండమే తప్పింది యువకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



వివరాలి ఉన్నాయి. గాజువాకకు చెందిన గరా కమలాకర్ (18) అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన బాలిక (17) మధ్య ఎప్పటి నుంచో ప్రేమ వ్యవహారం నడుస్తోంది పాఠశాలలు వేరు కావడంతో యువకుడు గాజువాకకు వెళ్లిపోవాల్సి వచ్చింది. వీరిద్దరూ ఇంటర్‌లోకి రావడంతో పెళ్లి చేసుకుందామనుకున్నారు. అమ్మాయికి ఇంకా మైనార్టి తీరలేదు అబ్బాయికి ఇటీవలే 18ఏళ్లు నిండాయి. ఈక్రమంలో బాలికకు మరో సంబంధం చూస్తున్నారని యువకుడు తెలుకున్నాడు. దీంతో బుధవారం రాత్రి 10.30గంటల సమయంలో అక్కయ్యపాలెం లో ఉంటున్న బాలిక ఇంటికొచ్చాడు. బాలిక తమ్ముడు అడ్డుకుంటున్నా చొచ్చుకుంటూ ఇంట్లోకి వెళ్లి బాలిక తల్లి ఉన్న గదిలోకి

తరువాయి 6లో..

### ఇసుకకొండకు

# చైత్రపౌర్ణమి శోభ

విశాఖపట్నం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



.ఇసుకకొండపై వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంకు చైత్ర పౌర్ణమి శోభ సంతరించుకుంది.. శనివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారి ఆలయము తెల్లవారుజామున 2:30 గంటలకు నుండే శ్రీ స్వామి వారి ఆరాదనాది కార్యక్రమాలు ముగించిన తరువాత ఉదయం 4 గంటలకు ద్వజస్తంభంకు పూజలు జరిపిస్తారు. అనంతరం ఉదయం 4:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయంత్రం 4:30 నుండి రాత్రి 10:30గంటల వరకు భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం భక్తులకు కల్పించనున్నారు. 1116రూపాయలు చెల్లించే భక్తులకు శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రత్యేక వ్రతములు ఉదయం 7గంటలకు మొదలవుతాయి. ఉదయం 8:30 గంటలకు 516రూపాయలు చెల్లించే వారికి, ఉదయం 10:30గంటలకు 1116రూపాయలు చెల్లించే వారి కోసం వ్రతాలు చేస్తారు- కేజీహెచ్ వైపు నుండి ఆలయమునకు వచ్చు వాహన మార్గం మూసివేయబడినందున పూర్ణ మార్కెట్ దయరాం స్వీట్స్ షాపు వద్ద నూతనంగా నిర్మించినటువంటి ఘాట్ రోడ్ నుండి మాత్రమే శ్రీ స్వామివారి ఆలయమునకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి. రాజగోపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు పి. నరశింహమూర్తి ఆచార్యులు పేర్కొన్నారు.

### జీవీఎంసీ జనసేన పార్టీ కార్పొరేటర్లతో సమావేశమైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త





జనసేన కార్యాలయం లో విశాఖ జిల్లా అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ సూచనలు మేరకు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి అధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ డిప్యూటీ మేయర్ అవిశ్వాసం పై 11 మంది కార్పొరేటర్లు తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ జనసేన కార్పొరేటర్లు ఏకాభిప్రాయం తో అవిశ్వాసంకి సపోర్ట్ చేయాలి అని తగు సూచనలు ఇచ్చారు . పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాటే అందరికి

తరువాయి 6లో..

### రుషికొండ బీచ్‌ను

# మరింత సుందరంగా తీర్చిదిద్దాలి

- పర్యాటకులకు అన్ని రకాల సమాచారం తెలిపేలా ఇన్ఫర్మేషన్ సెంటర్ నెలకొల్పాలి
- బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా సాగర్ నగర్ బీచ్ ను కూడా అభివృద్ధి చేయాలి
- బీచ్ మ్యానేజ్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, ఏప్రిల్ 10 : ప్రభాతవార్త

రుషికొండ, సాగర్ నగర్ బీచ్ ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రుషికొండ బీచ్ లో మరిన్ని ఆధునిక వసతులు కల్పించాలని, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నెలకొల్పాలని సూచించారు. సందర్శకుల సౌకర్యాలు, ఇతర సమాచారాన్ని తెలిపే విధంగా ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ



నేపథ్యంలో గురువారం ఉదయం రుషికొండ బీచ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తు కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్లూఫ్లాగ్ బీచ్ లో పని చేస్తున్న సిబ్బందికి ప్రత్యేక

తరువాయి 6లో..

### ఉపసంహరించుకున్న

# విమానాలను పునరుద్ధరించాలి




విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఎయిర్ ఆసియా విమానాలు కొన్ని ఉపసంహరించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరమ్ అండ్ టిటిఎఎ అధ్యక్షులు కె.విజయ్‌మెహన్ తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర విమానాశాఖామంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టి సాదించి ఈ విమానాలను పునరుద్ధరించేందుకు కృషి చేయాలనా ఆయన కోరారు. వారం నుండి కౌలాలంపూర్ , బ్యాంకాక్ నుండి విశాఖపట్నంకు ఎయిర్ అసియా తన విమానాలను ఉపసంహరించుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు ఆయన ఆరోపించారు. సివిల్ ఏసియన్ శాఖ మంత్రి కె.రామ్‌మెఆహన్‌నాయుడు కార్యాలయానికి తెలియచస్తున్నామని ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరమ్ అండ్ టిటిఎఎ అధ్యక్షులు కె.విజయ్‌మెహన్ తెలిపారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ కూడా విశాఖపట్నం నుండి విజయవాడకు ఉదయం విమానాలను ఉపసంహరించుకుందని, ఉదయం విజయవాడకు ప్రయాణించడం ప్రజలకు చాలా కష్టమవుతందని తెలియచేస్తున్నామన్నారు. ముఖ్యంగా మంగళవారం మాకు వందే భారత్ కూడా విజయవాడకు లేదని ఆయన తెలిపారు



# చింతూరు ఐటీడీఏలో చారిత్రక ఘట్టం

### ఒకేరోజు 32 ముంపు గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ

### తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు పెస కమిటీ సభ్యులు

6 లో..

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సిటీ పోలీస్ కమీషనర్ శంఖబ్రత భాగ్చీ







**భీమునిపట్నం, ఏప్రిల్ 10 ప్రభాత వార్త :**

భీమునిపట్నం మండలం దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కాలేజీలో "నవ సమాజ నిర్మాణం" అనే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చీ అధ్యక్షతన జరిగిన ఈఅవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నారనీ, ఆ సైబర్ నేరాలు పట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువత ఎక్కువగా చదువుకుని కావలసిన ఉద్యోగం రాకపోతే సైబర్ నేరాలు కు పాల్పడుతారనీ, మొబైల్ ఫోన్ ద్వారా మన భారతదేశంలో ప్రతీ రోజు 1.2 లక్షల కోట్లకు పైగా నష్టపోయారనీ అన్నారు. అంతేకాకుండా మాదకద్రవ్యాలు సేవించడం వలన ఎంతోమంది కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయనీ, మాదక ద్రవాలు వలన చాలా చెడు ప్రభావం ఉంటుందని, అంతేకాకుండా హెల్త్ పరంగా అనేక సమస్యలు ఎదురవుతాయనీ, ఈక్రమంలో అనేక సమస్యలు, మానవ నాడీ వ్యవస్థ, ఒత్తిడి, భయం, ఆందోళణ లు ఉద్యోగం పై ప్రభావం చూపుతుందనీ చెప్పారు. ఇటీవల యువత ఎక్కువగా ఒత్తిడికి లోనయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనీ, ప్రేమ విఫలం అయిందనీ కొందరు, మార్కులు ఎక్కువగా రావడం లేదనీ కొందరు , తల్లితండ్రులు మందలించారనీ కొందరు , అప్ప తీర్చలేకపోతున్నందుకు, ఆన్లైన్ బెట్టింగ్ తదితర కారణాలవలన మరికొందరు జీవితం నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. మానవ జీవితం చాలా విలువైనదనీ, పోతే తిరిగి రాదనీ, ప్రతీ వ్యక్తి జీవితంలో ఎన్నో ఇబ్బందులకు గురవుతారనీ, ప్రతిమనిషి జీవితంలో కష్టాలు సుఖాలు ఉంటాయనీ, ఆత్మహత్య సరైనది కాదనీ సూచిస్తూ, ఎవరికైనా ఇబ్బందులు ఉంటే మాకు తెలియపరచాలనీ పోలీస్ కమీషనర్ పర్సనల్ నెంబర్ 7995095799 కి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు గానీ తెలియపరచాలనీ చెప్పారు. మాదక ద్రవ్యాలు నివారణ కోసం కలిసి కట్టుగా అందరం పని చేద్దామని, సైబర్ క్రైం హ్యాకింగ్, సైబర్ నేరాలు, మెసేజ్ లు అనేకం వస్తుంటాయనీ, ఫిషింగ్, విషింగ్, రాన్సమ్వేర్, డీప్ వెబ్ డార్క్ వెబ్, సిమ్ స్కామ్, సోషల్మీడియా ఫ్రాడ్, ఎటిఎం ఫ్రాడ్ ఇలా అనేక పేర్లతో సైబర్ మోసాలు జరుగుతున్నాయనీ ఆయన చెప్పారు. సైబర్ క్రైం అరికట్టా లంటే అనుమానంవచ్చిన నెంబర్ ను లిఫ్ట్ చేయకుండా పోలీసులుకు తెలియపరచి తద్వారా వాస్తవం తెలుసుకొని అప్పుడు లిఫ్ట్ చేయాలని ఆయన కోరారు. తెలియని నెంబర్ పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేస్తూ ఈగల్ టీం బ్రోచర్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిపి. అప్పలరాజు, విశాఖ డిప్యూటీ కమీషనర్ అజిత, భీమునిపట్నం సి.ఐ తిరుమలరావు ఎస్ఐ హరీష్ మరియు పోలీస్ సిబ్బంది, రఘు ఇంజనీరింగ్ కాలేజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర మఠంలో వివిధ కోర్సులకు 12, 13, 21 తేదీలలో దరఖాస్తులకు ఆహ్వానం



**జగదాంబ ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

శంకర మఠంలో కంచిలోని శ్రీ చంద్రశేఖర్ సరస్వతి విశ్వ మహా విద్యాలయం లో గల పలు పాఠశాలల్లో 2025-26 సంవత్సరానికి పలు కోర్సుల్లో విద్యార్థుల నుంచి దరఖాస్తులను 12, 13, 21 తేదీలలో స్వీకరించనున్నట్టు ద్వారకా నగర్ శంకర మఠం అధ్యక్షులు డాక్టర్ టి.రవి రాజు తెలిపారు. గురువారం ద్వారకా నగర్ శంకర మఠంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల, ఇంటిగ్రేటెడ్ తదితర పాఠశాలల్లో స్పాట్ అడ్మిషన్ ల కొరకు కులామతాలకు అతీతంగా స్పాట్ అడ్మిషన్ లను ఇదే ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులకు అవకాశం లభిస్తుందని డాక్టర్ రవి రాజు తెలిపారు. చాలా తక్కువ ఫీజులతో విద్య, వసతి, రవాణా సౌకర్యాలు లభిస్థాయన్నారు. కోర్సుల ప్రవేశానికి ఎటువంటి డొనేషన్లు, కేపిటెషన్ ఫీజులు ఉండవని శంకర మఠం అధ్యక్షులు రవి రాజు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సాధ్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రవి రాజు తెలిపారు

# చిప్పాడ విలేజ్ హెల్త్ క్లినిక్‌కు దివిస్ చేయూత...





**భీమునిపట్నం మండలం ఏప్రిల్ 10 ప్రభాత వార్త :**

చిప్పాడ దివిస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో గురువారం చిప్పాడ పంచాయతీలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ కు 90 వేల రూపాయల విలువగల ఫర్నిచర్, ఔషధాలు భద్రపరిచే బీరువా, ఐరన్ సేఫ్ , పేషంట్ బెడ్స్, రోగులు కూర్చునేందుకు మూడు సీట్లు కుర్చీలు, సేఫ్టీ గ్రిల్స్ మరియు 2,30,000/- రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం మొదలైన సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా సి ఎస్ఆర్ మేనేజర్ డి. సురేష్ కుమార్ మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లినిక్ కు వచ్చే పేషెంట్స్ కు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతోనే ఈ మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందనీఆయన అన్నారు. అనంతరం ఆర్.తాళ్ళవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.మల్లికార్జున్, డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ దివిస్ సంస్థ అందించిన ఈ సౌకర్యాలు గ్రామ ప్రజలకి మరియు రోగులకు ఎంతో ఉపయోగపడతాయనీ, విలేజ్ హెల్త్ క్లినిక్ దగ్గరికి అంబులెన్స్ రావడానికి సిసి రోడ్డుకూడా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పాడ సర్పంచ్ వెంపాడ.రమావతి, ఎంపీటీసీ శివాజీ, మాజీ జడ్పిటిసి సభ్యులు సరగడ. అప్పారావు , వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు మరియు సిఎస్ఆర్ ప్రతినిధులు ఏ.శ్రీనివాస్, కే.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ ఆర్థిక రుణాలు యాక్షన్ ప్లాన్ విడుదల...

## నేటి నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులకు ఆహ్వానం
## ఆఖరు తేదీ ఈ నెల 20వరకే
## ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య

**విశాఖపట్నం ప్రభాతవార్త**

ఎస్సీ మాల కార్పొరేషన్ సంస్థ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ రుణాలను మాల లబ్ధిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య కోరారు. గురువారం ప్రగతి భవన్ ఎస్సీ మాల కార్పొరేషన్ సంస్థ కార్యాలయ ఆవరణలో విలేకరుల తో మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల వివరాలను వివరించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ ఎస్సీమాల కార్పొరేషన్ కి నూతన కల వచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం దళితుల ను ఆర్థికంగా అణగా తొక్కేసిందని అన్నారు. అంతే కాకుండా దళితుల ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసి ందని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రావడం దళితుల జీవితాల్లో వెలుగు నింపుతోందని పేర్కొన్నారు. అలాగే ఎస్సి కార్పొరేషన్ పూర్వ వైభవం సంతరించుకుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్టంలో దళితుల ఆర్థికభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాలకు పెద్ద పీట వేస్తోందన్నారు.ఈ నేపథ్యంలో లోనే రాష్ట్రంలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా దళితులు స్వయం ఉపాధి పొందడానికి, యువతను పారిశ్రామికవేత్తలగా తీర్చి దిద్దడానికి ప్రభుత్వం ద్వారా రాయితీ రుణాలు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టిందన్నారు. దింతోరాష్ట్ర వ్యాప్తం గా 20వేల యూనిట్లు మంజూరు చేస్తూ.. రూ 340కోట్లు నిధులను విడుదల చేసిందన్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

**నేటి నుంచి ఈనెల 20 వరకు లోన్స్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్..**

2025 - 26 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలు యూనిట్ల ప్రాతిపదికన ఆర్థిక చేయూత రుణాలు అందించ డానికి ప్రభుత్వం మార్గదర్శ కాలు విడుదల చేసింది. దీని ప్రకారం ఏప్రిల్ 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్ ప్రారంభం అవుతాయి. ఇందులో మెడికల్ షాపు, మెడికల్ ల్యాబ్, ఎలెక్ట్రిక్ బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్, ఎలెక్ట్రిక్ ఆటో, పాసింజర్ కార్ (4 వీలర్), గూడ్స్ ట్రక్ ఫోటో స్టూడియో, సెల్ ఫోన్ రిపేరు, డ్రోన్, ఫ్లవర్ డెకరేషన్ వంటి తదితర యూనిట్ల ద్వారా అవకాశం కల్పించనున్నట్లు వారు తెలిపారు.

# నర్సింగ్ కాలేజ్‌లో నర్సింగ్ విద్యార్థినీలతో కలిసి 'శక్తీ యాప్'పై అవగాహన కార్యక్రమం



**పెందుర్తి, ప్రభాతవార్త**

పెందుర్తి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ చినముషిడివాడలోని అమృత నర్సింగ్ కాలేజ్ వద్ద, అక్కడ అభ్యసిస్తున్న 150 మంది నర్సింగ్ విద్యార్థినీలతో కలిసి శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా, సీఐ మాట్లాడుతూ "శక్తి యాప్" మహిళల భద్రతకు ప్రభుత్వము వారీగా రూపొందించబడిన అత్యవసర సహాయక యాప్ అని తెలియజేశారు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీస్ సహాయాన్ని పొంద వచ్చని వివరించారు ఈ యాప్ ద్వారా జీపీఎస్ ఆధారంగా స్థానిక పోలీస్ పెట్రోలింగ్ టీం తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని సహాయం అందిస్తుంది వేధింపులు,అనుమానాస్పద పరిస్థితులు,ఒంటరిగా ప్రయా ణించే సమయంలో భయాందోళన కలిగినపుడు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియ జేశారు అలాగే,వాల్యూమ్ బటన్‌ను వరుసగా మూడుసార్లు నొక్కడం ద్వారా కూడా %ూఉూ% అలర్ట్ పంపవచ్చు అని విద్యార్థిను లకు వివరించారు ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది కాలేజ్ ఫ్యాకల్టీ మెంబర్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు చివరగా ప్రతి యువతి తప్ప కుండా శక్తి యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకొని భద్రత పరంగా అప్రమత్తంగా ఉండాలనే విజ్ఞప్తి చేశారు.

## ఆసుపత్రి 4వ అంతస్తు నుండి దూకి

# కోరాడ నాగభూషణ్ ఆత్మహత్య

**ఆరిలోవ , ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న పినాకిల్ హాస్పిటల్ లో గురువారం ఉదయం కోరాడ నాగభూషణ్ అనే వ్యక్తి ఆసుపత్రి నాలుగవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం... ఆనందపురం వేముల వలసకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, అగ్రికల్చర్ మాజీ మార్కెటింగ్ చైర్మన్ కోరాడ నాగభూషణ్ ఈనెల 8వ తేదీన ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న పినాకిల్ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఎడ్మిట్ అయ్యారు. రెండు నెలల క్రితం తన తల్లి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అయితే తన తల్లి లేకపోవడంతో పాటు గతంలో పార్టీ నుండి సస్పెండ్ కు గురవడంతో మనస్థాపం చెంది గురువారం ఉదయం తనతో పాటు ఉంటున్న కోనారి అప్పన్నకు కాఫీ తెమ్మని చెప్పి ఎవరూ లేని సమయంలో సుమారుగా 7:30 గంటలకు తన ఉంటున్న గది కిటికీ తెరచి నాలుగో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యం , ఆసుపత్రిలో ఉంటున్న రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నాగభూషణ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం విచార నిమిత్తం ఆసుపత్రి యాజమాన్యం, రోగుల నుండి వివరాలు సేకరించారు. ఈ కేసు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోరాడ'కు గంటా నివాళులు



**ఆనందపురం ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**

భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కోరాడ నాగభూషణ రావు మృతికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆనందపురం మండలం వేములవలసలో గురువారం నాగభూషణరావు పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల్లో టీడీపీ బలోపేతానికి నాగభూషణం రావు ఎంతో కష్టపడ్డారని, ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని కొనియాడారు. కాగా నాగభూషణ రావు మొదట్లో కాంగ్రెస్ పార్టీలో ఉండి కీలక నేతగా ఎదిగారు. అనంతరం టీడీపీలో చేరి భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ గా, వేములవలస సర్పంచ్ గా, ఆనందపురం మండల టీడీపీ అధ్యక్షుడు గా పని చేశారు. అతని భార్య కోరాడ అరుణ జ్యోతి కూడా వేములవలస సర్పంచ్ గా పనిచేశారు. ఆయన ఏకైక కుమారుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రస్తుతం వేములవలస పంచాయితి ఉప సర్పంచ్ గా ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా

# లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ సర్వం సిద్ధం

### చదరం తులసీరామ్



**గాజువాక,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకి ముగ్గురు ఇంచార్జ్ లు ముగ్గురు కోఆర్డినేటర్లతో లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లడానికి సర్వం సిద్ధం చేశారని రాష్ట్ర లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు చదరం తులసీరామ్ తెలిపారు. జిల్లాల వారిగా ఆక్టివ్ టీం నీ ఏర్పాటు చేశామని, జిల్లాలో సమస్యలను లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ టీం ద్వారా మరింత గా లోకేష్ గారికి చేరువ అయ్యేలాగా టీం పని చేస్తుందని అన్నారు.అలాగే మే నెల మొదటి వారంలో లోకేష్ గారి చేతుల మీదుగా ప్రారంభించడానికి తేదీ ఖరారు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ఎండాడ, గొల్లలపాలెం పాఠశాలలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. రెండు పాఠశాలల్లోనూ ప్రాథమిక పాఠశాలల్లోనూ ప్రాథమిక పాఠశాల అడ్మిషన్ల తీసుకోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆయెఆమయం నెలకొంటుందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గొల్లలపాలెం పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్నం భోజన నాణ్యతను పరిశీలించారు. గొల్లలపాలెం పాఠశాల భవనం ముందు శిధిలావస్థలో ఉన్న తుఫాను షెల్టర్ ను తొలగించారు. అనంతరం రైతు బజార్ స్థల పరిశీలన చేశారు. ఎండాడలో రైతు బజార్ ఏర్పటుకు అనువుగా ఉన్న ప్రాంతాలను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. సుభాష్ నగర్‌లోని ఖాళీ స్థలంతో పాటు పార్కు స్థలాన్ని కూడా చూశారు. ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో కోరుతున్న రైతుబజార్ ఏర్పాటుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రయత్నాలు వేగవంతం చేశారు. స్థలం ఎంపిక పూర్తయిన తర్వాత సాధ్యమైనంత త్వరగా రైతుబజార్ అందుబాటులోకి తీసుకువస్తానని గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఈనేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణపై అగ్రహం వహించారు. ఎండాడ రాజీవ్ నగర్‌లో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రెయిన్లలో నిలిచిపోయిన మురుగు గురించి ఫిర్యాదు చేసినా మహిళలు చెప్పగా సంబంధిత సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. మురుగు ఎలా నిలిచిపోయిందే చూడకుండా కళ్లు మూసుకుపోయాయా అని తీవ్ర స్వరంతో శానిటరీ ఉద్యోగిని మందలించారు. అనంతరం తాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నీటి ఎద్దడి మరీ ఎక్కువగా ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు చెట్టిపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్ సారిపల్లి శ్రీను, లొడగల రామ్మోహన్, మంగాదేవి, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## ఓపీ సేవలపై, సిబ్బంది సహకారంపై ఆరా... రోగులతో మాటామంతీ



**విశాఖపట్టణం, ఏప్రిల్ 09 :ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కింగ్ జార్జి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఉదయం తన కార్యాలయానికి వచ్చే క్రమంలో ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఓపీ కౌంటర్ల ద్వారా అందుతున్న సేవలను పరిశీలించారు. హెల్ప్ డెస్కు పనితీరు, కౌంటర్ల వద్ద సదుపాయాల స్థితిగతులను గమనించారు. అభ యాప్ ద్వారా ఓపీ టికెట్ తీసుకునే విధానం, రోగులకు వైద్యులు, సిబ్బంది నుంచి అందుతున్న సహకారంపై ఆరా తీశారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన పలువురు రోగులతో కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఓపీ తీసుకునేందుకు ఎంత సేపు నిరీక్షిస్తున్నారు.. హెల్ప్ డెస్కులో ఉన్నవారు పూర్తి సహకారం అందిస్తున్నారా లేదా అనే అంశాలపై రోగులతో మాట్లాడారు. సిబ్బంది వ్యవహార శైలి, సదుపాయాలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో ఆయన వెంట కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఆర్.ఎం.వో. డా. మెహర్ కుమార్ ఉన్నారు. రోగులకు అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ కు వివరించారు.

# పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు జగన్‌పై కేసు నమోదు కోరిన 'తెలుగు శక్తి'

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయనను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 'తెలుగు శక్తి' డిమాండ్ చేసింది. ఈ మేరకు గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, కేసు నమోదు చేయాలని కోరుతూ ఇచ్చిన కంప్లైంట్‌ను పోలీసులు స్వీకరించగా, రసీదు నంబరు 417/2025 జారీ చేశారు. 'బట్టలూ ఊడదీసి కొడతాం' వ్యాఖ్యలపై ఆగ్రహం సత్య సాయి జిల్లా రాప్తాడులో మంగళవారం పర్యటించిన జగన్, తన ప్రసంగంలో పోలీసులను ఉద్దేశించి "బట్టలూ ఊడదీసి కొడతాం" అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా విమర్శకు గురయ్యాయి. ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి చేటు చేసేదిగా, పోలీసులపై ప్రజల్లో చులకన భావం ఏర్పడేలా చేస్తుందని 'తెలుగు శక్తి' ఆరోపించింది. ఈ ఘటనపై స్పందించిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ఇలాంటి అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించకూడదు. హోంమంత్రి వంగలపూడి అనిత గారు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి," అని అన్నారు.



## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

సబ్బవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పాత సబ్బవరం గ్రామానికి చెందిన ఎండారి అర్జున్ 42సం.లు అనుమాన పద స్థితిలో మృతి చెందినట్లు సిఐపి రమణ తెలిపారు. వివరాల్లోకెళ్తే పాత సబ్బవరం గ్రామానికి చెందిన ఎండారి అర్జున్ 42సం.లు గోరిల్లు వానిపాలెం గ్రామంలో గత పదిహేళ్లుగా అదే గ్రామంలో కళాసి పనిగా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తాను ఏడవ తేదీన మద్యం సేవించి అనంతరం అలీమా టెస్ట్ అనే విషపు పదార్థాన్ని స్వీకరించాడని అది గమనించిన కుటుంబ సభ్యులు కేజీకి తరలించిగా తొమ్మిదవ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయంలో మృతి చెందినట్లు తన భార్య రాము ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొందని, ఇతనికి కుమారుడు వంశీ 17సం.లు, కుమార్తె మేఘన 16సం.లు ఉన్నారని భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పీ.రమణ తెలిపారు.

## శ్రీముత్యమాంబ అమ్మవారిని దర్శించుకున్న పంచకర్ల బండారు

సబ్బవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



సబ్బవరం మేజర్ పంచాయతీ చిన్న గొల్లపాలెం గ్రామంలో వెలిసిన శ్రీముత్యమాంబ పండగ సందర్భంగా ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు మరియు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు గురువారం ఉదయం టిడిపి యువ నాయకుడు రోమాల చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు సబ్బవరం మండలం చిన్న గొల్లలపాలెం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీముత్యమాంబ అమ్మవారి పండుగ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని ప్రత్యేకంగా పూజించడం జరిగింది, అంతేకాకుండా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కూడా ఈ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, బలిరెడ్డి అప్పారావు, ఇందల రమణ, మామిడి శంకర్రావు మామిడి కొండజి, పళ్ళ సన్నీ బాబు, వల్ల సన్యాసిరావు, గండి దుర్గాప్రసాద్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కర్రీ కనకరాజు, పల్ల తాతారావు బంతి కోళ్ల పద్మ, సింగంపల్లి కృష్ణ ,కిల్లి వెంకట సత్యనారాయణ, గొర్లి నూకరాజు తాటిపాముల శేఖర్, జెట్టి ప్రసాద్, పుర్రి కనకరాజు, గొంప అశోక్, కోరాడ సుధీర్, మేడపాటి రాము, పల్లి మంగరాజు, సబ్బవరపు రమణ, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొనడం జరిగింది సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ముగిసిన పదవ తరగతి మూల్యాంకనం

### జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు



అనకాపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జిల్లా కేంద్రం అనకాపల్లిలోని మూడు కేంద్రాల్లో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనం (వాల్యూషన్) ప్రక్రియ పూర్తయిందని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం అనకాపల్లిలో పక్కాగా, పకడ్బందీగా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ సంపూర్ణ సహాయ, సహకారములతో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, జిల్లా ఉప విద్యాశాఖాధికారి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్, ప్రభుత్వ పరీక్షలు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రణాళిక, సహకారములతో జరిగిందని తెలిపారు. అలాగే అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు, ఛీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు నిరంతర, నిర్విరామ మూల్యాంకన నిర్వహణ, మూడు మూల్యాంకన కేంద్రాలలో చిత్తశుద్ధితో పనిచేసిన క్షేత్రస్థాయి సిబ్బంది, కృషి, సహకారములతో మరియు స్ట్రాంగ్ రూమ్ సిబ్బంది అవిరామ శ్రమల ఫలితం, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జీవీఎంసీ సిబ్బంది, విద్యుత్, తపాలా శాఖ సిబ్బంది అందించిన సేవల సహకారంతో అనకాపల్లి జిల్లా లో ఈ నెల 3 వ తేది నుంచి నేటి వరకూ జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ దిగ్విజయంగా సకాలంలో పూర్తి అయిన సందర్భంలో అందరికీ పేరుపేరున ధన్యవాదములు తెలిపారు.

## డి.ఎస్.సి. ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

అనకాపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

డి.ఎస్.సి. ఉచిత శిక్షణ కొరకు జిల్లాకు చెందిన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఇబిసి అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారత అధికారిణి కె.రాజేశ్వరి తెలిపారు. గురువారం ఒక ప్రకటన విడుదలచేస్తూ సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశముల మేరకు అనకాపల్లి జిల్లాలో అర్హతగల బిసి మరియు ఎస్‌సి, ఎస్‌టి, ఇబిసి విద్యార్థులకు మెగా డిఎస్‌సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ అతిత్వరలో అందించబడుతుందని తెలియజేసారు. మెగా డిఎస్సి పరీక్ష కోసం ఉచిత ఆన్లైన్ కోచింగ్ తీసుకోవడానికి టెట్ అర్హత సాధించిన ఆసక్తిగల, అర్హులైన బిసి, ఎస్సి, ఎస్టి, ఇబిసి అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనదన్నారు. అభ్యర్థులు వారి కుల ధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ పత్రం, టెట్ పరీక్షలో అర్హత సాధించినందుకు రుజువు వంటి అవసరమైన పత్రాలను జతపరచిన దరఖాస్తును వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి కార్యాలయం, ఇంటినెంబర్ 10-06-31/7, రఘురామ కాలనీ, సర్వేపల్లి రాధా కృష్ణన్ జూనియర్ కాలేజీ స్ట్రీట్, అనకాపల్లి జిల్లాకి సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను అందించే ఏజెన్సీకి సమర్పించాల్సిన తేదీ, ఆన్లైన్ కోచింగ్, ఆన్లైన్ కోచింగ్ ప్రారంభించు తేదీ, కోచింగ్ వ్యవధి మొదలైన వాటికి సంబంధించిన వివరాలు త్వరలో తెలియజేయబడతాయని, కావున అర్హత/ఆసక్తి కలిగిన బిసి, ఎస్సి, ఎస్టి, ఇబిసి వర్గాలకు చెందిన అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవలసిందిగాను, ఇతర వివరములకై 9885845743, 9494978777 నందు సంప్రదించవలసినదిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారిణి కోరారు.

## విద్యుత్ షాక్‌తో మృతి

### అక్రమ క్వారీలపై చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండలంలోని ఉడేరు గ్రామంలో జగదంబ క్వారీ యాజమాన్యం అక్రమంగా మట్టితో కరెంటు పోల్స్, కరెంట్ వైర్లు ఎత్తు వరకూ మట్టితో కప్పి వేయడంతో మేతకి వెళ్ళిన మేకలు మృతి చెందాయి. గురువారం సంఘటనాస్థలాన్ని విశాఖ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార శాఖ యూనియన్ చైర్మన్ గంటా శ్రీరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి మండలంలో క్వారీల యజమానుల ఆగడాలు రోజు రోజుకి మితిమీరిపోతున్నాయని, మనుషులు చనిపోయిన, జీవాలు చనిపోయిన నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని అన్నారు. జగదంబ క్వారీ యాజమాన్యంకు ప్రభుత్వ అధికారులైన మైనింగ్, పోలీస్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ, అధికారులు కొమ్ము కాస్తూ ఉదాసీనంగా వ్యవహరించడంతో యాజమాన్యం కొండలను కబ్జా చేసి అక్రమంగా కరెంటు లైన్స్ ఏర్పాటు చేసుకోవడం వలన ఇటువంటి ప్రమాదం జరిగిందన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాళ్ళ తెలయ్యాబాబు, సొసైటీ అధ్యక్షులు జమ్మి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



రోలుగుంట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఆకపల్లి జిల్లా రోలుగుంట మండలం అర్ల గ్రామంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన పెట్టుబడులు తగ్గు తాయి, భూసారం పెరుగుతుంది, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు తినడం వలన ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. నవధాన్యాలు, 30 రకాల విత్తనాలు ఎకరానికి 12 కేజీలు వేయడం వలన మొక్కకు కావలసిన అన్ని పోషకాలు అందుతాయని దీనివలన భూమి గుల్లబారి నీటిని నిలవ చేసుకునే సామర్థ్యం ఉంటుందని, పలు పంటలు వేయడం వలన, 365 రోజులు మంటలు భూమ్మీద కప్పి ఉండటం వలన జీవవైవిధ్యం పెరిగి పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయని, ఎటువంటి పురుగులు తెగుళ్లు రాకుండా రోగ నిరోధక శక్తి పంటల్లో పెరుగుతుందని తెలియజేశారు. దీనివలన కలుపు తగ్గుతుందని మరియు 365 పంటలు వేయడం వలన వర్షాలు సమయంలో నేల కోతకు గురికాకుండా కాపాడుకోవచ్చు అని తెలియజేశారు. అలాగే మండల వెలుగు ఎపిఎం ఉషారాణి ప్రతి సంఘానికి మీటింగ్ పెట్టి ప్రకృతి వసంత అవగాహన కల్పించాలని, సంఘంలో ఉన్న సభ్యులందరూ ప్రక్రియ కోసం చేయాలని, ఎటువంటి రసాయన పురుగు మందులు వాడకూడదని తెలియజేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలు ఇచ్చిన గార్డెన్స్ వేసుకోవాలని, ఎటిఎం ఎ గ్రేడ్ మోడల్స్ వేసి మంచి ఆదాయం పొంది జీవనాభివృద్ధిని పెంచుకోవాలని తెలియజేశారు. ఈ ఖరీఫ్‌లో ప్రతి ఒక్క సభ్యురాలు పిఎండిఎస్ విత్తనాలు వేసి ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలియజేశారు. పిఎండిఎస్ విత్తనాలకు కావలసిన రుణం సంఘం నుండి గ్రామ సంఘాల నుండి తీసుకొని విత్తనాలు కొనాలని తెలియజేశారు. గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు రోలుగుంట మండలం అర్ల గ్రామాన్ని 100% వంద శాతం ప్రకృతి వ్యవసాయ గ్రామంగా మార్చాలని తెలియజేశారు. దీనికి హాజరైన వారు అర్ల గ్రామ సర్పంచ్ వాణి, రమేష్, రాజారావు నర్సీపట్నం డివిజన్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, విఎఎ శ్రావణి, మండల ఇంచార్జ్ నిర్మల, మోదీనాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరయ్యారు.

## అంబేద్కర్ కాలనీలో ఎన్ఆర్ఇజిఎస్ రోడ్డు పనులు ప్రారంభం



వి.మాడుగుల, ఏప్రిల్10, ప్రభాతవార్త

మాడుగుల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో రోడ్డు సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం అందించిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో స్థానిక అంబేద్కర్ కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూటమి సీనియర్ నాయకులు పుప్పాల అప్పలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గ్రామ ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరువాడ ఈశ్వరరావు, సూర్యనారాయణరాజు, అంబేద్కర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదల పొట్ట గొడుతున్న కేంద్ర ప్రభుత్వం



వి.మాడుగుల ఏప్రిల్ 10, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలు పొట్ట కొడుతుం దని సిపిఎం నాయకులు అన్నారు. గురువారం సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హమి కూలీలు పొట్ట గోడుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి పేర్కొన్నారు. కేంద్ర నుండి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సింది రూ.2,030 కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఈ ఏడాది మార్చి 21 నాటికి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు రావలసిన బకాయి అక్షరాల రూ.26 వేలకోట్లు బకాయిలు ఉన్నాయని అందులో ఆంధ్ర ప్రదేశ్‌కు రావలసిన బకాయి రూ.2,030 కోట్లుఅని తెలిపారు. ఈ మొత్తంలో కార్మికుల వేతనాల కింద రూ.1,5277.0కోట్లు, సామాగ్రి, పాలనా పరమైన ఖర్చుల కింద రూ.10,820.23 కోట్లు ఇవ్వాల్సివుందని తెలిపారు. ఇంత పెద్ద మొత్తాలను విడుదల చేయడంలో ఇలా జాప్యం చేస్తుందని తెలిపారు. భారతదేశం ఆర్థిక అగ్రశక్తిగా ఆవిర్భవిస్తోందని కేంద్ర ప్రభుత్వం ఒక పక్క గొప్పలు చెప్పుకుంటోందని. కానీ, మరోపక్క కోట్ల మంది పేద కూలీలకు జీవనాడిగా వున్న గ్రామీణ ఉపాధి హామీ పనులకు అవసరమైన నిధులను కూడా విడుదల చేయడంలో విఫలమవుతోందని తెలిపారు. 'ఉపాధి' చట్టాన్ని దెబ్బ తీయాలనే ఇలా వేతనాల చెల్లింపులను ఉద్దేశ్యపూర్వకంగా మోడీ ప్రభుత్వం జాప్యం చేస్తోందని తెలిపారు, ఈఅంశంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించి,కూలిలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వాలని వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు.

## పాత్రికేయులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత





నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో ఉన్న పాత్రికేయుల సమస్యలపై సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు నక్కపల్లిలో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్రరావుల నాయకత్వంలో రాష్ట్ర సీనియర్ నాయకులు సిహెచ్ఎల్బి స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, పాయకరావు పేట నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు కోమర్తి గోవిందు, సత్యనారా యణలతో పాటు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి వెంకట అప్పారావు, కలిశారు. పలు సమ స్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే అక్రిడేషన్ కమిటీలను నియమించాలని సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రతి ఒక్క జర్నలిస్టుకి ప్రీమియం చెల్లించే విధంగా కృషి చేయాలని, రాష్ట్రంలో దాడుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్క పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయా లని, పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న అర్హత కలిగిన పాత్రికేయులు అందరికీ ఇళ్ల స్థలాలు మం జూరు చేయాలని, నక్కపల్లి మండలంలో గతంలో పట్టాలు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు తక్షణమే స్థలాలు కేటా యించాలని కోరుతూ పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆమె జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇస్తూ రాష్ట్రంలో జర్నలిస్టులపై ఎటువంటి దాడులు జరిగిన ఉపేక్షించేది లేదని చెప్పారు. జర్నలిస్టుల పెట్టిన తప్పుడు కేసులను పూర్తిస్థాయిలో పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఏపీయూడబ్ల్యూజే నాయకులు సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ, విజయ్, అశోక్, గణేష్,అవ్వ వెలగా లోవరాజు, సేనాపతి లోవరాజు,నాగేశ్వరరావు, సాక్షి గణేష్ ఉన్నారు.

## నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయండి : పలువురు ప్రముఖుల వినతి








నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారి డార్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై చందనాడ గ్రామంలో తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి అధ్యక్షతన గురువారం నిర్వ హించిన గ్రామ సభలో ముందుగా ఇళ్లు కోల్పోయిన వారికి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ, ఉపాధి కోల్పోతున్న వారుకి పదిహేను లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని పాలూరు ప్రముఖుల సమక్షంలో నిర్వాసితులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు జరిగిన గ్రామసభలో పెద్ద ఎత్తున ప్యాకేజీల విషయమే డిమాండ్ చేశారు. రైతులు మొర ఆలకించిన ఆర్డీవో వివి రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వాసితులు సమస్యలు త్వరితగతిన పూర్తి చేసి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నదని, అందువల్ల నిర్వాసితులకు 2013 భూ సేకరణ ప్రకారం 2024 డిసెంబర్ 31 నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి ప్యాకేజీకి అర్హులుగా చందనాడ, తమ్మయ్యపేట,తుమ్మల పేట గ్రామంలో 346 మంది లబ్ది దారులు వచ్చారని వీరికి ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు ప్యాకేజీ, పెద్ద బోదుగాలం రెవెన్యూలో 5 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు,ఇతర భూమి సమస్యలు పరిష్కారం చేస్తామని తమ్మయ్యపేట, తుమ్మలపేటలో తొలగింపులో ఉన్న ఇల్లులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైయస్సార్ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణలు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి నిర్మాణ ఖర్చులు పరిగణనలోకి తీసుకుని పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారికి ఇరవై ఐదు లక్షలు రూపాయలు, రైతుల దగ్గర భూములు స్వాధీనం చేసుకోవడం వలన ఉపాధి కోల్పోతున్న కూలీలు, వృత్తిదారులకు, దళితులకు పదిహేను లక్షలు రూపాయలు ప్యాకేజీ చెల్లించాలని, అర్హత ఉన్న వారు కి అవార్డు ప్రకటించిన తేదీ నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి వివాహం అయిన మహిళలకు కూడా ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు రూపాయలు చెల్లించాలని అలా అయితే మరలా పునరావాసం కల్పించే ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోగల మని, లేకపోతే ఇల్లు నిర్మించు కోలేక ఇక్కడ నివాసాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోతామని ఆవేదన చెందారు. పరిశ్రమలు అభివృద్ధి కోసం భూములు, జీవితాలు త్యాగం చేస్తున్న మా సమస్యలు పరిష్కారం చూపకుండా నిర్మాణాలు ప్రారంభించారని, పరిశ్రమలకు భూములు కేటాయించారని ఇది ఎంత వరకు సమంజసమని నిర్వాసితులు అందరూ మమ్మల్ని ఆదుకోవాలని ముక్తకంఠంతో ఆర్డీవోను కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ప్యాకేజీ పెంచే విషయం వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని, అర్హత కలిగి ప్యాకేజీ లిస్ట్ లో పేర్లు లేని వారు వారం రోజులో దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తళ్ళరోహిణి భార్గవ్,చందనాడ ఎంపిటిసి గంటా తిరుపతిరావు, అమలాపురం సర్పంచ్ శంకర్రావు సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, పుణ్యమంతుల బాబూజీ,రోకళ్ళ గోవిందరావు,పుణ్యమంతుల సత్తిబాబు,తళ్ళ అప్పలస్వామి ,సూరకాసుల పెదకాపు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ ను కలిసిన రైతులు.. హెూం మంత్రికి కృతజ్ఞతలు.!

నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా బల్క్ డ్రగ్స్ పార్కులో భాగంగా జాతీయ రహదారి నుంచి కాగిత, పాటిమీద ప్రాంతాలకు వెళ్లే రహదారి విషయంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆర్డీవో వివి రమణను గురువారం సాయంత్రం కలిశారు. రైతులు పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భూములు కోల్పోయిన రైతులకు 2018 ప్యాకేజీ మార్పు చేసి ప్రస్తుతం ఉన్న ధరను చెల్లించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై హెూంమంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్ చర్చించిన మీదట వాటి మీద ఉన్న డి- ఫారం రైతులకు ఎకరాకు 40 లక్షలు కాగిత ,వేంపాడు పరిధిలో ఉన్న రైతులకు 42 లక్షలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్డీవో వివి రమణ రైతులకు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇదే కాకుండా భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వెంకటేష్ ఆర్డీవో కి కోరారు. స్పందించిన ఆయన పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు అనుకూలంగా సహాయం అందజేసినందుకు హెూం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు. కలసిన వారిలో సర్పంచ్ శంకర్రావు ఎరుపల్లి అప్పలరాజు లు ఉన్నారు.

## పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్న జగన్



అనకాపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పోలీసుల ఆత్మస్థైర్యాన్ని జగన్ రెడ్డి దెబ్బతీస్తున్నారని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సహజ మరణం జరిగిన, కుటుంబ కలహాల వల్ల చనిపోయిన ఫ్యాక్షనిస్టు రాజకీయాల వల్ల చనిపోయిన శవాలను వెతుక్కుంటూ శవాసురుడు జగన్ రెడ్డి ప్రత్యక్షమైపోతారని అన్నారు. వారు మా వైసీపీ కార్యకర్తని, చంపారని ఈ శవాసురుడు వారి కుటుంబాల్ని ఒక్క రూపాయి ఇచ్చే ఆదుకున్న దాఖలలు నేటికీ లేదని అన్నారు. పేరుకు ఓదార్పు, చేసేది రాజకీయ ప్రయోజనాల కోసం అని విమర్శించారు. రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా పోలీసులను బట్టలు ఊడదీస్తాం, ఎక్కడున్నా సప్త సముద్రాల ఆవల ఉన్న తీసుకువస్తాం, బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసి పబ్బం గడుపుకుంటూ నీచ రాజకీయాలకు పరాకాష్ట జగన్ అని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో తాను చేసిన అరాచక పాలన మరిచిపోయి నీతివాక్యాలు వల్లిస్తూ, డబ్బులు ఇచ్చి కార్యకర్తలను ఉసుగొల్పి, పోలీసులపై మతిస్థిమితం లేని ప్రకటనలు చేయడం, ప్రశాంతమైన వాతావరణ పరిస్థితిని కలుషితం చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేదని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత పది నెలల్లో జగన్ రెడ్డి శవ యాత్రలు చేయడం రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రజలకు రక్షణ లేదని నంగనాచి మాటలు చెప్పి కల్లబొళ్ళు కబుర్లు చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ లెవెన్ రెడ్డికి ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభకు వెళ్లకుండా ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయకుండా, తన క్రిమినల్ కార్యకర్తలకు మనం రెండు సంవత్సరాల్లో అధికారంలోకి వస్తాం అందరి సంగతి చూస్తాం విడుదల రజిని, కారుమూరు నాగేశ్వరరావు మాజీ మంత్రులు తమ కార్యకర్తలను కాపాడుకోవడానికి రెచ్చగొట్టే మాటలు ఆడుతున్నారని ఇటువంటి సంఘవిద్రోహుల పట్ల పోలీస్ కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పోషణ పక్షోత్సవాల్లో అంగన్వాడీలకు అవగాహన



గొలుగొండ ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పిల్లల పోషణ సంరక్షణపై అంగన్వాడీలు తల్లులకు మరింత అవగాహన పెంచాలని ఐసిడిఎస్ సిడిపిఓ గౌరీ అన్నారు. గొలుగొండ సెక్టార్ ఆధ్వర్యంలో గొలుగొండ నాతవరం మండలాల అంగన్వాడీలతో ఏఎల్ పురం అల్లూరి పార్కులో సమావేశంలో మొదటి వెయ్యి రోజులు ప్రణాళికపై వివరించారు. మొదటి 1000 రోజులు (గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాలు వరకు )సంరక్షణ పై శ్రద్ధ వహించుట, లబ్దిదారులు స్వయముగా తమంతట తామే పోషణ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (సిఎంఎఎం)అమలు చేయడం ద్వారా పిల్లలలో పోషకాహర లోపం నివరించడం, పిల్లలలో ఊభకాయన్ని తగ్గించడానికి ఆరోగ్యాకరమైన జీవనసైలి అలవాటు చేసుకునేలా చేయడం మొదలైన వాటిపై అవగాహన కల్పించి గ్రామ స్థాయిలో తల్లులకు లబ్ధిదారులకు తెలియచేయాలనీ వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో సూపర్ వైజర్లు సత్య శ్రీ, సత్యవతి, నాగ జ్యోతి, విజయలక్ష్మి, సూర్య ప్రభ, బి పి సి కిరణ్ పాల్గొన్నారు.

## ఒక్కసారిగా మారిన వాతావరణం..ఉరుములతో కూడిన వర్షం..

ఎలమంచిలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



పట్టణంలోని గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారి పిడుగులు ఉరుములతో భారీ వర్షం పడింది. దీంతో గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రతకు అల్లాడుతున్న ప్రజలకు చల్లదనం ఒక్కసారిగా మార్పు చేసింది. ఒక్కసారిగా పడిన ఈ వర్షానికి పట్టణంలోని పలు వీధుల్లో రోడ్లు జలమయం అయ్యాయి, కొన్నిచోట్ల చెట్లు విరిగిపడి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ వారు వెంటనే స్పందించి విద్యుత్తును పునరుద్దించే కార్యక్రమాన్ని చేపట్టారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఈ శ్రమ రిజిస్ట్రేషన్లు అవగాహన సదస్సు..



ఎలమంచిలి ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని మెప్మా కార్యాలయంలోని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ ఆదేశాలు మేరకు ఈ శ్రమ రిజిస్ట్రేషన్ అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జి మహిళలు, వ్యవసాయ అనుబంధ ఉపాధి పనివారు, భవన నిర్మాణ కార్మికులు, స్వయం ఉపాధి కార్మికులు, ప్రభుత్వ పథకాలు అమలు చేసే వారికి సామాజిక భద్రత కల్పించి ఉద్దేశంతో ఉచిత నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శ్రమలో భాగంగా ఎస్ హెచ్ జి మహిళలకు పనిచేస్తున్న ఆర్పిలకు రిజిస్ట్రేషన్ చేయించి వారికి ఐడి క్రియేట్ చేసి వారి ద్వారా ఎక్కువ మందికి ఈ కార్యక్రమంలో లబ్ది చేకూర్చగలమని వివరించారు.

## రవాణా నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలి : ఎస్ఐ రామారావు

గొలుగొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



వాహనదారులు రవాణా నిబంధనలను అనుసరించి తమ వాహనాలను నడుపుకోవాలని ఎస్ఐ రామారావు అన్నారు. జోగుంపేట కూడలిలో నిర్వహించిన వాహన తనిఖీల్లో రికార్డులను పరిశీలించారు. వాహనం వెంట లైసెన్స్, ఇన్సూరెన్స్ సి బుక్ పొల్యూషన్‌తో పాటు హెల్మెట్ కూడా ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు రికార్డులతో పాటు యూనిఫామ్ కూడా ధరిస్తే క్రమబద్ధంగా ఉంటుందన్నారు. రవాణాలో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పుగా వర్తిస్తాయని తెలిపారు. ప్రయాణికులతో సౌమ్యంగా మెలగాలని, పరిమితి మించి పాసింజర్లను ఎక్కించుకోకూడదు అన్నారు. తోటి వాహనాలు తప్పించేటప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రతి వాహనం దారుడు నిబంధనలు పాటిస్తే ప్రమాదాల స్థాయి తగ్గుతుందని ఈ సందర్భంగా అన్నారు. తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో వర్షానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

### ఎప్పుడు వర్షం పడిన పట్టణంలో నేలకొరుగుతున్న విద్యుత్ స్తంభాలు

ఎలమంచిలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త






పట్టణంలోని గురువారం సాయంత్రం భారీ వర్షానికి పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. దీనికి ప్రధానంగా వీధుల్లోనే అవగాహన లేకుండా మొక్కలు నాటడం వల్ల ఈ మొక్కలు విద్యుత్ వైర్లకు దగ్గరలో ఉండడం అప్పుడప్పుడు ఈదురు గాలులతో పడిన వర్షానికి విద్యుత్ స్తంభాలు నేలకొరుగుతున్నాయి. ఎప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు సరియైన దృష్టి సారించి విద్యుత్ వైర్లకు చెట్లు ఎక్కడైతే తాగుతున్నాయో వాటిని తొలగించే పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఎప్పుడైనా వర్షం పడితే చాలు ఏ వీధిలో ఏ విద్యుత్ స్తంభం నేలకొరుగుతాదో తెలియని పరిస్థితి నెలకొంది. గురువారం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి కొన్ని విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి.

## గ్రామపంచాయితీలతో సచివాలయం సిబ్బంది మమేకం కావాలి

### ఎంపీడీవో మేరీ రోజ్

గొలుగొండ ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ నిర్వహణలో సచివాలయం సిబ్బంది మమేకమై కార్యదర్శులకు సహకారం అందించాలని ఎంపీడీవో మేరీ రోజు అన్నారు. పంచాయతీలో నిర్వహిస్తున్న పలు సర్వేల్లో సచివాలయ సిబ్బంది అలసత్వం వహిస్తున్నారని దీంతో మండలం జిల్లాలో వెనుకబాటుకు గురవుతుందన్నారు. ఈ విధమైన సమన్వయ లోపంతో మండలం జిల్లాలో దిగువ స్థాయికి చేరుతుందని దీని ద్వారా జిల్లా అధికారులు దృష్టిలో మండల పరిస్థితి బాగోలేదంటూ ప్రతిసారి చర్చ జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏకస్తులుగా వ్యవహరించాలని పరస్పరం సహకరించుకుంటే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో సచివాలయాలన్నీ ముందుకు సాగుతాయని తద్వారా పంచాయతీలు కూడా అభివృద్ధి పథంలో నిలుస్తాయి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న పలు సర్వేల్లో గొలుగొండ మండలం పూర్తిగా వెనుకబడిందన్నారు. అనంతరం ఈఓపిఆర్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తీరు మార్చుకోవాలని కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ప్రభుత్వానికి సంబంధించిన వారిగా భావించాలన్నారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ మాధవరావు, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను.. అరికడదాం..

డుంబ్రిగూడ రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండలంలోగల కొల్లాపుటు పంచాయితీ పరిధిగల బిట్రగండ, నంది వలస, మున్నిగూడ గ్రామాల యూత్ సభ్యులకు, కిషోర్ బాలికలకు బుధ గురువారం రెండు రోజులు పాటు డీకే ఆస్ట్రియా గిరి వికాసం ప్రాజెక్టులో భాగంగా నేచర్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఫీల్డ్ కో-ఆర్డినేటర్స్ జె.సింహాచలం, కొండప్ప, కావ్య, హిమ బిందు, ముత్తి, సమన్వయంతో గ్రామా లలో ఉన్న యువతి యువతకు బాల్య వివాహాల వల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. సింహాచలం మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అలాగే కొండప్ప మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకుంటే చట్టరిత్యం నేరం అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా యూత్ కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. మత్తు పానీయాలకు, చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యం పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిట్రగండ అంగన్వాడి కార్యకర్త జె.అప్పలమ్మ, నందివలస అంగన్వాడీ కార్యకర్త జె.బాలమతి, ఉప సర్పంచ్ వి.భీమన్న, కమిటీ సభ్యులు కనకరాజు, శంకర్, యువతి యువత తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు 1000 రోజులు చాలా ప్రాముఖ్యం

### శిశు సంక్షేమ శాఖ అధికారిని జీ.వి. రమణ

చింతపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలకు 1000 రోజులు చాలా ప్రాముఖ్యమైన దని, ఈ సమయంలో గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చే అవకాశం ఉందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని జీ.వీ.రమణ అన్నారు. గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతపల్లి కార్యాలయ పరిధిలోని భీమసింగి సెక్టార్ మామిడిపల్లిలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు గర్భం దాల్చింది మొదలుకొని శిశువుకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు మొత్తం వెయ్యి రోజులు ఎంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయో వివరించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న పోషకాహారాన్ని ప్రతిరోజు ఆహారంలో భాగం చేసుకోవాలని ఆమె తెలిపారు. తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణపై గర్భవతులకు అవగాహన కల్పించా మన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం సర్పంచ్ సోమరత్నం, వైస్ ఎంపీపీ శారద, ఏ సి డి పి ఓ రామలక్ష్మి, సూపర్వైజర్లు గౌహర్ ఉనీషా, కే విజయ్ కుమారి, రమణమ్మ, భువనేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు బాలింతల తల్లులు హాజరయ్యారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలపై జిల్లా కేంద్రంలో మహా పోరుకు సిద్ధం

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్



చింతపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మే నెలలో మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలపై జిల్లా కేంద్రంలో మహా పోరుకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని చెరుకుం పాకల గ్రామంలో మధ్యాహ్నం భోజన కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు చాలా సమస్యలు ఉన్నాయని అయినప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇద్దరు పని చేసే చోట ఒకరి పేరుతోనే ఏకౌంటు ఉంటుందని మరొకరికి జీతాలు పంపినేతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎవరికి వారికే విడివిడిగా ఏకౌంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతాలు మరియు పెట్టుబడి పెట్టిన బిల్లులు ఎప్పుడు వేస్తున్నారు తెలియడం లేదని వాపోయారు. అతి తక్కువ జీతాలు ఇస్తున్నది కూడా మధ్యాహ్న భోజన కార్మికుల కేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస జీతాలు పెంపు కోసం ప్రయత్నం చేయకపోవడం అన్యాయం అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు,కూరగాయలు, భోజనం బిల్లులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పిల్లల ఆకలి తీర్చడం కోసం అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెడుతున్నారని అటువంటి అప్పుడు సకాలంలో బిల్లులు రాకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. మెనూ చూస్తే భయమేస్తుందని, మెనూ ప్రకారం పిల్లలకు పెట్టడానికి అప్పులు చేసి ఖర్చు పెడుతున్నారని అన్నారు. ఇటువంటి సమయంలో బిల్లులు రాకపోతే ఎలా అని ఆయన అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికుల పరిష్కారానికి మే రెండో వారంలో చలో కలెక్టరేట్ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షులుపసుపులేటి లక్ష్మి, మండల అధ్యక్షులు మినుముల జ్యోతి, శాంతి, చెల్లమ్మ ,సత్యవతి ,కుమారి ,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సదస్సు జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

అరకులోయ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ఈ నెల 12వ తేదీ శనివారం విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కై జరుగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు అన్నారు. ఈ మేరకు గురువారం అరకు లోయ మండలంలో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలను పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించాలని కుట్రలు కార్మికులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తును మన రాష్ట్రంలో అదానీ, అంబానీలకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్ర చేస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు పీఆర్సీ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రకం పనిచేస్తే కార్మికులకు నాలుగు రకాలు వేతనాలు తగ్గించి ఇస్తున్నారని అన్నారు. తక్షణమే ఖాళీ పోస్టుల్లో ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న కాంట్రాక్ట్ కార్మికులను పోస్టులు భర్తీ చేసి రెగ్యులర్ చేయాలని తెలిపారు. ప్రతి సబ్ స్టేషన్ లో వాచ్మెన్ పోస్ట్ లు ఉండాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఒకే రకమైన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 12న జరిగే రాష్ట్ర సదస్సులో ప్రైవేటీకరణ కార్మికుల సమస్యలు పరిష్కారంకై పెద్దఎత్తున ఉద్యమం చాలని ఆలోచనతో ఈ సదస్సులో ప్రణాళికలు రూపొందిస్తారని, ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్



కొయ్యూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై వ్యవసాయ శాఖ గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండలంలోని బీడి పాలెం రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ భాగంగా రైతు సాధికార సంస్థ, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయం 9 సూత్రాలు, పీఎండీఎస్, ఏటీఎం, ఏగ్రేడ్ పంటలు వేసే నిరంతరం ఆదాయ పంటలు వేసే భూమి సారవంతం చేయాలని, 365 రోజులు నిరంతరం పంటలతో భూమిని కప్పబడి ఉంచాలని వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘం సభ్యుల పాత్ర ముఖ్యమైందని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని, భూమి లేని వారు కనీసం పెరటి తోటలు వేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు పండించడం వలన కలిగే ఉపయోగాలను గురించి తెలియజేశారు. గ్రామాలలో ప్రతి సంఘం సభ్యులు ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా అవగాహన కలిగించి ఆరోగ్యకరమైన పంటలు పండించాలని వివరించారు. అదే విధంగా అందరికి విత్తన గుళికల తయారీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ కు మంచినీటి సౌకర్యం కల్పించాలి

### బీజేపీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి,పెసా చట్టం ఉపాధ్యక్షులు సల్లా రామకృష్ణ

పాడేరు, ఏప్రిల్10, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ విధి అంగన్వాడీ సెంటర్ కు మంచినీటి సౌకర్యం కల్పించాలని బీజేపీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి, పెసా చట్టం ఉపాధ్యక్షులు సల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ చలో అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పాడేరు పంచాయతీ మోద కొండమ్మ విధిలో ఉన్న అంగన్వాడీ సెంటర్ను సందర్శించారు. సెంటర్ లో 25 మంది చిన్నారులు, ఐదుగురు బాలింతలు ఇందులో 7 మంది చిన్నారులు తమ సెంటర్ ప్రధాన్ని చక్కగా అలవరుస్తూ ఆకట్టుకుంటున్నారు. అంగన్వాడీ టీచర్ కిల్లు ఛాయదేవి, సహాకురాలు పాంగి మధుబల సంతృప్తికరంగా విధులు నిర్వహిస్తూ ఉన్నారని సల్ల రామకృష్ణ అన్నారు. అనంతరం పౌరసరాల ప్రతినిధులు సంబంధింపి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సెంటర్లో పలు సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా నీటి సమస్య పరిష్కరించడానికి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్ కు మంచి నీటి సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

## గిరిజన గ్రామాల్లో హోమ్ స్టేలు ఏర్పాటు

### కురిడి గ్రామంలో 15 హోమ్ స్టేలు.. ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తే దుకాణం సీజ్ -జిల్లాలో శిల్పారామం ఏర్పాటుకు భూ పరిశీలన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్



పాడేరు,ఏప్రిల్10,ప్రభాతవార్త

పర్యాటకులకు గిరిజన గ్రామాల్లో హోమ్ స్టేలు ఏర్పాటు చేస్తే గిరిజనుల అభివృద్ధికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. హోమ్ స్టేల వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులు పాత గృహాలను తొలగించకుండా కొత్త గృహాలను నిర్మించు కోవాలన్నారు. పాత ఇళ్లను హోమ్ స్టేలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలన్నారు. హోమ్ స్టేలలో పర్యాటకులకు గిరిజన వంటల రుచులను చూపించాలన్నారు. గురువారం తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, పర్యాటక శాఖ, అటవీ శాఖ అధికారులతో పర్యాటక అభివృద్ధి లో భాగంగా గిరిజన ప్రాంతాలలో పర్యాటకులు హోమ్ స్టే ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డుంబ్రిగుడ మండలం కురిడి గ్రామంలో 15 హోమ్ స్టేలు ఏర్పాటు చేయడానికి అవసరమైన గిరిజన గృహాలను గుర్తించాలన్నారు. హోమ్ స్టేలకు సెర్ప్ ద్వారా ఆర్థిక సహాయ అందిస్తామన్నారు. సామాజిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. చింతపల్లి మండలంలో తాజంగి, లంబసింగి గ్రామాలలో ఎన్ని గృహాలను గుర్తించారని ఎంపిడిఓ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటు చేయడానికి పాడేరు, హుకుంపేట మండలాల్లో 25 ఎకరాల భూమిని గుర్తించాలని చెప్పారు. షెడ్యూలు ఏరియా లోని పర్యాటక ప్రాంతాలు కలుషితం కాకుండా ఒక సారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువుల విక్రయించే షాపులను తనిఖీ చేసి సీజ్ చేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేదం పై చెక్ పోస్టులు ఏర్పాటుపై ఆరా తీసారు. సచివాలయం సిబ్బంది, ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలన్నారు. అరకువ్యాలీ, రంప చోడవరం, పాడేరు, అడ్డతీగల, రాజవొమ్మంగి మండల కేంద్రాలలో ప్రధాన రహదారులను ఆక్రమించి రవాణాకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అటువంటి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. పోలీసులు, రెవెన్యూ, పంచాయితీ అధికారులు దురాక్రమణలపై తనిఖీలు చేసి నోటీసులు జారీ చేయాలన్నారు. పర్యాటకు ప్రాంతాలను గుర్తించి పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన ప్రక్రియపై ఆరా తీసారు. రూర్బన్ కింద జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం పిఓ కె.సింహచలం ,రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, డి ఎఫ్ ఓ పి.వి. సందీప్ రెడ్డి, డిఆర్డిఏ పిడి వి.మురళి, సిపిఓ ఎస్. ఎస్. ఆర్. కె.పట్నాయక్, డిటి ఓ.దాసు, అరకు వ్యాలీ మ్యూజియం క్యూరేటర్ మురళి, 22 మండలాల ఎంపిడి ఓలు, తాహశీల్దారులు, ఇఓపిఆర్ డిలు, ఎపిఎఫ్ డిసి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో యుఎస్ వి శ్రీనివాసరావు



చింతపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండల పరిషత్ అధ్యక్షులు కోరాబు అనూష దేవి అధ్యక్షతన నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, అరకు పార్లమెంటు సభ్యురాలు డా.గుమ్మ తనుజారాని ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, మండల ప్రాదేశిక సభ్యులు, మండల పరిధిలో ఉన్న అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## చేతిలో 'సెల్'.. ఉపయోగం నిల్..!

### బాలారం ఎయిర్టెల్ సెల్ టవర్ సిగ్నల్స్ దుస్థితిపై నేతల ఆగ్రహం

కొయ్యూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



చేతిలో సెల్ ఉన్నప్పటికీ, దాని ఉపయోగం మాత్రం 'నిల్' అంటూ ఎయిర్టెల్ సెల్ టవర్ సిగ్నల్స్ వారం రోజులుగా నిలిచిపోవడంపై స్థానిక నేతలు, వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బాలారంలో ఏర్పాటు చేసిన ఎయిర్టెల్ టవర్ వారం రోజుల నుంచి పనిచేయడం లేదని బకులూరు సర్పంచ్ పొట్టిక శ్రీను, మండల టిడిపి కార్యదర్శి బంటు లక్ష్మణ్, వైసీపీ నేతలు గాడి సత్యనారాయణ, బొడ్డు సత్యనారాయణ, పైల కృష్ణ,లోకరపు చినబాబు, అలాగే పలువురు వినియోగదారులు విచారం వ్యక్తం చేశారు. ఈ సెల్ టవర్ పై ఆధారపడి సుమారు 6 పంచాయితీల వినియోగదారులు ఉన్నారని, ఇప్పుడు టవర్ పని చేయకపోవడంతో సెల్ వినియోగదారులంతా సమాచార రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారన్నారు. వీరంతా తమ సెల్ ఫోన్లలో బ్యాలెన్సు వేసుకొని సిగ్నల్ ఎప్పుడు వస్తుందా? అని ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సమస్య గురించి ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి అని, తాము అడవిలో ఉన్నామో? గ్రామాలలో నివసిస్తున్నామో? తెలియని దుస్థితి ఉందని అసహనం వ్యక్తం చేశారు.. సెల్ టవర్ పనిచేయని కారణంగా తాము చాలా ఇబ్బందులు పడుతూ ఎటువంటి కమ్యూనికేషన్ లేకపోవడంతో బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నట్టు ఉందన్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి సెల్ టవర్ సిగ్నల్స్ అందించాలని సంబంధిత అధికారులను కోరుతున్నామన్నారు. లేదంటే బహిరంగ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మండపం ప్రారంభించిన రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్




పాడేరు,ఏప్రిల్10,ప్రభాతవార్త

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం జి సిగడం మండలం వాండ్రంగి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఈశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల కల్యాణ మండప ప్రారంభ ఉత్సాహానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని కళ్యాణ మండపం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సీతారాముల కల్యాణ మండపం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అలాగే వెంకటేశ్వర స్వామి దైవం విగ్రహాన్ని ప్రతిష్టించి నేడు ప్రారంభించడం చాలా ఆనందం అని దైవ కార్యక్రమంలో హోమం యాగంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని సీతారాముల కళ్యాణ చరిత్ర వింటే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. రాముడు సీతను 14 సంవత్సరాలు వనవాసం పంపించడం అరణ్యవాసంలో సీతకు ఇద్దరు కుమారులు లవ కుశు జన్మించటం వారికి తోడుగా హనుమంతుడు ఉండడం ఈ చరిత్ర వింటుంటే ఒళ్ళు పులకరించి రాముని యొక్క కథ ఎంతో ఆనందంప చేస్తుందని రాముని సీత కథ గురించి లవ కుశలు ప్రజలకు వివరిస్తున్న తీరు ప్రజలకు ఎంతో ఆనందంలో మునిగితేలే కదా అని అటువంటి గొప్ప సీతారాముల కళ్యాణ మండపం ప్రారంభ ఉత్సాహానికి నేను రావటం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.సనాతన ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరికి శ్రీ సీతారాముల కల్యాణ మండపంలో భక్తులందరికీ మేలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షులు నారాయణరావు, ఆంధ్ర ప్రదేశ్ సాధు పరిషద్ అధ్యక్షుడు స్వామి శ్రీ శ్రీనివాసనంద సరస్వతి, జనసేన జిల్లా అధ్యక్షులు పిసాని చంద్రమోహన్ రావు, స్వామీజీలు, స్థానిక భక్తులు అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## వెండి ధ్వజస్తంభం బహూకరణ

పాడేరు,ఏప్రిల్10,ప్రభాతవార్త



పాడేరు మండలం మినుములూరు పంచా యతీ సంగోడిలో వెంచేసి ఉన్న శ్రీ సిద్ధి సంగ మేశ్వర స్వామి వారి ద్వాజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 7-30 ద్వాజస్తంభ ప్రతిష్ట నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టలో భాగంగా శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకటరత్నం, వైదేహి దంపతులు భక్తి పూర్వక కానుకగా తయారు చేయించిన వెండి ధ్వజస్తంభంను, ఆలయ ధర్మకర్తలు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు, ఆలయ ఉపాధ్యక్షులు కుర్తాడ రామారావు, శ్రీ పార్వతి సమేత సిద్ధి సంగమేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు విజయ అక్కయ్య, శారద అక్కయ్యకు అందజేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు, పాల్గొని జయప్రదం చేయవలసిందిగా నిర్వాహకులు కోరారు.

## కోలాహలంగా బీసీ కార్పొరేషన్ రుణాలకై ఇంటర్వ్యూలు



కొయ్యూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలపై దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు కోలాహలంగా జరిగాయి. అభ్యర్థులంతా తమ తమ దృవపత్రాలతో హడావుడిగా కార్యాలయానికి ముందే చేరుకొని ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 228 మంది అభ్యర్థులకు గాను సుమారు 170 మందికి పైగా అభ్యర్థులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్, ఏపీజీవీబీ ఇన్చార్జ్ మేనేజర్ అనిల్ కుమార్, అలాగే బీసీ కార్పొరేషన్ అధికారులు అభ్యర్థుల దృవ పత్రాలను, వారి బ్యాంకు లావాదేవీల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇదే సమయంలో ఓసి కార్పొ రేషన్ రుణాలకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కూడా ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## ఏడు అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు 31 దరఖాస్తులు : సి.డి.పి.ఓ దేవమణి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఏడు అంగన్వాడి సహాయకురాల పోస్టుల భర్తీకి జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ గడువు గురువారం సాయంకాలం 5గంటలతో ముగిసిందన్నారు. 31 మంది ధరఖాస్తులు చేసుకోగా వారిలో 27 మంది జాబితా సిద్ధం చేసినట్లు సి.డి.పి.ఓ ఎల్ దేవమణి తెలిపారు. ఇంటర్వ్యూ తేదీ ఇంకా రాలేదన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఏడు పోస్టులకు 27 మందిని నిబందనలు ప్రకారం ఇంటర్వ్యూలకు అర్హులుగా పరిశీలనలో గుర్తించామన్నారు. మారేడుబాక 5 అప్లికేషన్లు, జడ్డంగి 4 అంగన్ వాడీ కేంద్రం పరిధిలో 5, చీడిపాలెం.4 అప్లికేషన్లు, అనంతగిరి 3, ఊర్లకులపాడు.. 4, అమ్మిరేకులకు..3 అప్లికేషన్లు, కింద్ర. 2 అంగన్ వాడీ కేంద్రం పరిధిలో 3 అప్లికేషన్లు కలిపి 27 అప్లికేషన్లు అని అన్నారు. నాలుగు కేంద్రాల్లో ఒక్కొక్క కేంద్రంలో ఒక ధరఖాస్తు వంతున నాలుగు ధరఖాస్తులు నిబంధనల ప్రకారం వివరాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎల్. దేవమణి, సూపర్ వైజర్స్ అరుణలత, నాగ జయలక్ష్మి, అమ్మాజీ, అమ్మిరాజు, యుడిసి సత్యకుమారి, ఎల్డిసి జగన్, చక్రవేణి, సోనీ పాల్గొన్నారు.

## దోమలమందు పిచికారీపై శిక్షణ



రాజవొమ్మంగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఈనెల 16 తేదీ నుండి గ్రామాల్లో మలేరియా నివారణకు చేపట్టే ఏ.సి.యం. 5శాతం మందు పిచికారీపై మూడు పి.హెచ్.సిల పరిధిలో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజవొమ్మంగి పి.హెచ్.సి డా.సుష్మ అధ్యక్షతన శిక్షణ జరిగింది. ఈసందర్బంగా రాజవొమ్మంగి పి. హెచ్. సి పరిధిలో పిచికారీ పర్యవేక్షణాధికారి ఎంపిడిఓ మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలనలో భాగంగా గ్రామాల్లో చేపట్టే ఏ.సి.యం. 5 శాతం(ఆల్ఫా సైపర్ మెత్రిన్)పై గ్రామాల్లో ముందుగా తెలుపా లన్నారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ పిచికారీపై ఎంత మోతాదులో మందు కలిపి పిచికారీ ఎలా చేయాలనే పద్ధతులను వివరించారు. అనంతరం మండల పరిషత్‌లో ప్రాథమికంగా పిచికారీ చేశారు. ఈకార్యక్రమంలో యం.పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వర రావు, లాగరాయి పి.హెచ్.సి పిచికారీ, పర్యవేక్షణాధికారి యం.ఇ.ఓటి. సూరయ్య రెడ్డి, జడ్డంగి పి.హెచ్.సి పిచికారీ పర్యవేక్షణాధికారి సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, టెక్నీకల్ సూపర్ వైజర్ పల్లాల సోమరాజు రెడ్డి, సి.హెచ్. ఓ పద్మావతి, హెల్త్ ఏడ్యుకేటర్ సుధాకర్, సూపర్ వైజర్ సుధాకర్, యం. ఎల్.హెచ్.పి.లు, హెల్త్ అసిస్టెంట్స్ సాగిన లక్ష్మయ్య అధికారి సత్యనారాయణ, షేక్ అబ్దుల్ గఫూర్, గుడాల శ్రీ నివాస్, మాతిరెడ్డి రెడ్డి సోమినాయుడు, కంచెం శ్యామ్యూల్ పాల్గొన్నారు.

## జనవాసాల్లోకి చుక్కల దుప్పి



రాజవొమ్మంగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

సూరంపాలెం గ్రామంలో గురువారం తెల్లవారు జామున అటవీ ప్రాంతంలో నుంచి కుక్కలు వెంబడించడంతో దుప్పి జానవాసాల్లోకి వచ్చింది. కుక్కలు నుండి రక్షణకు అదే గ్రామ రాజేశ్వరి అనే గృహిణి ఇంటిలోకి చొరబడి ఒక గదిలో ఉండిపోయింది. దీంతో స్థానికులు అటవీ క్షేత్రాదికారిణి ఉషారాణికి సమాచారం ఇచ్చారు. సెక్షన్ ఆఫీసర్ రాము, సిబ్బందితో అక్కడికి చేరుకొని చుక్కల దుప్పిని పట్టుకొని అటవి ప్రాంతంలో వదలడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎఫ్ఆర్వో రాము, బీట్ ఆఫీసర్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ అన్నదాన కార్యక్రమం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ సమీపంలో ఉన్న రామాలయంలో గురువారం భారీ అన్నదానం జరిగింది. ఉదయం 11గంటల నుండే అన్నదానం ప్రారంభమయ్యింది. ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించదానికి ఆలయకమిటీకి మలిరెడ్డి సత్యనారాయణ హెూమ్ నీడ్స్ అధినేత మలిరెడ్డి గోవింద్ ఆర్థిక సహాయంతో సుమారు 1,800 మందికి ఏర్పాట్లుకు అయ్యే నగదుని అందించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సిబ్బంది సర్పంచ్ గొల్లపూడి రమణి, టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, కమిటీ, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సచివాలయాల కుదింపు ప్రక్రియ కూటమి ప్రభుత్వం మానుకోవాలి

### సిపిఎం మండల నాయకులు కొర్రా త్రినాధ్ డిమాండ్

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



సచివాలయాల కుదింపు ప్రక్రియను కూటమి ప్రభుత్వం మానుకోవాలని ముంచంగిపుట్టు మండల సిపిఎం నాయకులు లక్ష్మీపురం సర్పంచ్‌కు కొర్రా త్రినాధ్, ఎం.నర్సింగ్ పడాల్, పాంగి భీమరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, 18 సచివాలయాలు ఏదో విధిగా కొనసాగించాలని మండల అభివృధి అధికారి సూర్యనారాయణ మూర్తికి గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సీపీఎం బృందం కొర్రా. త్రినాధ్,ఎం.నర్సింగ్ పడాల్, పి.భీమరాజులు వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ మండలంలో 23 గ్రామ పంచాయతీ పరిధిలో 375 గ్రాములు, సుమారు 50 వేల జనాభ నివాసం ఉంటున్నారని,గత ప్రభుత్వం హయాంలో ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండే విధంగా 18 సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో 18 ఉన్న సచివాలయాలను 9 సచివాలయాలుగా తగ్గించడానికి ప్రయత్నం చేస్తోందని, దీని వల్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని సచివాలయాల కుదింపు ప్రక్రియ వలన ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలకు దూరం అవుతారని వారన్నారు.,మండల పరిదిలో చాలా గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేదని,రోడ్డు సౌకర్యం ఉన్న రవాణ సౌకర్యం ఉండడం లేదని,చివరి గ్రామాల నుండి సచివాలయం కేంద్రాల వరకు 15 కిలోమీటర్లు పైగా దూరం ఉన్న ప్రాంతాలు కూడా ఉన్నాయని, అలాంటిది రెండు సచివాలయాలు కలిపి ఒక్కటి చేయడం అంటే ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను దూరం చేయడం అవుతుందని, అందుకు ప్రభుత్వం స్పందించి గిరిజన ప్రాంతంలో ప్రత్యేక పరిస్థితులు రిత్యా ఇపుడు ఉన్న 18 సచివాలయాలను కుదించకుండా ఏదో విధిగా కొనసాగించాలనీ వారు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేదంటే భవిష్యత్తులో సచివాలయం స్థాయిలో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.

## జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలి




హుకుంపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

మండలంలోని జి.తాడేపుట్టు పంచాయతీ పల్లి గ్రామంలో గల ఎన్,హెచ్516 జాతీయ రహదారి రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ, వీరి దీపాలు మంజూరు చేయాలని పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ కు వినతిపత్రం అందించామని సర్పంచ్ సత్యవతి తెలిపారు. గడుగుపల్లి జాతీయ రహదారి పనులు పరిశీలన నిమిత్తం గురువారం వచ్చిన సబ్ కలెక్టర్ నుకలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాడే పుట్టు గ్రామపంచాయతీ పరిధిలో గల గడుగుపల్లి గ్రామంలో ఎన్ హెచ్ 516 జాతీయ రహదారి చిన్నపాటి వర్షంవస్తే నీరుఎక్కడి కక్కడే నిల్వ ఉండి ప్రజలకు చాలా అసౌక కర్యంగా ఉంటుందని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనే జీ రెండు కిలోమీటర్ల వరకు మూతలతో నిర్మాణం చేపట్టాలని కోరారు. రోడ్డు నిర్మానుషం కావడం వలన రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడం వలన కొన్ని కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే అధికంగా గడుగుపల్లి గ్రామం పరిసరాలలో ప్రమాదాలు ఎక్కువగా జరిగి మృత్యువాత పడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ సౌమ్య లక్ష్మయ్య, వీఆర్వో లక్ష్మి, సర్వేర్ రవీంద్ర, ఉపాధ్యక్షులు నోకియా సుబ్బారావు, సోమల వెంకన్న పెసా కమీటి సెక్రెటరీ కిముడు ఆనంద్ పాల్గొన్నారు.

## నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఆదివాసి గిరిజన సంఘం నాయకుల డిమాండ్

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆ పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తూ గురువారం ప్రకటన విడుదల చేశారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజులు స్కూల్ యాజమాన్యంకి చెల్లించటం లేదని పరీక్షలకు అనుమతించకపోవడాన్ని ఆదివాసి గిరిజన సంఘ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పరీక్ష ఫీజులు బలవంతంగా వసూలు చేసే కన్నా విద్యార్థిని విద్యార్థులవారి తల్లిదండ్రులకు ముందస్తు చర్యగా నోటీసులు పంపించి సున్నితంగా వసూలు చేయాలి తప్ప ఫీజులు చెల్లించ లేదని విద్యార్థినీ విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం చాలా బాధాకరం దుర్మార్గమని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ పాటు బోయ్. సత్యనారాయణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఎం.ఎం శ్రీను సీనియర్ నాయకులు,సోలగం గశిరం దొర, కొర్రా.నర్సయ్య మరి ,కొర్రా. శ్రీను బాలన్న తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడపై కూలిన భారీ వృక్షం

గొలుగొండ ఏప్రిల్ 10, ప్రభాతవార్త

కృష్ణా దేవిపేట పోలీస్ స్టేషన్ లోపల ప్రహరీ పై భారీ వృక్షం కూలిది. స్టేషన్ ప్రహరీ గోడ కూలిపోయింది. ఇటువంటి ప్రమాదం సంభవించినప్పటికీ కూలీన వృక్షం ప్రహరీపై పడి భవనాలకు ఎటువంటి డ్యామేజ్ కూడా జరగలేదని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

## ఏనుగుతోనిలో పోషణ పక్వాడ కార్యక్రమం

కసింకోట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండలంలోని ఏనుగుతోని గ్రామంలో గురు వారం పోషణ పక్వాడా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ వంశీ ప్రియ పాల్గొని మాట్లాడుతూ ఆకు కూరలు, చిరుధాన్యాలు వలన లభించే పోషకాలు గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుల్ వి.ధనలక్ష్మి, ఆర్.కరుణ్ కుమారి, పాఠశాల హెచ్ఎం అప్పలనాయుడు, భారతి పాల్గొన్నారు.

## చోడవరం కోర్టు చారిత్రాత్మక తీర్పుపై ప్రజాసంఘాల హర్షం

### పీపి, ఏఎస్ఐలకు సత్కారం



చోడవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

చోడవరం న్యాయస్థానాల సముదాయం చరిత్ర లోనే ఇటీవల చారిత్రాత్మక తీర్పు వెలువడిన నేపథ్యంలో చోడవరం ప్రజా సంఘాలు హర్షం చేస్తూ.. అభినందనలు తెలిపాయి. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి లో 10 ఏళ్ల కిందట ఒక చిన్నారిని అతి కిరాతకంగా చంపిన సంఘటనలో ముద్దాయికి చోడవరం కోర్టు మరణ శిక్ష విధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని.. అంతటి ప్రతిభ కనబరిచిన అడ్వకేట్ ఉగ్గిన వెంకట రావు, ఏఎస్ఐ అప్పల నాయుడులను అభినందిస్తూ వారిని సత్కరించేందుకు ఫోరం ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు ఆర్క్ ప్రసాద్, బద్రి మహంతి వెంకట రావు నేతృత్వంలో ఫోరం ఉపాధ్యక్షులు అడ్వకేట్ టివి రమణ అధ్యక్షతన న్యాయవాదులు, ఉపాధ్యాయులు, సాహిత్య వేత్తలు, సామాజిక కార్య కర్తలతో ఒక అపూర్వ సంఘటన సమావేశం చోడవరం ప్రేమ సమాజంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పుని స్వాగతిస్తూ వారిద్దరిని ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత అడ్వకేట్ వెంకట రావు మాట్లాడుతూ ఈ కేసు విజయం వెనుక ప్రభుత్వ న్యాయమూర్తులుకి ఎన్ని బెదిరింపులు ఎదురైనా సాక్షులు బలంగా నిలబడడం. న్యాయమూర్తుల తీర్పులు. పోలీసుశాఖ సహకారం. వుందని ఈ సంఘటన వారిని సైతం కలచివేసిం దన్నారు. ఒక సవాల్గా ఒక సామాజిక బాధ్యతగా తీసుకుని చాలా జాగర్తగా చేపట్టడం జరిగిందని తెలిపారు. సమాజంలో కూడా ఇంతటి ఆదరణ ప్రోత్సాహం మమ్మల్ని మరింత బాధ్యులుగా చేసిందని..ఫోరం ఫర్ బెటర్ చోడవరం సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ఫోరం సభ్యులు న్యాయస్థానం తీర్పుని స్వాగతిస్తూ.. న్యాయవాది.. పిపిఉగ్గిన వెంకటరావు, ఏఎస్ఐ అప్పలనాయుడు ప్రతిభని,కృషిని అభినందించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడుకి అనకాపల్లి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొడడం మరింత అభినందనీయం అని కొనియాడింది. సమావేశానికి దేముదు మాస్టారు, లక్కవరం సత్యన్నారాయణ మాస్టారు, తెలుగు పండితులు కొండల రావు,రామయ్య రెడ్డి, గుడిమెట్ల సత్యన్నారాయణ, దిబ్బిడి బిఈటీ త్రినాధ్ రాజు, గోవింద్ మాస్టారు, ప్రాత రాజశేఖర్, కన్నయ్య శెట్టి, సదాశివుని రాజు, ప్రేమ సమాజం రాజు, మోహన్ రాజు డిఫ్ఫెన్స్, చినబాబు మాస్టారు ప్రెసిడెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, బలరాం, అడ్వకేట్స్ చీపురుపల్లి సూర్యనారాయణ, కే.శ్రీనివాస్, జి.శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటరావు, దొర, సూర్య, సతీష్, అప్పలనాయుడు, భూపతి రాజు ఇతర పెద్దలు పాల్గొన్న అభినందించారు.

## పోషణ పక్వాడిపై అవగాహన

సబ్బవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



సబ్బవరం మండలం మొగలిపురం గ్రామంలో పోషణ పక్వడా కార్యక్రమంలో భాగంగా 1000 రోజులు కేర్ గురుంచి గర్భి ణీలకు, బాలింతలకు, 0-2సంవత్సరములు పిల్లలకు బరువులు, ఎత్తులపై అవగాహనా కల్పిస్తూ పోషకాహారం వలన ఉపయోగాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.లలితకుమారి, సూపర్ వైజర్ వై.ఇందిరా, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండు.. మీకు మేమున్నాం...

### దొంగల శ్రీను కుటుంబానికి ధైర్యం చెప్పిన హోమ్ మంత్రి 'అనిత '!



నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

చెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడిన మండలంలోని చినదొడ్డుగల్లు గ్రామానికి చెందిన దొంగల శ్రీనును కుటుంబాన్ని పరామర్శించిన హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సభ్యులను ఓదార్చి మీకు మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. దొంగల శ్రీనుకు జరిగిన పరిస్థితులను తన ఆరోగ్య పరిస్థితులను టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ వెలగ శ్రీనివాసరావు తెలిపారు. హోం మంత్రి అనిత ఆవేదనకు గురయ్యారు. కుటుంబ సభ్యులను దగ్గర తీసుకొని ఓదార్చారు. రెండు నెలల క్రితం తాటి చెట్టుపై నుండి జారిపడిన దొంగల శ్రీను రెండు నెలలుగా మంచానికే పరిమితమైన పరిస్థితులను తెలుసు కున్నారు. ఆరోగ్యపరంగా కోల్కొనేంతవరకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కొద్దిరోజుల్లో ఆపరేషన్ చేస్తామని భరోసా ఇచ్చి, శ్రీనుకు ధైర్యం చెప్పారు. హోం మంత్రి అనిత శ్రీను కోరిక మేరకు టిడిపి అభిమానిని అని చెప్పడంతో పార్టీ గుర్తింపు కార్డును మెడలో వేసి మరింత ధైర్యం చెప్పారు. టిడిపి కార్యకర్తకు అండగా ఉండే పార్టీ అని ఆ అండదండలు నీకు ఉంటాయని శ్రీనుకి చెప్పారు శ్రీను ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. మీలాంటి మంత్రి మాకు ఉండటం మా అదృష్టమని కన్నీరు పెట్టుకున్నాడు. ఆమెతోపాటు కురం దాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, కొప్పిశెట్టి బుజ్జి, వెలగ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## మారుమూల సరిహద్దు ప్రాంతాల్లో పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి కె. కృష్ణమూర్తి





ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏఓబి సరిహద్దు మారుమూల ప్రాంతా లలో పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి కె.కృష్ణమూర్తి గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు, మండలంలోని మట్టిగూడ, చంపాపుట్, వలజింగి పాఠశాలలో విద్యార్థులు వార్షిక పరీక్ష ల నిర్వహింన, మధ్యాహ్నం భోజన నిర్వహణ, విద్యార్థులు సామర్థ్యం, టీచర్స్ లెషన్ ప్లాన్, టీచర్స్ డైరీ, సిలబస్ పూర్తి చేయడం,వర్క్ బుక్స్ టీచర్స్ కరెక్షన్ చేయడం, బడి బయట పిల్లలు వివ రాలు, టీచింగ్ అట్ రైట్ లెవెల్, ఫౌండేషన్ ట్రసీ అండ్ న్యూమరసీ వంటి కార్యక్రమంల అమలు తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కే కృష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతోపాటు నాణ్యమైన భోజనాన్ని క్రమం తప్పకుండా విద్యార్థిని విద్యార్థులకు అందించా లని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కె క్రిష్ణమూర్తితో పాటు సి.ఆర్.పి. భాస్కర్ రావు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేసవిలో గర్భవతులు జాగ్రత్తలను పాటించాలి.. డా.నాగార్జున




రాజవొమ్మంగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న రీత్యా గర్భవతులు సకాలంలో భోజనంతో బాటు త్రాగునీటిని ఎక్కువగా తీసుకోవాలని జడ్డంగి పి.హెచ్. సి వైద్యాధికారి డా. నాగార్జున సూచించారు గురువారం జడ్డంగి పి.హెచ్.సిలో జడ్డంగి, చెరుకుంపాలెం పంచాయితీలకు చెందిన గర్భవతులకు వైద్య పరీక్షలను చేశారు. ఎత్తు, బరువు, బి.పి. అన్ని రకాలు పరీక్షలను చేయడం జరిగింది. ఎండ సమయంలో బయటకు అత్యవసరం అయితేనే బయటకు తగు జాగ్రత్తలతో వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, హెచ్.వి.లు చిన్నయ్యమ్మ, రమణ, ఏఎన్.యంలు శేషారత్నం, నూకాలమ్మ, మంగ, ఆశ వర్కర్లు కె. మల్లేశ్వరి, కె.చంద్రావతి, సి.హెచ్. వసంత కుమారి, జి.వసంతకుమారి పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ సెట్ వితరణ



నర్సీపట్నం,ఏప్రిల్ 10,ప్రభాతవార్త

నర్సీపట్నం నవ్య లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.30వేల విలువ గల కంప్యూటర్ సెట్ను అందజేశారు. ఈ మేరకు గురువారం ఈ సెట్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్కు దీన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ సుతాపల్లి చైతన్య మాట్లాడుతూ నవ్య లైన్స్ క్లబ్ నర్సీపట్నం చుట్టుపక్కల ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నవ్య లైన్స్ క్లబ్ సభ్యులైన పివిఎం.నాగజ్యోతి అభ్యర్థన మేరకు పాఠశాలకు క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయంతో కంప్యూటర్ను ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు బేతిరెడ్డి విజయకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యన్నకాలనీ హత్య కేసు నిందితుడు అరెస్టు : నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు

నర్సీపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ అయ్యన్నకాలనీలో ఈ నెల 8న రాత్రి రుత్తల దుర్గాప్రసాద్ అనే వ్యక్తిని హత్య చేసిన నిందితుడు చిత్రాడ మహేష్ను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు వెల్లడించారు.గురువారం ఆయన మాట్లాడుతూ 8వ తేదీ రాత్రి అయ్యన్న కాలనీలో తలుపులమ్మ తల్లి పండుగ సందర్భంగా రాత్రి స్టేజీ ప్రోగ్రాం ముందు డ్యాన్స్ చేస్తున్న రుత్తల దుర్గాప్రసాద్ తన స్నేహితుడు సాయి, భార్గవ్ తో ముద్దాయి చిత్రాడ మహేష్ గొడవపడినట్లు చెప్పారు. రాత్రి 11 గంటల సమయంలో అక్కడ పండగ బందోబస్తు చేస్తున్న పోలీసు వారు, పెద్దలు గొడవను సర్దుమనిగించి అక్కడ నుంచి పంపించేశారన్నారు. అయితే ముద్దాయి చిత్రాడ మహేష్ గొడవను మనసులో పెట్టుకొని ఎలాగైనా చంపుదామని నిర్ణయించుకొని వారి ఇంట్లో ఉన్న పదునైన చాకును పట్టుకొని రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో దుర్గాప్రసాద్ అన్నయ్య ఇంటి ముందుకు వెళ్లి దుర్గాప్రసాద్ తన స్నేహితులతో ఉండగా అది చూసి మరలా దుర్గాప్రసాద్ను రెచ్చగొట్టే విధంగా ఇష్టం వచ్చినట్లు తిట్టి అతని వెంట తెచ్చుకున్న చాకుతో దుర్గాప్రసాద్ యొక్క ఎడమ చాతి, చాతి మధ్య భాగంలో మూడు సార్లు పొడిగినట్లు చెప్పారు. అదే సమయంలో అతని స్నేహితులు షణ్ముక సాయి అడ్డుకునే ప్రయత్నం చేయగా అతన్ని కూడా కడుపు, తోడ భాగంలో పొడిచి గాయపర్చి పారిపోయారన్నారు. దీంతో దుర్గాప్రసాద్ ను ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. మృతుడు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ మేరకు గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ అయ్యన్నకాలనీ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద చాకును స్వాదీనం చేసుకొని రిమాండ్ కు తరలించామన్నారు.చిత్రాడ మహేష్ పై నర్సీపట్నం టౌన్ లో పాత కేసు ఉందని చెప్పారు. అతనిపై రౌడీషీట్ కూడా తెరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ చైతన్య, టౌన్ సీఐ గోవిందరావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదు



నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతుల విలీనం గురించి ఎస్.ఎం.సీ. కమిటీలతో సంతకాలు చేయించాలని ఉపాధ్యాయులపై విద్యా శాఖ అధికారులు తీవ్రమైన ఒత్తిడి తీసుకురావటాన్ని యూటీఎఫ్ విశాఖ జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టీఆర్ అంబేద్కర్‌లు పేర్కొన్నారు. సంస్కరణల పేరుతో ప్రాథమిక విద్యారంగంలో విధ్వంసాన్ని విడనాడాలని లేని యెడల తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తుందని తెలియజేశారు.

## క్రికెట్ పోటీల్లో రాజయ్యపేట టీం ప్రధమ స్థానం

నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండలంలోని బోయపాడు గ్రామంలో రాజయ్యపేట పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పిక్కి కొండలరావు ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో 60 జట్టులు తలపడ్డాయి. ఇందులో భాగంగా రాజయ్యపేట క్రికెట్ టీం విజేతగా నిలిచింది. ఈ మెగా టోర్నమెంట్‌లో మొదటి బహుమతి 30 వేలు, రెండవ బహుమతి 20వేలు, మూడవ బహుమతి 10వేలు నిర్ణయించారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి రాజయ్యపేట క్రికెట్ టీం గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నక్కపల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు క్రీడా స్ఫూర్తి అభినందనీయమని ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన రాజయ్యపేట క్రికెట్ టీమ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజయ్యపేట వైస్ ప్రెసిడెంట్ పిక్కి కొండలరావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి), రాజయ్యపేట మాజీ వైస్ ప్రెసిడెంట్ అప్పలరాజు, సుధారాజు, వాసుపల్లి యేసు, తాతాజీ పిక్కి చిన్నారి పిక్కి నూకరాజు బొంది యోన పాల్గొనడం జరిగింది.

## దేవరను అభినందించిన హోం మంత్రి అనిత.!



నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోం మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మార్కెట్ కమిటీ సభ్యులు ముందుగా అనితకు అభినందనలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులందరినీ ఆమె అభినందించారు. మంత్రిని కలిసిన వారిలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా నాయకులు కురం దాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, వైబోయిన వెంకటరమణ, సూర్య గణేష్, డైరెక్టర్లు ఏడిద సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు విలియం కేరి తదితరులు ఉన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న 'వీసం'



నక్కపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండలంలోని చందనాడ గ్రామంలో ఉన్న గ్రామ దేవతను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు పలువురు దర్శించుకున్నారు.

## చింతూరు ఐటీడీఏలో చారిత్రక ఘట్టం

### ఒకేరోజు 32 ముంపు గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ -తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు -పెస కమిటీ సభ్యులు



చింతూరు / కూనవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

చింతూరు ఐటిడిలో బుధవారం అధికారులు పోలవరం సర్వేలో చారిత్రక ఘట్టానికి తెర లేపారు. పోలవరం ముంపు గ్రామాల జాబితాలో ఫేస్ వన్ బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాసితులు,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రాజకీయ పక్షాలు, గ్రామ కమిటీ సభ్యులతో అధికారులు వేరువేరుగా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ శ్రీకారం చుట్టారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ప్రజాభిప్రయా సేకరణ చేపడుతున్న అధికారులు మొదటి దశలో ఫేసు వన్(ఏ)లో ఉన్న గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు పూర్తిస్థాయిలో నిర్వహించి, ఆర్ఎన్ఆర్ చెల్లించే కార్యక్రమాన్ని ఒక కొలిక్కి తీసుకొని రావటంతో పాటు జూన్ 6 నాటికీ, ఆయా గ్రామాల్లోని నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ చెల్లించి గ్రామాలను తరలించడానికి సన్నాహాలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో అడుగు ముందుకు వేసి పోలవరం పరిహార కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం చింతూరు ఐటిడిఏ సమావేశ మందిరంలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్, ఎనిమిది మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, 4 మండలాల తాసిల్దారులు ప్రజాభిప్రాయ శాఖలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు,పెస కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులతో అధికారులు చర్చించి ఆయా ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎక్కడ కోరుకుంటున్నారు, భూమికి భూమి అంశం, కాలనీకి వెళ్లిన తర్వాత జీవనోపాధి, వ్యవసాయ రాయితీలు, స్వయం ఉపాధి,18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు నైపుణ్య శిక్షణ, వంటి అంశాల గురించి గ్రామాల వారీగా చర్చించిన అధికారులు, ప్రతినిధులు ఒక అభిప్రాయానికి వచ్చారు. అలా ఫేస్ వన్ బిలో ఉన్న 32 గ్రామాల నిర్వాసితులతో అధికారులు ప్రత్యేక చర్చలు జరిపి ప్రజాప్రాయాన్ని ఒక కొలిక్కి తీసుకొచ్చారు. మిగిలిన గ్రామాలకు కూడా ఈ నెల 20 తర్వాత గ్రామ సభలు నిర్వహిస్తామని, అభ్యంతరాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని, ప్రతి నిర్వాసితుడి ఫిజికల్ ప్రూఫ్ కచ్చితంగా అందజేయాలని సూచించారు.ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించి ముంపు ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఆర్ అండ్ ఆర్

## ప్రజా దర్బార్‌లో హోం మంత్రి దృష్టికి పలు సమస్యలు..



నక్కపల్లి,ఏప్రిల్ 10,ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధిం చిన ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గురు వారం హోం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాయక రావుపేట మండలానికి సంబంధించిన పలు సమ స్యలు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, జనసేన పార్టీ నాయకులు మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్, నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం బుజ్జి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు తదితరులు తీసుకువెళ్లారు. పోలవరం కాలువ పరిస్థితి దుర్గా కాలనీలో ఇండ్ల సమస్య తదితర సమస్యలు ఆమెకు నేరుగా తోట, గెడ్డం బుజ్జిలు వివరించారు. పరిశీలించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కన్నుల పండువగా పండిత సభ



నక్కపల్లి,ఏప్రిల్ 10,ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివాలయంలో శివ, పార్వతుల వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా గురు వారం రాత్రి సదస్యం (పండితసభ) కన్నుల పండువగా జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోశ్ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివార, అమ్మవారి ఉత్సవమూర్తులను వుంచి సదస్యం నిర్వహించారు. కర్ణాటకకు చెందిన కులకర్ణి, అమలా పురానికి చెందిన సాయిశర్మ, ఎలమంచిలి వేదపాఠశాల వేద నిపుణుల బృందం చతుర్వేద పారాయణం చేశారు. ఆద్యంతం ఈ పండిత సభ విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా వేదపండితులను ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సింగంశెట్టి బాబాజీ ఆధ్వర్యంలో ఘనంగా సత్క రించారు



## మత్తు పదార్థాలు జోలికి పోవద్దు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మత్తు పదార్థాలు జోలికి పోయి జీవితాలను చిన్నాభిన్నం చేసుకో వద్దని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు యువతకు సూచించారు. గురువారం చికిలింత పంచాయితీ దుర్గా నగర్ గ్రామంలో ప్రజలు మేలు కొరకు పోలీస్ అనే కార్యక్రమంలో భాగంగా ఎస్.ఐ చిన్నబాబు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, ప్రోత్సాహించడం నేరమని చట్ట పరిధిలో నేరానికి విధించే శిక్షను అవగాహన కల్పించారు. సారా, బెల్ట్ షాపులు సమాచారం ఉంటే నేరుగా ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. ఆన్ లైన్ అప్పులు వలన కలిగే నష్టాలను వివరించారు. ఆధార్, ఫోన్ నెంబర్ వివరాలను అత్యవసర మయితేనే ఇవ్వాలన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్ళారాదన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, కానిస్టేబుల్‌లు ప్రసాద్ రెడ్డి, జయరాం, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## టూరిజం అభివృద్ధి పేరుతో కుట్ర

### ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర

అరకులోయ, ఏప్రిల్, 10 ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడరం కేంద్రంలో ప్రభుత్వం ఐటిడిఏ ఆధ్వర్యంలో టూరిజం అభివృద్ధి పేరుతో ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాలతో వర్క్ షాప్ నిర్వహించారని వర్క్ షాప్ ఉద్దేశం ఏజెన్సీ ప్రాంతాల్లో సహజ వనరులైన మైనింగ్ వనరులు,అటవి ఉత్పత్తులు,సుగంధ ద్రవ్యాలు,అటవి భూములు టూరిజం అభివృద్ధికి ప్రయివేట్ సంస్థలకు దారాదత్తం చెయ్యడానికేనని ప్రభుత్వాన్ని విమర్శించారు. వర్క్ షాప్‌లో పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం టూరిజం అభివృద్ధి పేరుతో 1/70 చట్టాన్ని ఉల్లంఘన జరుగుతుందని వ్యతిరేకించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని సవరించి ఏజెన్సీలోని అపారమైన సహజ వనరులు దారదత్తం చెయ్యడానికి కుట్ర జరుగుతుందని ఏజెన్సీలో 1/70 చట్టం అమలులో ఉండగ ప్రయివేట్ సంస్థలకు టూరిజం అభివృద్ధికి భూములు,మైనింగ్ వనరులు,అటవి ఉత్పత్తులు సుగంధ ద్రవ్యాలు ప్రయివేట్ సంస్థలకు ఏట్ల కేటాయిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టూరిజం అభివృద్ధి పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో సహజ వనరులు ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే కుట్రను ఆదివాసీ గిరిజన సంఘం తిప్పికొడుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాము 1/70 చట్టం పరిరక్షించాలని డిమాండ్ చేశారు. టూరిజం అభివృద్ధి పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో సహజ వనరులు ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు విరమించి 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం అరకువేలి మండల నాయకులు పీ.రామన్న,కె.మగ్గన్నా.కె.రాము పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు..1

### పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం జరుగుతుంది...! -నిర్వాసితుల అన్ని సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా -రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి

కూనవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం జరుగుతుందని, ఎవరు అధైర్య పడవద్దని, నిర్వాసితుల అన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీషా దేవి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు మండలమైన కూనవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వివరించారు. గురువారం రంపచోడవరం క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించడం జరిగింది. ప్రధానంగా మండలంలో కేవలం కొన్ని గ్రామాలనే 41.15 కాంటూరులో కలపడం జరిగిందని తెలిపారు. 2022 నాటి వరదల్లో మండలంలోని మొత్తం 56 గ్రామాలకు గాను 48 గ్రామాలు పూర్తిగా ముంపుకు గురయ్యాయని వివరించారు. వరదలు సంభవించినప్పుడు గ్రామానికి గ్రామానికి రాకపోకలు ఉండవని అన్ని గ్రామాలు జలదిగ్బంధంలో ఉంటాయని వివరించారు. వరదల్లో అన్ని గ్రామాలు ముంపుకు గురవుతున్నా అవి 41.15 కాంటూరులో లేకపోవడం బాధాకరమన్నారు. నిర్వాసితుల సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, మాజీ జడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి, మాజీ ఎంపీపీ అధ్యక్షులు పోడియం అప్పారావు, తెలుగుదేశం నాయకులు చె లకాని ఉమామహేశ్వరరావు, రసూల్, తోటకూరి వెంకటేశ్వరరావు, సర్పంచులు నాగేశ్వరరావు, సూదిపాక సాయి రమణ, మోసం రాము, మట్టం శ్రీరామ్మూర్తి, సోడి వీ రభద్రం తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి చిటికెల వ్యాధి నివారణకు వ్యాక్సిన్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

గొర్రెలలో వచ్చే చిటికెల వ్యాధి రాకుండా ముందస్తుగా వ్యాక్సిన్ వేయడం శుక్రవారం నుండి ప్రారంభించడం జరుగుతుందని రాజవొమ్మంగి పశు వైద్యాధికారి తరుణ్ కుమార్ తెలిపారు. రైతులు గొర్రెలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని సూచిస్తున్నారు.

## పాడేరులో భారీ వర్షం.. ఉపశమనం పొందిన పట్టణ ప్రజలు



పాడేరు,ఏప్రిల్10,ప్రభాతవార్త

పాడేరులో గురువారం రాత్రి ఎనిమిది గంటల నుండి భారీ వర్షం కురిసింది.భారీ వర్షంతో పాడేరు పట్టణంలో రహదారులు కాల్వలో వర్షపు నీరుపొంగిప్రవహించాయి. రోజంతా విపరీతమైన ఎండ తీవ్రత ఉండటంతో రాత్రి భారీవర్షం పడటంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడ టంతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.సుమారు అరగంట వరకూ భారీ వర్షం పాడేరు పట్టణంలో కురిసింది.

## నేడు హోం మంత్రి 'అనిత' శుభోదయం వేంపాడు!



నక్కపల్లి,ఏప్రిల్10,ప్రభాతవార్త

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మండలంలోని వేంపాడు గ్రామంలో శుభోదయం వేంపాడు అనే కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు వేంపాడు గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. అనంతరం హోంమంత్రి అనిత క్యాంపు కార్యని వద్ద ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లోని పాల్గొంటారు.



రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన కొరిమి సూర్య గణేష్ మర్యాదపూర్వకంగా మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ ల నాయకత్వంలో క్యాంపు కార్యాలయంలో కలిశారు.. (నక్కపల్లి ,ప్రభాతవార్త)

## పేకాట ఆడుతున్న 15 మంది అరెస్టు

### 15 బైకులు స్వాధీనం.. నగదు 1,72,900 స్వాధీనం



రామభద్రపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం కొత్తవలస గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు ఏప్రిల్ 9న రైడ్ చేశారు. కొత్తవలస గ్రామ శివార్లలోగల మామిడితోటలో పేకాట ఆడుతున్న 15మంది వ్యక్తులను, 15 బైకులు, రూ.1,72,900ల నగదు, 15 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన జూదరులు, నగదు, మొబైల్స్, బైకులను తదుపరి చర్యల నిమిత్తం రామభద్ర పురం పోలీసులకు అప్పగించారు.

## నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : ఎస్సై ఎల్.దామోదర్‌రావు

చీపురుపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు కోరారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి మండలం పెదనడిపల్లి గ్రామంలో గురువారం పల్లెనిద్ర కార్యక్రమా న్ని నిర్వహించారు. ఎస్సై గ్రామస్తులు యువత తోను మాట్లాడుతూ గ్రామాల వారీగా నేరాల నియంత్రణ కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రత్యేకించి గ్రామాలు మత్తుపానీయాలకు యువత దూరంగా ఉండాలని అదేవిధంగా సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హామీలను కాలరాస్తున్న కూటమి పాలకులు : మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



చీపురుపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ప్రచారంలో మోసపూరితమైన హామీలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కూటమి పాలకులు వారి హామీలను కాలరాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విజయనగరం జిల్లా మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. గురువారం చీపురుపల్లి పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు పెన్షన్లు పొందని బాధితులకు అండగా నిరసన కార్యక్రమం ర్యాలీ చేపట్టారు. అవ్వా తాతలు, వృద్ధులు వికలాంగులు వారితో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి పాలకులు కొండలతో ఒక్కరన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నప్పటికీ పెన్షన్లకు అర్హులైన ఏ ఒక్కరికి ఏ కారణం చేత పెన్షన్లు మంజూరు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం పార్టీ మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, యువజన విభాగం నాయకులు బెల్లాన వంశీ, పతివాడ రాజారావు, రఘుమండ త్రినాధరావు, బెల్లాన త్రినాథ్, కోరుకొండ దాలయ్య, మార్పుల్ శేఖర్, కొమ్ము చిరంజీవి, ఏ ఇతర దేశాలలో ఇప్పిలి కృష్ణ ,ఎల్ ప్రభాత్ ,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరు : జనసేన ఇన్చార్జ్ విసనగిరి శ్రీను

చీపురుపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆ పార్టీ చీపురు పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు అన్నారు. గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఇటీవల అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా పర్యటన సందర్భంలో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుంచి అరకు ప్రాంతానికి వెళ్లే రోడ్డు మార్గంలో చిన్న ముసిడివాడ డిజిటల్ అయాన్ జోన్ వద్ద నీట్ ఎగ్జాం రాయడానికి వెళ్లే విద్యార్థులకు ట్రాఫిక్ వలన అంతరాయం కలిగిందని, దీని కారణంగా విద్యా ర్థుల పరీక్షలకు హాజరు కాలేకపోయారని వైసీపీ నాయకుల అవాకులు చవాకులు పేలుతూ ఉన్నారన్నారు. అసలు నిజమేంటో తెలియకుండా అసత్య ప్రచారాలను మా అధినేత పవన్ కళ్యాణ్ పైన చేయడం చాలా విడ్డూరంగా ఉందని విసనగిరి వివరించారు. విశాఖ ట్రాఫిక్ అడిషనల్ సీపీ ఈ సంఘటన పైన సిసి ఫుటేజ్ వీడియోలు బయటపెట్టి అసలు వాస్తవాలు ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలతో మా అధినేతపై లేనిపోని బురద జల్లాలని ప్రయత్నం చేయడం చాలా సిగ్గుచేటని ఆయన అన్నారు. గతంలో వీరు చేసిన అన్యాయాలు అక్రమాలు భూకబ్జాలు ఇసుక మైనింగ్ మాఫియాలు, దౌర్జన్యాలకు, మహిళలను కించపరిచే బూతుల మంత్రులకు, వీరు మద్యం మాఫియాలో వేల కోట్ల అవినీతిలో ఈ దండుపాలెం బ్యాచ్ అంతా జైలు పక్షులు కావడం ఖాయమని హెచ్చరించారు.

## జిల్లాకు 12 జాతీయ నాణ్యత హామీ ప్రమాణ సర్టిఫికేట్స్

పార్వతీపురం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త



జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (సబ్ సెంటర్లు)కు గతంలో ఎప్పుడూ లేనివిధంగా 12 జాతీయ నాణ్యత హామీ ప్రమాణ సర్టిఫికెట్స్ వచ్చే విధంగా కృషిచేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ గురువారం అభినందిం చారు. మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ లకు చెందిన కేంద్ర ప్రభుత్వ వైద్య ఉన్నత అధికారులు జిల్లాలోని 15 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో (సబ్ సెంటర్లు) ఉన్న మౌలిక వసతులు, రోగులకు సిబ్బంది అందించే వైద్యసేవలలో నాణ్యతలతో పాటు మందులు పంపిణీ, తదితర విభాగాల ద్వారా అందిస్తున్న సేవలను పరిశీ లించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గల నేషనల్ హెల్త్ సిస్టం రీసోర్ సెంటర్ (ఎన్ఎస్ ఆర్ సి) పరిశీల నలో 12 సబ్ సెంటర్లు ద్వారా సంతృప్తికరమైన సేవలు అందుతున్నట్లు నేషనల్ హెల్త్ రిసోర్స్ సెంటర్ ఉన్నతాధికారులు గుర్తించారు. ఆయా సబ్ సెంటర్‌లకు నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్స్‌ను మంజూరు చేశారు. ఒకేసారి జిల్లాలో 12 సబ్ సెంటర్‌లకు ఎన్క్వాస్ సర్టిఫికెట్లు మంజూరు కావడం, ఇందు లో గిరిజన ప్రాంతాల్లో గల సబ్ సెంటర్లు ఎక్కువగా ఉండటం పట్ల జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, దీనికి కృషి చేసిన అందరినీ అభినందించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.ఎస్. భాస్కరరావు ఆధ్వర్యంలో ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డా. రఘు, జిల్లా టిబి అధికారి డా. వినోద్, ఉమ్మడి జిల్లా క్వాలిటీ ఎస్యురెన్స్ అధికారి కే శ్రీనివాస్, జిల్లా పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ డా.డి రమణ కుమార్ (రఘు) క్వాలిటీ మోనిటరింగ్ జిల్లా కన్సల్టెంట్ డా.మణికంఠ జిల్లా కలెక్టర్‌ను కలిసి జిల్లాకు లభించిన ఎన్క్వాస్ సర్టిఫికెట్లు గురించి వివరించారు.

## కురుపాంలో ముమ్మరంగా జరుగుతున్న పారిశుద్ధ పనులు



కురుపాం,ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కురుపాం మండల కేంద్రంలోని ప్రదీప్ నగర్ కాలనీ ముందు కల్వర్టు వద్ద విపరీతంగా చెత్త పెరిగిపోవడంతో కాలనీ ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ ఆదిల్, ఈఓ వెంకట్ నాయుడు పరివేక్షణలో జెసిబి తో చెత్తను తొలగించడం జరిగింది.

## ఎంపీడీవోకి వినతిపత్రం అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

మెరకముడిదాం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ఫీల్డ్ అసిస్టెంట్లు తమ డిమాండ్స్ సాధనకు ఎంపీడీవో జి.బాస్కర రావుకి గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా ఏపీవో ఎ.నరేంద్ర కుమార్‌కి గురు వారం వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా వేతనం 26,000 పెంచాలని డిమాండ్ చేశారు. మండల బదిలీలు ఉదోగ భద్రత కల్పించాలని అక్రమంగా తొలిగించిన వారిని విధుల్లోకి చేర్చుకోవాలని అర్హత అనుభవం కలిగిన వారికి ప్రమోషన్ కల్పించాలని రాజకీయ ఒత్తిళ్ళకి తలొగ్గి అక్రమ తొలిగింపులు ఆపాలని మాన్ డేస్ విధానాన్ని రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసి అమలు చేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ రద్దు చేయాలని సమస్యలతో కూడిన వినతపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన

మక్కువ ఏప్రిల్ 10, ప్రభాతవార్త



శక్తి యాప్ పై మక్కువ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఏ. శ్రీనివాసరావు తమ శక్తి టీం సిబ్బందితో శక్తి యాప్ పై అవగాహన కల్పించడానికి మక్కువ జిల్లా పరిషత్ పాఠశాల, మునక్కాయ వలస మోడల్ పాఠశాల, కాశీపట్నం కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యాప్ ముఖ్య ఉద్దేశం అత్యవసర సమయాల్లో మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సిబ్బంది పాఠశాల విద్యార్థులకు అవగాహన పెంచారు. విద్యార్థులతో పాఠశాల సిబ్బందితో శక్తి యాప్ నో వారి మొబైల్ ఫోన్లో ఇన్స్టాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై, సాలూరు ఏ ఎస్ ఐ శ్రీరాములు, ఎం శ్రీనివాసరావు శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా డా.సిహెచ్.చలపతిరావు



పార్వతీపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం నిర్వహించారు. స్థానిక లైన్స్ కళ్యాణ్ మండపంలో జరిగిన ఈ సమావేశంలో లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్.వి.డి.కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్. చలపతిరావును ఎమ్మెల్యే దుస్సాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అభివృద్ధికి మీరంతా సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. గతంలో పనిచేసిన కార్యవర్గా లన్నీ లయన్స్ క్లబ్ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం సంతోషకరమని అన్నారు. నూతన కార్యవర్గం కూడా వాళ్లను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేయాలని అన్నారు. లయన్స్ క్లబ్‌కు కార్పోరేట్ నిధులను తీసుకొచ్చేం దుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షులు డా.చలపతిరావు మాట్లాడుతూ పార్వతీ పురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, పెద్దల, కార్యవర్గ సభ్యుల సహాయ సహకారాలు, అభిప్రాయాలతో, సమిష్టి కృషితో లయన్స్ క్లబ్‌ను ఉత్తరాంధ్రలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు తాను కృషి చేస్తానన్నారు. కమిటీ సభ్యులు బి.చంద్ర శేఖరరావు(బాబు), డా.ద్వారపు రెడ్డి రామ్మోహనరావు, డా.యాళ్ళ వివేక్, చుక్క భాస్కరరావు, డా.భోగి ఈశ్వర రావు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు బి.ఎన్.బి.రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు), పట్టణ ప్రముఖులు టిడిపి నాయకులు లయన్స్ క్లబ్ మాజీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు వాయిదా

కురుపాం,ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరములో 6వ తరగతిలోనికి ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్ష ఈ నెల 20 జరగనున్న పరిక్షను 2కి వాయిదా వేసినట్ల ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం సందర్భంగా 21కు మార్చబడినది. కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గమనిం చాలని తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్స్‌ని డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యుసిఎస్సీ.ఏపి.జివోవి.ఇన్ వెబ్‌సైట్స్ నుండి డౌన్లోడ్ చేసుకోగలరు ఆమె తెలిపారు.

## నూతన విద్యా విధానంకి స్వస్తి పలకాలి..

### గ్రామాల్లో యధావిధిగా పాఠశాలలు కొనసాగించాలి

పాచిపెంట ఏప్రిల్ 10.ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానం పేరుతో గ్రామాల్లో పాఠశాలలను ఎత్తివేసే ప్రయత్నం విరమించు కోవాలని మండల కేంద్రం పాచిపెంటలో సిపిఎం పార్టీ నాయకులు వాళ్ల పోస్టర్లను విడుదల చేశారు. సిపిఎం మండల నాయ కులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఊరు బడిని రక్షించుకుందాం.. పాఠశాలలను మూసివేయొద్దని నూతన విద్యా విధానం పేరుతో ఉన్న ప్రభుత్వ పాఠశా లను మూసివేయడం పేదలకు చదువు లేకుండా చేయడమేనని అన్నారు. ఊరు బడిని రక్షించుకుందాం నూతన విద్యా విధానం వల్ల డ్రాప్స్ పెరిగే ప్రమాదాన్ని ప్రజలకు చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఉన్నారు .విజయవంతంగా నడుస్తున్న ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేసి మూడు నాలుగు ఐదు తరగతులను తరలించడం సరైన పద్ధతి కాదనికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ విధానాల వలన ప్రాథమిక విద్య పూర్తిగా బలహీన పడిపోయి ప్రమాదం ఉందని ఈ పద్ధతి మార్చుకొని ప్రతి పంచా యతీకి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. తెలుగు ఇంగ్లీష్ మీడియంలో కొనసాగించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. దేశమైనా అభివృద్ధి చెందాలంటే పేదలందరికీ విద్య అందాలని అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని విద్యారంగాన్ని కాపాడడంలో ప్రభుత్వం కీలకపాత్ర వహించాలని తెలిపారు.

## నేడు చింతలపేటలో ఏడు కోవెళ్ళ ఆలయ ప్రతిష్ట మహోత్సవం



గుర్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండలంలో చింతలపేట గ్రామంలో నిర్మించిన ఏడు కోవెళ్ళను శుక్రవారం ప్రాణ ప్రతిష్ట చేయనున్నట్టు ఆలయ ధర్మకర్త సంచాన వెంకటరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 నుండి 13 వరకూ మూడు రోజుల పాటు చింతలపేట గ్రామంలోని హై స్కూల్ ఎదురుగా నిర్మించిన ఏడుకోవెళ్ళను అంగరంగ వైభవంగాప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరుగు తుందని ఆలయ ధర్మకర్త తెలిపారు, మూడు రోజులపాటు జరుగు ఈ కార్యక్రమానికి వివిధ సంస్కృత కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమాలకు భక్తులు యావన్మంది విచ్చేసి భగవంతుని అశీస్సులు పొందాలని ఆయన కోరారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మక్కువ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

132/33 కె.వి సబ్ స్టేషన్ బొబ్బిలిలో మెయింటైన్స్ కారణంగా 33 కె.వి మక్కువ సప్లై10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిలిపివేబడును.33 కె.వి ఆల్టర్నేట్ మావూడిపల్లి పైన సప్లై ఇవ్వబడును కావున మక్కువ సబ్ స్టేషన్‌లో అన్ని ఫీడర్లకు 3ఫస్ సప్లై ఉదయం 4గంటల నుండి 10గంటల వరకు ఇవ్వబడును. 11 కె.వి వెంకట బైరి పురం ఫీడర్ పైన ట్రీ కటింగ్ ఉన్నకరణంగా వీబీ పురం, డి శిర్లం గొడైవలస, లోవరకండి గ్రామాలకు సప్లై ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేయబడును.అలానే 33/11 కె.వి ఎర్ర సామంత వలస సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కె.వి మార్కొండ పుట్టి ఫీడర్ పైన ట్రీ కటింగ్ ఉన్నందున 3ఫస్ సప్లై ఉదయం 4గంటల నుండి 8గంటల వరకు ఇవ్వబడును అని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.గోపాలరావు నాయుడు వెల్లడించారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## బెల్లానను సత్కరించిన కమలాకర్



గరివిడి, ఏప్రిల్,10 ప్రభాతవార్త

విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు నార్క్ టెక్ కంట్రోల్ బ్యూరో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకమైన ప్రముఖ న్యాయవాది బెల్లాన రవికి ఫేకర్ పూర్వ జనరల్ మేనేజర్ టి.కమలాకరరావు దుస్సాలువతో సత్కరించి ఆయన సేవలను కీర్తించారు. న్యాయానికి, ప్రజా సేవకు ఆయన నిబద్ధతతో అందిస్తున్న సేవలను కమలాకర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. కొత్త బాధ్యతలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కాంక్షించారు.

## పెన్షన్ కోసం ఎదురుచూసి మహిళ పరలోకానికి



సాలూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

సాలూరు మండలం కూర్మరాజుపేట కు చెందిన ఓ వృద్ధ మహిళ తనకు పింఛన్ వస్తే పూటగడుస్తుందని ఎంతగానో ఎదురుచూసింది కానీ కొత్త పెన్షన్ మంజూరు పై ప్రభుత్వం ఇంకా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో ఆ మహిళకు చూసే దిక్కులేక ఆకలితో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఇంకా పూర్తి వివరాలు కూర్మ రాజుపేటకు చెందిన ఎస్టీ కొండదొర వంజరపు.అన్నపూర్ణ (62) భర్త చనిపోవడంతో చూసేవారు ఎవరూ లేక ఒంటరిగా జీవిస్తుంది. తనకు ఫింఛన్ వస్తే ఎంతో ఆసరాగా ఉంటుందని రెండేళ్లుగా సచివాలయానికి కాళ్లు అరిగేలా తిరుగుతు ఎప్పుడు ఫెన్షన్ దరఖాస్తు చేసుకోవచ్చని సిబ్బందిని అడిగితే అటువంటి సమాచారం తమకింకా రాలేదని చెప్పడంతో నిరాశతో అన్నపూర్ణ వెళ్లిపోయేది. ఆమె జీవనం దుర్భరంగా మారడంతో అకలితో జీవించలేక అలాగే ఎవరిని తిండికోసం అడుక్కోలేక మృతి చెందింది.గురువారం ఉదయం అక్కడ స్థానికులు చందాలు వేసుకుని ఆమె మృతదేహాన్ని ఖననం చేయడం చాల బాధాకరమైన విషయం. అలాగే ఇటువంటి ఘటణలు చోటుచేసు కోకుండా వెంటనే ప్రభుత్వం కొత్త పెన్షన్ల పై నాన్చివేత వైఖరిని వదిలి భర్తలేని ఒంటరి మహిళలకు పింఛన్లు మంజూరు చేస్తారని ప్రజలు కోరుతున్నారు.

## నాటు సారా రహిత మండలంగా తీర్చిదిద్దాలి : ఎంపీపీ అంబళ్ల సుధారాణి

నెల్లిమర్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ అంబళ్ల సుధా రాణి పిలుపునిచ్చారు. నాటు సారా రహిత రాష్ట ంగా తీర్చిదిదేందుకు ప్రభుత్వం రూపొందించిన నవోదయం 2.0 కార్యక్రమం అమలులో భాగంగా మండల స్థాయి కమిటి ఏర్పాటయింది.ఈ కమిటికి అధ్యక్షులుగా ఎంపీపీ అంబళ్ల సుధారాణి, కన్వీనర్‌గా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ ఎం.వెంకటరావు వ్యవహరించగా తహసీల్దార్, ఎంపీడీఓ,సివిల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటి సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి మాట్లాడుతూ నవోదయం 2.0లో భాగంగా నెల్లిమర్ల మండల అధికారులు మండలంలో నాటు సారా తయారీ జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని అన్నారు. ఏఏ గ్రామాల్లో గతంలో నాటు సారా తయారీ జరిగేదో విషయాలుతెలుసుకుని ఆయా గ్రామాల్లో ప్రత్యేక కమిటిలు వేయాలని సూచించారు. ప్రజలను, డ్వాక్రా మహిళలను, యువకులను కమిటిల్లో భాగసాములుగా చేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో నవోదయం 2.0 గురించి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో నెల్లిమర్ల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఎక్సైజ్ సిఐ ఎం.వెంకటరావు, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, హెచ్‌డిటి రవిశంకర్,పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ రమణమూర్తి పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## బొడ్డవర-తాటిపూడిల మధ్య ప్రయాణం డేంజర్..

### వార్తలో ఈశీర్షికను ప్రచురించి ఏడాది కావస్తోంది.. కానీ దారిదోపిడీలు జరుగుతూనే ఉన్నాయి.. పోలీసుల నిఘా కరువు.. భయాందోళనలో ప్రయాణీకులు..



శృంగవరపుకోట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండలంలోని "బొడ్డవర-తాటిపూడిల మధ్య ప్రయా ణం డేంజర్" అని వార్తలో ఈశీర్షికను ప్రచురించి ఏడాది కావస్తోంది. దీనిపై పోలీసులు దృష్టి సారించక పోవడంతో దారిదోపిడీలు ఏడాది నుంచి ఇప్పటి వరకు కొనసాగుతునే ఉన్నాయి.గత ఏడాది ఈప్రాంతంలో మోటారు సైకిళ్లపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను దారి దోపిడీ దొంగలు ఆపి వారి వద్ద సెల్ ఫోన్లు,నగదును అపహరిం చుకు పోయారు. మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న ఒక ఫ్యామిలీని దారి దోపిడీ దొంగలు ఆపే ప్రయత్నం చేశారు. అయితే ఆ ఫ్యామిలీ ఏదోవిధంగా తప్పించుకుని బయట పడినట్లు తెలిసింది. జరిగిన నాలుగు ఘట నలు మధ్యాహ్నం, రాత్రి వేళల్లో జరిగినట్లు తెలిసింది.అప్పట్లో ఈవిషయాన్ని పోలీసులు దృష్టికి వెళ్లినా చర్యలు చేపట్టలేదనే ఆరోపణలు వినపించాయి.ఇక అదే ఘటన బుధవారం నాడు చోటుచేసుకుంది.గంట్యాడ మండలం బోనంగి గ్రామానికి చెందిన ముప్పన సత్యనారాయణ మోటారు సైకిల్ పై బొడ్డవర వైపు వస్తుం డగా నలుగురు వ్యక్తులు రెండు మోటారు సైకిల్‌పై వచ్చి సత్యనారాయణను ఆపి ఆయన వద్ద నగదును లాక్కునే ప్రయత్నం చేశారు. సత్యనారాయణ తన జేబును గట్టిగా పట్టుకొని పెద్ద కేకలు వేయడంతో దోపిడీ దొంగలు సత్యనారాయణను పిడిగుద్దులతో గాయపరిచి తుప్పల్లోకి నెట్టివేసి ఆయన వద్ద ఉన్న సెల్ ఫోన్ లాక్కొని పరారయ్యారు.ఇవి బొడ్డవర-తాటిపూడిల మధ్య వరుసగా జరుగుతున్న దారి దోపిడీ ఘటనలు బొడ్డవర-తాటిపూడిల మధ్య ప్రాంతం నిర్మానుష్యంగా ఉండడంతో దొంగలు ముసుగులు వేసుకుని దారి దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. పగలు, రాత్రి తేడా లేకుండా దోపిడీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## ఘనంగా పడాల అరుణ జన్మదిన వేడుకలు

గజపతినగరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మాజీ మంత్రి, జనసేన పి.ఎ.సి సభ్యురాలు పడాల అరుణ జన్మదిన వేడుకలు గురువారం ఆమె స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. ముందుగా ఆమె వెంకటాపురంలోని శిరిడి సాయి మందిరంలో బాబాని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. జన సైనికులు, నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కేరింతలు నడుమ కట్ చేశారు. పడాల అరుణకు శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునగాల జగన్, పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాడ మోహన్రావు. నాయకులు సౌమిత్రి త్రివేది, మండల లక్ష్మనాయుడు, తాళ్లపూడి కృష్ణ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్టుబడులు పెట్టేందుకు ఏపికి తరలి రండి

### అమెరికా పెట్టుబడిదారులకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి విజ్ఞప్తి



భోగాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, రాష్ట్రాభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన అంతర్జాతీయ పర్యటనలో భాగంగా ఏప్రిల్ 9న అమెరికాలోని ఒహాయో రాష్ట్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణాన్ని పుంజించేలా, పి4 మోడల్ (పీపుల్-పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్‌షిప్) ద్వారా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూ, రాష్ట్రంలోని విభిన్న రంగాల్లో పెట్టుబడుల అవసరాన్ని ఉద్ఘాటించారు. ఆధునిక పారిశ్రామిక వృద్ధి, ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ కనెక్టివిటీ, రూరల్ అండ్ అర్బన్ మోడల్ టౌన్‌షిప్‌లు, అత్యాధునిక విద్యా, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుతో పాటు, గ్రీన్ ఎనర్జీ, క్లీన్ వాటర్ సప్లై ప్రాజెక్టులు, మెట్రో-లైటు, రోడ్డు నెట్‌వర్క్ అభివృద్ధి వంటి రంగాల్లో భాగస్వామ్య పెట్టుబడుల ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం నడుస్తోందని తెలిపారు. ఈ విజన్‌కు అనుగుణంగా, నెల్లిమర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పటంలో ముందుకు నడిపేందుకు ప్రవాస భారతీయులు, పారిశ్రామికవేత్తలు, నూతన టెక్నాలజీ వ్యవస్థాపకులు కలిసి తమతో ముందడుగు వేయాలని ఎమ్మెల్యే నాగ మాధవి అమెరికాలోని పెట్టుబడుదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భర్త, జనసేన నాయకుడు లోకం ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

## ఇల్లు స్థలాలు మంజూరు చేయాలి

దత్తిరాజేరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం గ్రామంలో మూడో రైల్వే లైన్ కొరకు 28 మంది ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇల్లు స్థలాలు మంజూరు చేసి పునరావాసం కల్పించాలని. టిడిపి నాయకులు గేదెల రామ సత్యం బాధితులు చిల్లా గోవిందతో కలిసి బొబ్బిలి ఆర్డీవో కార్యాలయంలో రామ్మోహన్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేశారు ఆయన స్థానిక విలేకరితో మాట్లాడుతూ ల్యాండ్ ఎక్విజేషన్ చేసినప్పుడు రెవెన్యూ అధికారులు ఇల్లులు కోల్పోయిన బాధితులకు ఇల్లు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఇల్లు స్థలాలు ఊసే లేకపోవడంతో మా కుటుంబాలు రోడ్డున పడ్డాయని వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని బాధితులు ఆర్డీవో ముందు మొరపెట్టుకున్నారు. ఆయన వెంటనే స్పందించి ఫైల్ రెడీ చేస్తామని హామీ ఇచ్చారు.

## డా.అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష ఈ నెల 13న

### గురుకుల ప్రిన్సిపాల్ ఉషారాణి వెల్లడి



నెల్లిమర్ల,ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఇక్కడ వేణుగోపాలపురంలోని డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ నెల 13న 5వ తరగతి, ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలోనికి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి గురువారం తెలిపారు. ఆ రోజున ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 5వ తరగతి వారికి, మద్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ఇంటర్మీ డియేట ప్రథమ సంవత్సరం వారికి ప్రవేశ పరీక్షలు నిర్వహించేందుకు సిద్దం చేసినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా ఈ పరీక్ష ఓఎంఆర్ షీట్ విధానంలో ఉంటుందని, ఓఎంఆర్ షీట్ బబుల్ చేసేందుకు కేవలం బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. 5వ తరగతి, ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరం పరీక్ష హాల్ టిక్కెట్లు హెచ్‌టిటిపి: ఎపిబిఆర్‌ఎజిసిఈటిట.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ సైట్ నందు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్ష కే ంద్రానికి ఒక గంట ముందు హాజరు కావాలని ఆమె సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులు సంబంధిత విద్యార్థిల యొక్క ఆధార్ కార్డు తీసుకురావాలని ప్రిన్సిపాల్ ఉషారాణి సూచించారు.

## ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో నీరు, నీడ కరువు

గరుగుబిల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రస్తుతం రోజురోజుకు ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగముగా ఆయా గ్రామ పంచా యతీల్లో పనులు జరుగుతున్న ప్రదేశంలో నీరు నీడ ఏర్పాటు చేసిన దాఖలాలు కనబడటం లేదు. వాస్త వానికి ప్రస్తుతం ఎండలు తీవ్రత పెరుగుతుండడంతో పనులు జరిగే ప్రదేశంలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు,ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులు ఉండేందుకు వీలుగా తాత్కాలిక టెంట్ లను నీడ నిమిత్తం ఏర్పాటు చేయాల్సి ఉంది. అయిన ప్పటికీ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలోని ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని పలువురు అంటు న్నారు. ఆయా గ్రామ పంచాయతీ లకు ఉన్నతాధికారులు నిర్దేశించిన మేరకు పనులు పరిశీలనకు వెళు తున్న ప్రోగ్రాం అధికారి (ఎంపిడిఓ) కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు పేర్కొంటున్నారు ప్రోగ్రాం అధికారి పనులు పరిశీలనకు వెళుతున్న సమయంలో సంబంధిత సాంకేతిక సహాయకులు (టెక్నికల్ అసిస్టెంట్ లు) పనులు జరుగుతున్న ప్రదేశంలో ఉండకపోయినప్పటికి ఎందుకు రావడం లేదన్న అడిగిన దాఖలాలు లేవని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకుని ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పిం చేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పలువురు అంటున్నారు.

## ఘనంగా హోమియోపతి పితామహుడు జయంతి



కవిటి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

హోమియోపతి వైద్య పితామహుడు క్రిస్టియన్ ఫెడరిక్ శామ్యూల్ హనీమాన్ 270 జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జగతి శివాలయం ఆవరణలో ఉన్న క్రిస్టియన్ ఫెడరిక్ శామ్యూల్ హనీమాన్ విగ్రహానికి సోంపేట ఎంపీపీ, ప్రముఖ హోమియో వైద్యులు నిమ్మన దాసు, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యులు దుర్గాప్రసాద్ పట్నాయక్, అనురాధ సుబ్బారెడ్డి, గోవింద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రమణమూర్తికి ఐఆర్‌సిఎస్ మెడల్‌తో సత్కారం




కవిటి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు కవిటి మండలం ఎర్రగోవిందపుట్టుగకు చెందిన ఈపరి రమణమూర్తిని 2006 సంవత్సరం నుంచి నేటి వరకు తమ సంస్థ ద్వారా రక్తదాన సేవలకు గాను 23సార్లు రక్తదానం చేసినందుకు ఐఆర్‌సిఎస్ మెడల్‌తో సత్కరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించాలి



కంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కంచిలి మండల విద్యాశాఖాధికారి సప్పటి శివరామప్రసాద్ అన్నారు. గురువారం జలంత్రకోట పంచాయతీ పరిధిలో చోట్రాయిపురం, ఉప్పరిపేట, చిలకలమెట్ట, పోటిగుడ్డి గ్రామాల నుంచి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న పనులకు హాజరైన మహిళలు, పెద్దలు పని చేస్తున్న ఊరికి దూరంలో ఉన్న బొడ్డచెరువు దగ్గర, చోట్రాయిపురం ఎంపీపీ స్కూల్ హెచ్ఎం మడ్డు తిరుపతిరావు మాస్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న వివిధ పథకాలు గురించి, విద్యార్థుల యొక్క శారీరక, మానసిక వికాసం గురించి సూచనలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం మెనూ గురించి మండల విద్యాశాఖాధికారి సప్పటి శివరాంప్రసాద్ వివరించారు. ఈ సమావేశంకు హాజరైన చాలా మంది తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో నాలుగు గ్రామాల ఉపాధిహామీ పథకం కూలీలు మరియు సిఆర్‌ఎంటీలు వజ్జ శేఖర్, యారడి దీనబందు, చల్ల లింగమూర్తి మాస్టర్ పాల్గొన్నారు.

## మేఘవరంలో ఉపాధి పనులు ప్రారంభం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మేఘవరం పంచాయతీ పరిధిలోని సూరాడవానిపేట పాత మేఘవరం గ్రామాల్లో ఉపాధి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ ప్రతినిధులు పరపటి రాజశేఖర్‌రెడ్డి, వంక సోమేశ్వరరావు, సూరాడ ధనరాజు, తెలుగు యువత ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు ఆధ్వర్యంలో పనులు ప్రారంభం అయ్యాయి. మరిడమ్మ చెరువు, తంపర చెరువుల్లో పనులు ప్రారంభించి వేతనదారులకు పనులు అందించారు. పంచాయతీలో ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి సిబ్బందికి పంచాయతీ ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సిబ్బంది, వేతనదారులు పాల్గొన్నారు.

## డ్రామా జూనియర్స్ ప్రారంభం

గార, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

చిన్నారుల్లోని ప్రతిభను వెలికి తీస్తూ ప్రేక్షాదారణతో విజయవంతంగా 7 సీజన్లు పూర్తి చేసుకున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ కొత్త సీజన్ 8 ఏప్రిల్ 12న ప్రారంభం కానుందని, ప్రతి శనివారం రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రేక్షకులు హృదయాలను గెలుచుకున్న డ్రామా జూనియర్స్ 8వ సీజన్‌తో మరోసారి ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమైందని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పిల్లల్లో దాగున్న నటనా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశ్యంతో కొత్త సీజన్‌ను ప్రారంభిస్తోంది. ఈ షోను యాంకర్ సుధీర్ హోస్ట్ చేయనున్నారు.

## వంజంగిలో సీతారామస్వామి మందిర ప్రతిష్ట.. 13న సీతారామ కళ్యాణం

ఆముదాలవలస, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

శ్రీహనుమత్ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామి మందిర ఉత్సవ విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం మండలంలోని వంజంగి గ్రామంలో శుక్రవా రం నుంచి 13వ తేదీ ఆదివారం వరకు నిర్వహించ బడునని ఆలయ పునర్ని ర్మాణ కర్త, జెడ్పీటీసీ బెండి గోవిందరావు తెలిపారు. శుక్రవారం ఉదయం విగ్రహ ఊరేగింపు పతాక ప్రతిష్ట, నీరాజనం, మంత్రపుష్పం లు, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 12వ తేదీ శనివారం మంత్రజపములు, షోడశోపచార పూజలు, అష్టదిగ్బంధన, మూలమంత్ర వాహనములు నీరాజనాలు ఉంటాయన్నారు. ఆదివారం 13వ తేదీ జయాది హోమములు, మూల మంత్ర హోమములు, నిజరూప, సర్వదర్శనములు శ్రీసీతారామ కళ్యాణ పూర్ణాహుతి జరుగుతుందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు వివరించారు. కళ్యాణం చేయు దంపతులు కమిటీ వారిని సంప్రదించి పూజా సామాగ్రితో హాజరు కావాలని తెలిపారు.



## వండవలో చుక్కల దుప్పి మృతి



వీరఘట్టం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని వండువ గ్రామంలో గురువారం రాత్రి అనుమానాస్పదంగా చుక్కల దుప్పి మృతి చెందింది. వండువ గ్రామానికి ప్రారంభంలో మృతి చెందిన ఈ దుప్పిని తెల్లవారి గ్రామ ప్రజలు చూసి ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. ఇదే సమాచారాన్ని అటవీశాఖ సిబ్బందికి తెలియజేశారు. మెడపైన పెద్దపెద్ద ఘాట్లు ఉండడంతో ఈ దుప్పిని ఎవరైనా వేటాడారా లేదా ఇంకేమైనా జరిగిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వండవకు తూడి గ్రామాల మధ్య సుమారు 132 ఎకరాల విస్తీర్ణంలో జీడి తోటలు ఉన్నాయి. ఈ తోటల్లో చుక్కల దుప్పులు, జింకలు అనేకం ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో కొన్ని జింకలు మృత్యువాత పడ్డాయి. అయితే ఎవరైనా వేటాడారా, ఆ వేటకు ఈ జింక బలైందా ఇంకా ఏ కారణం చేత అయినా మృతి చెందిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మృతి చెందిన దుప్పిని వీరఘట్టం పశువైద్యశాఖ అధికారి డాక్టర్ పి.చైతన్య శంకర్ పోస్టుమార్టం నిర్వహించి, అనుమానంగా ఉన్న కొన్ని భాగాలను ల్యాబ్‌కు పంపించారు. ఈ ల్యాబ్ రిపోర్టు వస్తే గాని ఏ కోణంలో మృతి చెందింది అనేది తేటతెల్లం కానుంది. జింక మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే ఫారెస్ట్ డిఆర్ఓ రవికుమార్ దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించండి



కంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రిన్సిపాల్ జగదీష్ ఆధ్వర్యంలో సిబ్బంది కంచిలి మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నామమాత్రపు ఫీజులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రికార్డ్స్, బ్యాగ్స్, జేఈఈ, నీట్ మెటీరియల్స్ ప్రభుత్వమే అందిస్తుందని అనా్రు. కళాశాలలో తరగతి గదులు, ప్రయోగశాలలు, మినరల్ వాటర్, నీట్ అండ్ క్లీన్ బాయ్స్ గర్ల్స్ వేర్వేరు టాయిలెట్స్, కరెంట్స్, ఫ్యాన్స్, లైట్లు, క్రీడలు, గ్రంథాలయం మొదలైన ఎన్నో సదుపాయాలు ఉన్నాయని, భవిష్యత్తుపై భరోసా ఇచ్చేవి ప్రభుత్వ జూనియర్ కళాశాలలేనని వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలి : మాజీ ఎంపీపీ రామకృష్ణ



కోటబొమ్మాళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

విశాలమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవం, అర్హతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కలిగి ఉన్న ప్రభుత్వ పాఠశా లల్లో తమ పిల్లలను చదివించాలని మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ అన్నారు. గురువారం మండలం తిలారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని ర్యాలీ నిర్వహించారు. బడిఈడు పిల్లలు ఉన్న ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సంక్షేమం, విద్య, తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ పాఠశాల మోడల్ ప్రైమరీ పాఠశాలగా మారుతుందని, ఒక్కో తరగతికి ఒక్కో ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందుతుందని రామకృష్ణ వివరించారు. అనంతరం పలువురు విద్యార్థులను పాఠశాలలో జాయిన్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ఎస్ఎస్ నాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డుదారులు అలర్ట్

### -ఈ నెల 30లోగా ఈకేవైసీ చేయించుకోండి

వీరఘట్టం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఉన్నవారిని అలర్ట్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌కార్డులో పేరు ఉండి, ఈకేవైసీ చేయించుకోని వారు ఈ నెల 30లోగా ఆ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్, ఎండీయు వాహనంలో ఈపాస్ మెషిన్ అందుబాటులో ఉంటుంది. అందులో లబ్ధిదారులు రేషన్‌కార్డు వివరాలు నమోదు చేస్తే చాలు. కుటుంబ సభ్యుల వివరాలు ఈజీగా తెలుసుకోవచ్చు. ఒకవేళ పోస్ మెషిన్‌లో ఎర్రరంగు బాక్స్‌లో పేర్లు ఉంటే ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లుగా గుర్తించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆకుపచ్చ రంగులో ఉంటే వారి ఈకేవైసీ పూర్తయినట్లే లెక్క. అప్పుడు వారు రెడ్ కలర్ గడిలో పేరు ఉన్నవారు వేలిముద్ర వేస్తే చాలు ఈకేవైసీ పూర్తవుతుంది. ఒకవేళ లబ్ధిదారులు ఈకేవైసీ వివరాలు తెలుసుకోవాలంటే వెంటనే గూగుల్ వెబ్ బ్రౌజర్‌లో ఈపీడిఎస్1 అని నమోదు చేసి ఎంటర్ చేయాల్సి ఉంటుంది, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్సూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయ్స్ ఏపీ అనే సైట్‌లోకి వెళ్లాల్సి ఉంటుంది. రేషన్‌కార్డు సెక్షన్‌లో 6 రకాల ఆప్షన్లు న్యూ అనే పేరుతో ఉంటే ఈపీడిఎస్ అప్లికేషన్ సెర్చ్, రైస్ కార్డ్ సెర్చ్ రెండు ఆప్షన్లలో ఒకదానిపై క్లిక్ చేసి రేషన్‌కార్డు నెంబర్ నమోదు చేయగానే అందులో ఉన్న వారిపేర్లు వస్తాయి. ఈ పేర్లు ఎదురుగా సక్సెస్ లేదా ఎస్ అని ఉంటే వారి ఈకేవైసీ పూర్తి చేసినట్లే. అలా లేకుండా ఇంకేమైనా ఉంటే ఈకేవైసీ చేయించుకోవల్సి ఉంటుంది. డీలర్/రేషన్ బండి దగ్గర ఈ పోస్ యంత్రంలో వేలిముద్ర వేసి ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి ఈ నెల 30 డెడ్‌లైన్‌గా విధించారు. ఐదేళ్లలోపు వారికి, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఈకేవైసీ అవసరం లేదు. మిగిలిన అందరూ ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సిందేనని అధికారులు సూచిస్తున్నారు.

## కొత్తరోడ్డు ఆవరణలో ఆక్రమణలు..

### చోద్యం చూస్తోన్న పంచాయతీ అధికారులు

ఆముదాలవలస, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

అక్కివరం పంచాయతీ పరిధిలో కొత్త రోడ్డులో గల ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో కాలువ కప్పేసి గట్లు ఆక్రమించి, అధికార పార్టీ నాయకులు ఆక్రమణలు చేసేందుకు ఏకంగా కాలువ గట్టునే రోడ్డుగా చేసేశారు. దీంతో ఎగువ నుంచి పొలాల నుంచి దిగువ పొలాలకు, వరదలు తుపాన్లు వచ్చినప్పుడు కాలువ కప్పేయడంతో నీరు వెళ్లేందుకు అవకాశం లేదని భవిష్యత్తులో విజయవాడ మాదిరిగా ఈ ప్రాంతం ముంపు గురై ప్రమాదం ఉందని సాగునీటి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో వుండడంతో విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, గృహాలు పెద్దసంఖ్యలో వెలుస్తున్నాయి. ఈ అక్రమాలపై దృష్టి సారించవల్సిన సచివాలయ సిబ్బంది, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో ఇక్కడ ఆక్రమణలు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించి రానున్న భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని ఆక్రమణలు తొలగించాలని పరిసర ప్రాంత రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఓబీసీ సాధనకు కృషి చేస్తా : బోయిన గోవిందరాజులు



కంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఓబీసీ సాధనకు తన వంతు తీవ్ర కృషి చేస్తానని ఓబిసి సాధన సమితి అధ్యక్షులు బోయిన గోవిందరాజులు అన్నారు. గురువారం కంచిలిలో కళింగ కోమటి వైశ్య పట్టణ అధ్యక్షులు ఇప్పిలి ప్రవీణ్‌కుమార్ స్వగృహంలో స్థానిక కళింగ వైశ్యులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లి బీసీ సాధించుకుని వచ్చామని, ఇప్పుడు ఓబీసీ కోసం రాష్ట్రంలో కళింగ కోమటి పెద్దలతో కలిసి కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి ఓబీసీ కోసం సాధించేందుకు తీవ్రమైన ప్రయత్నాలు సాగిస్తున్నామని అన్నారు. దీని కోసం రాష్ట్ర కళింగ కోమట్లు ఎంతో సహకరిస్తున్నారని చెప్పారు. అలాగే కంచిలిలో కళింగ వైశ్యులు కలిసికట్టుగా ఉంటూ సంఘ బలోపేతం కోసం శ్రమిస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు. తక్కువ సమయంలో సంఘం ఎంతో అభివృద్ధిలోకి తీసుకుని వెళ్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంచిలి కళింగ వైశ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




ఆముదాలవలస, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

బెలమం గ్రామంలో యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. తాడివలస ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ టి.అంకాల్ మాట్లాడుతూ సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 1930 ఎపి వై అటల్ పెన్షన్ యోజన పథకం 18 నుంచి 40 సంవత్సరాలు పైబడిన వ్యక్తులకు పెన్షన్ అనేది వెయ్యి నుంచి 5000 వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే పిఎంజెజెవై, పిఎంయసిబివై ఇన్సూరెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్‌మాన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డు వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశారు. సోషల్ సొసైటీ ట్రాన్స్‌ఫర్మేషన్ సిబ్బంది చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను), జిల్లా కోఆర్డినేటర్ ఎ.హరినాథ్, లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్‌సి సువ్వారి రవిబాబు, సీఎఫ్ వి.పావని, బిసి బి.జగ్గమ్మ, సిఎఫ్ఎల్ సిబ్బంది బొడ్డేపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆర్డీఓ పరిశీలన



నందిగాం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని లట్టిగాంలో ఉన్న జగనన్న కాలనీని పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. లేఅవుట్‌లోని ఇంటి నిర్మాణాలపై ఆరా తీశారు. నిర్మాణాలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కోమటూరు పరిధిలోని బౌండరీలో ఉన్న భూములను పరిశీలించారు. ఈయనతో పాటు డిటి రామారావు, మండల సర్వేయర్ హనుమంతరావు, ఆర్ఐ సింహాచలం, విఆర్ సురేష్ ఉన్నారు.

## చెట్టుపై నుంచి జారిపడి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి

నరసన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం లుకలాంలో చింత చెట్టుపై నుంచి జారి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి చెందాడు. బొత్స శ్రీరాములు (52) మంగళవారం చింతచెట్టు ఎక్కి కాయలు కోస్తుండగా కింద పడ్డాడు. స్థానికులు గమనించి నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఉపాధ్యాయునికి లాప్‌టాప్ బకరించిన అమెజాన్

సంతబొమ్మాళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తాడేల లోకేశ్వరరావుకు అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ నిర్వహించిన కోర్సులో లోకేశ్వరరావు ఉత్తరాంధ్రలో మొదటి పది స్థానాల్లో నిలిచి చక్కని ప్రతిభ కనబరిచారు. తాను పొందిన లాప్‌టాప్‌ను తన పాఠశాలలో పేద విద్యార్థులకు సాంకేతిక విద్య నైపుణ్యాలు అందించే సదుద్దేశంతో పాఠశాలలో ఉపయోగించాలని కోరుతూ హెచ్ఎం రామకృష్ణ అందించారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావును ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

### -పెద్దకొజ్జిరియా గ్రామంలో విషాదఛాయలు

కంచిలి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



మండలం పెద్దకొజ్జిరియా గ్రామానికి చెందిన కౌలు రైతు అప్పులబాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కంచిలి ఎస్సై పారినాయుడు పేర్కొన్నారు. కేసు నమోదు వివరాలు ప్రకారం రైతు బల్లెడ నరసింహమూర్తి (55) జీడి, మామిడి, వరి గత నాలుగు సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నాడు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేయడంతో నష్టాల బారిన పడ్డాడు. దీంతో అప్పులు బాధ తాళలేక బుధవారం తోటకి వెళ్తానని ఇంటి వాళ్లకు చెప్పి ఎంతకీ తిరిగి రాకపోవడంతో రాత్రి 11 గంటలకు కుటుంబ సభ్యులు వెతకగా బొడ్డ కృష్ణకుమార్ తోటలో పురుగుల మందు తాగి చనిపోయినట్లు తెలిపారు. మృతుని మృతదేహానికి పోస్టుమార్టం చేశారు. మృతుని భార్య నీలవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈ నెల 22న టెన్త్ ఫలితాలు విడుదల..?

జలుమూరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదల తేదీ ఫిక్స్ అయినట్లు సమాచారం. ఈ నెల 22 లేదంటే 25 తేదీలోపల ఫలితాలు విడుదల అవుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయని సమాచారం.

# వేసవి తాపం

**తీవ్రమైన ఎండలవల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయి. సెలవుల్లో హుషా రుగా ఉండాలంటే ఆనందంగా ఉండేం దుకు ఆరోగ్యాన్ని సంరక్షించు కోవాలి. ముఖ్యంగా డీహైడ్రేషన్, ఫుడ్‌పాయిజనింగ్ విషయాల్లో వేసవిలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండా కాలంలో వచ్చే చిక్కులను అధిగ మించాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడమే మేలు.**



ఎండాకాలంలో చెమట ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా శరీరం నీళ్ళు, మినరల్స్‌ను కోల్పోతుంది. ఇలాంటప్పుడు తగినన్ని మంచినీళ్లు తాగకపోతే డీహైడ్రేషన్ తలెత్తుతుంది. దీంతో తలతిప్పడం, తలనొప్పి, అలసట, చర్మం పొడిబారడం వంటివి బాధిస్తాయి. కాబట్టి దాహంగా అనిపించనప్పటికీ రోజంతా వీలైనన్ని సార్లు నీళ్లు తాగుతూ ఉండాలి. పుచ్చకాయ, కీరదోస, నారింజలాంటివి ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. కెఫీన్, ఆల్కహాల్ మోతాదుకు మించి తీసుకోకూడదు. ఇవి డీహైడ్రేషన్ సమస్యను తీవ్రం చేస్తాయి. ఎండలో బయటికి వెళ్లేటప్పుడు ఓ నీళ్ల బాటిల్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలి. ఎండలో ఎక్కువసేపు ఉంటే చర్మం కందిపోవడం, దద్దుర్లు, చెమటకాయలు సహా ఎన్నో చర్మ సమస్యలు వస్తాయి. అందువల్ల బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి ఎస్‌పిఎఫ్ 30, అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్ అప్లయ్ చేసుకోవాలి. తేలికైన, గాలి ధారాళంగా వచ్చే కాటన్ దుస్తులు ధరించాలి. దీంతో చెమట అంతగా పట్టదు. ఫంగల్ ఇన్ఫెక్షన్లు సోకకుండా చల్లటి నీళ్లతో స్నానం చేయాలి. చర్మం కమిలినప్పుడు చికిత్స కోసం అలోవెరా జెల్ కానీ, ఏదైనా కూలింగ్ మాయిశ్చరైజర్ కానీ వాడాలి. డీహైడ్రేషన్, అధిక చెమట మూత్రం పరిమాణాన్ని తగ్గిస్తాయి. ఇది మూత్రనాళంలో బ్యాక్టీరియా ముప్పును పెంచుతుంది. దీంతో మూత్రనాళ ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. స్త్రీలు మరీ జాగ్రత్తగా ఉండాలి. శరీరం నుంచి టాక్సిన్లు బయటికి వెళ్లడానికి నీళ్లు, ఫ్లూయిడ్స్ తాగుతూ ఉండాలి. పబ్లిక్ టాయిలెట్ ఉపయోగిస్తే ఆ తర్వాత శరీర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మూత్రాన్ని ఎక్కువసేపు ఉగ్గబట్టుకోకూడదు. బ్యాక్టీరియా నివారణ కోసం వదులుగా ఉండే కాటన్ అండర్‌వేర్‌ను ధరించడం మంచిది. ఎండలో ఎక్కువసేపు గడిపితే తలతిప్పడం, వికారం, అధిక చెమటలాంటి సమస్యలు తలెత్తుతాయి. దీంతో చాలా వంది వడదెబ్బకు గురవుతారు. ఈ పరిస్థితి రాకుండా ఎండ బాగా ఉండే మధ్యాహ్నం సమయం నుంచి సాయంత్రం వరకు బయటికి వెళ్లకుండా ఉండేలా చూసుకోవాలి. ఇటువంటి కొన్ని కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎండాకాలాన్ని అధిగమించవచ్చు.

**చెలి చిట్కా**

వేడిచేసిన కప్పు పాలల్లో ఒక స్పూను మిరియాల పొడిని కలిపి రెండు పూటలా తీసుకుంటే జలుబు త్వరగా తగ్గుతుంది.

# ఆహారంతో సమతుల్యత

వయసు పైబడినా ఆరోగ్యంగా ఉండేలా చాలా కాలంగా పరిశోధనలు జరుగుతునే ఉన్నాయి. ఎలాంటి దీర్ఘవ్యాధుల బారిన పడకుండా వృద్ధాప్య జీవితాన్ని కొనసాగించేలా ఉండడమన్నది ఎవరికైనా కష్టమైన సమస్యే. తీసుకునే ఆహారం వల్ల ఏమైనా ప్రయోజనం ఉంటుందా అనే దిశగా పరిశోధనలు చేశారు శాస్త్రవేత్తలు. అయితే అందుకు పరిశోధనల్లో పరిష్కారం దొరికిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆహారం వృధ్యాప్యాన్ని ఎలా నిర్ణయిస్తుందో నిర్ధారించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. ఎక్కువ కాలం బ్రతకడం కోసం అని కాకుండా వయసు మీరిన కాలంలో ఆరోగ్యసమస్యలు లేకుండా ఉండేలా జీవించాలనేది అత్యంత ప్రాధాన్యం. సమతుల్య ఆహారం, దీర్ఘాయువు,మెదడు పనితీరుతో సహా మొత్తం ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుతుందని నిపుణులు అంటున్నారు. పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు మంటను తగ్గించడానికి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి శారీరకవిధులకు మద్దతు ఇవ్వడానికి సహాయపడతాయని చెప్పారు. అందుకు 30 ఏళ్ల లోపు వయసువారిపై చేసిన పరిశోధనలో ఆహారపు అలవాట్లను గమనించినట్లు తెలిపారు. వారు తీసుకున్న ఆహారం వారి 70 ఏళ్ల వయసులోను ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో నిర్ధారించామని వివరించారు. ఈ క్రమంలోనే ఆరోగ్యకరమైన వృద్ధాప్యజీవితం కోసం తీసుకోవాల్సిన సరైన ఆహార విధానాలను గుర్తించినట్లు చెప్పారు. దాన్ని ఆరోగ్యకరమైన సూచికగా నిర్ధారించారు. ఈ విధమైన ఆహారాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కూడా స్పష్టంగా చెప్పారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, గింజలు, చిక్కుళ్లు, ఆరోగ్యకరమైనకొవ్వులు తదితరాలు మంచివని చెప్పారు. అదేసమయంలో నాణ్యమైన మాంసం, ప్రాసెస్ చేసిన ఆహారాలు, శుద్ధిచేసిన ధాన్యాలు, అధిక సోడియం తదితరాలను నివారిస్తే మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలను పొందగలరని అన్నారు. ఈ ఆహారపు అలవాట్లకు కాస్త దగ్గరగా ఉన్నవారు 70లలో మెరుగైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకున్నట్లు వివరించారు. ఇలాంటి కొన్ని ఆరోగ్యసూత్రాలు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించేందుకు సహకరిస్తాయి. అందుకోసం వివిధ రకాల రంగురంగుల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, అసంతృప్త కొవ్వులు తదితర ఆహారపు అలవాట్లు ప్రాధాన్యత ఇస్తే 70లలో ఏ చీకు చింతా లేకుండా హాయిగా ఉండవచ్చునని పరిశోధకులు స్పష్టం చేశారు.



# నిస్సత్తువకు కివీ నీళ్లు

సపోటా, ద్రాక్ష, కమలా ఇలా ఆయా కాలాల్లో దొరికే పండ్లు నానబెట్టిన నీళ్ల గురించి తెలుసు కదా. కివీ వాటర్ కూడా ఆరోగ్యపరంగా ఉపయోగపడుతుంది. తాజా ఉండే నాలుగు కివీ పండ్లను తీసుకుని పైన చెక్కు తీసి వాటర్ జగ్గులో లీటర్ నీళ్లు తీసుకోవాలి. కివీ పండ్లను చక్కటి ముక్కలుగా కట్‌చేసుకుని పెట్టుకోవాలి. వాటిలో కొన్ని పండ్ల ముక్కలను తీసుకుని మెత్తగా చేసి నీళ్లలో కలపాలి. ఆ నీళ్లలో కొన్ని తాజా పుదీనా ఆకులను నలిపి వేయాలి. ఆ నీటిని ఒక గంట పాటు పక్కన పెట్టాలి. తర్వాత వాటిని చల్లగా కావానుకుంటే కొంతసేపు ఫ్రిజ్‌లో పెట్టి తీసి ఆతర్వాత అయినా తాగవచ్చు. కివీ పండ్లు కచ్చావి కాకుండా మరీ పండిపోయినవి కాకుండా పక్వానికి వచ్చిన పండ్లను ఎంచుకుంటేమంచిది. వీటిని రాత్రి ఫ్రిజ్‌లో పెట్టి, ఉదయం తీసి ఇలా తయారుచేసుకోవచ్చు. ఈ నీళ్లు తాగటం వల్ల అజీర్తి బాధ తొలగుతుంది. ఆకలి మందగింటం లాంటి సమస్యలు రావు. బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. రోగనిరోధకశక్తి పెంచుతుంది. శరీరంలో చేరిన విషపదార్థాలను హరిస్తుంది. శక్తి చేకూరుతుంది. నిస్సత్తువ తగ్గుతుంది. రక్తపోటు క్రమబద్ధంగా ఉంటుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం ఉండదు. కంటిచూపు మెరుగవుతుంది. ఎముకలకు పటుత్వం చేకూరుతుంది. కివి పండ్లు చేర్చిన నీరు రుచిగా ఉంటుంది. కాబట్టి పిల్లలు కూడా ఇష్టంగా తాగుతారు.



# గర్విస్తే పతనం తప్పదు!

ధనం సంపాదించటం కోసం మానవులు అనేక పాపాలు, మోసాలు చేస్తుంటారు. సంపాదించిన ధనంతో ఘోరాలు, అకృత్యాలు చేస్తూ ఇతరులకి హాని కలిగిస్తుంటారు. తాము ధనవంతులమనే గర్వంతో విర్రవీగుతూ దరిద్రులను చిన్నచూపు చూస్తుంటారు. అందరూ కాకపోయినా ఈ రోజుల్లో ఇలాంటి వారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. అయితే ధనమున్నది చంచలమైనది అది ఒకచోట స్థిరంగా ఉండదు. ఉన్నా కూడా ఒక్కొక్కసారి ఉపయోగపడదు. ఆయువు తీరిన మనిషి కోసం ఎంత ధనం ఖర్చుపెట్టినా వృథా. అలాగే మరణించిన మనిషితో పాటు ధనం వెంట రాదు. ధనంలాగానే అధికారం కూడా చంచలమైనది. అది కూడా ఒకరి వద్ద ఉండదు. అందువల్ల అధికారాన్ని చూసుకుని గర్వపడకూడదు. అధికారాన్ని దుర్వినియోగపరచకూడదు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం ప్రవర్తించకూడదు. అలా చేస్తే ధనంలాగానే అధికారం కూడా మరికొకరి వద్దకు చేరుతుంది. ఇక బలగర్వంతో ఎగిరెగిరి పడేవారు ఈ కాలంలోనే కాదు పురాణ కాలంలోను ఎంతోమంది ఉన్నారు. తాను భారీ ఆకారం గల దాన్నని బలమైనా దాన్నని తనని ఎవరూ ఏమీ చేయలేరన్న గర్వంతో నీటిలోకి దిగిన గజేంద్రుడు మొసలి బారిన పడి విలవిలలాడాడు. తాము వందమంది సోదరులమని మహా వీరులెందరో తమ పక్షాల ఉన్నారని పంచపాండవులతో యుద్ధం చేసి ఆ యుద్ధంలో బంధుమిత్రులని, సోదరులని పోగొట్టుకుని చివరికి తాను కూడా తొడలు విరిగి దిక్కులేని చావు చచ్చాడు దుర్యోధనుడు. నరులు, వానరులని బలహీనులుగావించి వారితో తలపడిన రావణుడు కూడా దుర్యోధనుడిలానే బంధుమిత్రపరివార సమేతంగా నాశనమయ్యాడు. గర్వం, అహంకారం వంటివి ఎంతటివారినైనా అధోగతిపాలు చేస్తాయని చెప్పటానికి పురాణాల్లో ఇలా ఇంకా ఎన్నో ఉదాహరణలున్నాయి.

**- మిథునం**

# స్వచ్ఛమైన గాలికి ఇంట్లో మొక్కలు

**సీజన్ మారేటప్పటికల్లా అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కువ సమయం ఇంటికే పరిమితం కావడం వల్ల వ్యాధినిరోధక శక్తీ తగ్గుతోంది. అలాకాకుండా ఇంట్లోని వాతావరణమూ ఆరోగ్యకరంగా మారాలంటే.. గది లోపల ఈ మొక్కల్ని పెంచమని సూచిస్తున్నారు నిపుణులు.**

స్వచ్ఛమైన గాలి కోసం ఎక్కడెక్కడికో వెళ్లక్కర్లేదు. మనం ఉన్న చోటే పచ్చని మొక్కను పెంచితే అదే మనకు ప్రాణ వాయువును ఇస్తుంది. అలా గాలిని శుభ్రం చేయడంలో స్పైడర్ ప్లాంట్ ముందుంటుంది. దీన్ని హాలులో ఓ మూలన పెడితే అందంగా కనిపించడమే కాదు.. తగినంత ఆక్సిజన్‌నీ ఇస్తుంది.

ల రబ్బర్ ప్లాంట్ కూడా తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తుంది. గాల్లోని టాక్సిన్లనూ శుద్ధి చేస్తుంది.

ల ఇంటి అలంకరణ ఆకర్షణీయంగా కనిపించేలా చేయడంలనట వెదురుకి మించింది లేదు. మీకున్న స్థలాన్ని బట్టి చిన్న కుండీ నుంచి పెద్ద తొట్టె వరకూ ఎందులోనైనా వెదురుని పెంచేయొచ్చు. దీన్ని ముందుగదిలో ఉంచితే చూడ్డానికీ బాగుంటుంది.

ల పీస్‌లిల్లీ గాలిని శుభ్రం చేయడమే కాదు.. రాత్రిపూట ఆక్సిజన్‌నూ ఎక్కువగా విడుదల చేస్తుందట. అందుకే, దీన్ని హాల్లోనో, పడకగదికి దగ్గరగానో పెడితే సరి.



హాయిగా నిద్రపడుతుంది.

స్నేక్ ప్లాంట్.. సన్నగా, పొడవాటి చారల ఆకులతో కనిపిస్తుంది. ఇది గాల్లోని సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది., ఇంటిలోపల వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. పైగా నీళ్లు పోయాల్సిన అవసరమూ ఎక్కువగా ఉండదు. ఇంకేం ఎంచక్కా పెంచుకోవచ్చు.

---

# భక్తుల పాలిట శాంతి ధామం ఆధ్మాతికతకు నిలయం

# శ్రీ శుకబ్రహ్మాశ్రమం

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సువర్ణముఖి తీరార వెలసిన శ్రీ శుకబ్రహ్మ శ్రమంలో శనివారం నుంచి వార్షికోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు ఏర్పాట్లును ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షిస్తున్నారు. ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్ని స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి 27వ పుణ్యారాధన,112వ జన్మదినోత్సవ వేడుకలు, ఆశ్రమ 75వ వార్షికోత్సవం ఈనెల 11 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. భక్తులు విరివిగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే వారికి అలాగే ఆశ్రమ పీఠాధితపతులకు అన్ని సదుపాయాలు కల్పించడం జరిగింది. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పట్టణానికి శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన పవిత్ర సువర్ణముఖి నదీ తీరాన ప్రశాంత వాతావరణంలో వెలసిన దివ్యధామం శుకబ్రహ్మాశ్రమం. ఇక్కడ 1950లో ఏర్పేడు మలయాళ సద్గురు శిష్యులు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి ఆశ్రమాన్ని స్థాపించారు. సుమారు 50 ఎకరాల స్థలంలో నిర్మించిన ఆశ్రమం ఎంతో ప్రశాంత వాతావరణంలో సాగుతుంది. ఓ వైపు ధార్మిక కార్యక్రమాలు మరో వైపు సామాజిక కార్యక్రమాలతో పాటు 'గీతా మకరందాన్ని' ప్రపంచ నలుమూలల్లో అన్ని భాషల్లో అందించిన ఘనత సద్గురు విద్యాప్రకాశానందగిరి స్వామిదే అని చెప్పవచ్చు. ఆయన ప్రసంగాలంటే భక్తులకు ఎనలేని ఆశక్తి. ఆయన విద్యావంతుడైనా పండిత పామరులకు అర్థమయ్యేరీతిలో సులభశైలిలో వాడక భాషలో తాను చెప్పదల్చుకున్నది స్పష్టంగా క్లుప్తంగా అందించేవారు. 1948 వరకు మళయాళ స్వామి ఆశ్రమం వ్యాసాశ్రమంలో సాధువుగా మళయాళ సద్గురు శిష్యుడుగా కొనసాగిన ఆయన తరువాత గురోపదేశంతో పవిత్ర సువర్ణముఖి తీరాన ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయన 'మానవ సేవే మాధవ సేవ అనే'నినాదంతో తమ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్ని చేపట్టారు. ఆశ్రమాలే సన్మార్గానికి మార్గదర్శకాలని ఆయన సమాజానికి చాటిచెప్పారు. పట్టణానికి సుమారు కిలో మీటర్‌దూరంలో వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో గురుకులాలు, సంస్కృత పాఠశాలల్ని ఏర్పాటు చేశారు. అలాగే మానవునికి అన్ని అంగాల కన్నా కన్ను మిన్న అని భావించిన ఆయన భక్త కన్నప్ప



కంటి ఆసుపత్రిని 1994లో ప్రారంభించారు. అప్పటి నుంచి సుమారు లక్షాలాది మంది నిరుపేదలకు ఆయన చూపును ప్రసాదించిన ఘనత దక్కింది. ఏ వైద్యసదుపాయం లేని రోజుల్లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు.

# జనాభా ప్రాతిపదికన నిధులివ్వాల్సిందే!

## - కేంద్ర హోంశాఖ కార్యదర్శికి ఎపి ప్రభుత్వం స్పష్టీకరణ

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి నిధులతోనే ఏర్పాటు చేసినందున జనాభా ప్రాతిపదికన వాటిని పంపిణీ చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటిపోయినా ఇప్పటికీ ఆస్తులు పంపకాలు పూర్తిస్థాయిలో జరగలేదు. విభజన చట్టం ప్రకారం 9వ షెడ్యూల్‌లో ఉన్న ఆస్తులను జనాభా ప్రాతిపదికన పంపకాలు చేపట్టాలని కేంద్ర హోంశాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఉమ్మడి రాష్ట్రంలో ఈ ఆస్తులన్నీ ఉమ్మడి నిధులతోనే ఏర్పాటు చేసినందున ఆ మేరకు నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. ఇప్పటి లెక్కల ప్రకారం ఆ ఆస్తుల విలువ 21 వేల కోట్లకు పైగానే ఉందని, అందులో 14 వేల కోట్లు ఏపీకి ఇవ్వాలని తేల్చి చెప్పింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ కార్యదర్శికి స్పష్టం చేసింది. ఉమ్మడి ఏపీ విభజన అంశాలపై ఢిల్లీలోని కేంద్రహోంశాఖ కార్యాలయంలో కీలక సమావేశం జరిగిన నేపథ్యంలో సమావేశంలోని అంశాలపై ఏపీ సీఎంవో నుంచి సమాచార పత్రాన్ని విడుదల చేసింది. హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ సీఎస్‌లు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా పరిష్కారం కాని ప్రధానాంశాలపై అధికారులు చర్చించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సి న నిధులపైనా ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. ఇటీవల కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఎస్ అధికారి గోవింద్ మోహన్ తొలిసారి ఏపీ విభజన చట్టంపై సమీక్ష చేపట్టారు. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత విభజన చట్టం అమలుపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి అధ్యయనం చేస్తూ చర్చలు జరిపారు. రాష్ట్ర విభజన చట్టం 9, 10 షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజన, ఆస్తులు, అప్పుల పంపకాలపై ఎక్కువ చర్చ జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఉన్నాయన్నట్లు వెల్లడించారు. వాతావరణం సానుకూలంగా ఉన్నప్పుడే సమస్యలు కూడా త్వరగా పరిష్కారం అవుతాయని అధికార వర్గాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్లోని సంస్థలను విడివిడిగా కాకుండా అన్నింటినీ ఒకేసారి పంపిణీ చేయాలని కోరింది. గతంలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన ఫిబ్రవరి 3న ఇరురాష్ట్రాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆస్తుల పంపకాల గురించి గట్టిగానే తేల్చి చెప్పారు. విశ్రాంత ఐఎస్ షీలా బిడే నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఏపీఎస్‌ఎఫ్‌సీ మినహా మిగిలిన 90 సంస్థల విభజనకు సిఫార్సు చేసింది. 24 వేల 19 కోట్ల విలువైన ఆస్తులను జనాభా ప్రాతిపదికన 58:42 నిష్పత్తిలో పంచాలని సీఎస్ కేంద్ర హోంశాఖకు తెలియజేశారు. అందులో ఏపీ వాటా కింద 14 వేల 2 కోట్లు వస్తాయని స్పష్టం చేశారు. అయితే తెలంగాణ మాత్రం 21 వేల 28 కోట్లు అడిగింది. నిపుణుల కమిటీ మాత్రం ఏపీకి 7 వేల 127 కోట్లు, తెలంగాణకు 16 వేల 891 కోట్లు పంచాలని సిఫార్సు చేసింది. 9వ షెడ్యూల్‌లోని ఆస్తులన్నీ అవి భాజ్య ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి నిధులతో సృష్టించినవే కాబట్టి వీటిని జనాభా నిష్పత్తిలో పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. నిపుణుల కమిటీ సిఫార్సుల్లో పేర్కొన్న 53 కంపెనీలు/ కార్పొరేషన్ల విభజన వరకు మాత్రమే ఇప్పటి వరకు ఒప్పందం కుదిరిందని. మరో 15 కంపెనీలు /కార్పొరేషన్లకు సంబంధించి చేసిన సిఫార్సులను తెలంగాణ ప్రభుత్వం అంగీ కరించింది తప్పితే ఏపీ అంగీకరించలేదని తెలిపారు. మిగిలిన 22 కంపెనీలు/ కార్పొరేషన్లపై నిపుణుల కమిటీ సిఫార్సులను తెలంగాణ అంగీకరించలేదు. ఇప్పుడు రెండురాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన 53 కంపెనీలు/ కార్పొరేషన్ల విలువ కేవలం 187 కోట్లు మాత్రమే కాగా, 15 కంపెనీలు,.కార్పొరేషన్ల విలువ 4,389 కోట్లుగా ఉంది. తెలంగాణ అంగీకరించని 21 కంపెనీలు,కార్పొరేషన్ల విలువ ఏకంగా 19 వేల443 కోట్లు గా ఉంది. ఇరురాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన 53 సంస్థల విలువ చాల తక్కువగా ఉంది. అన్ని సంస్థల సమస్యలనూ ఒకే సారి పరిష్కరించడం మంచిదని సీఎస్ కేంద్ర హోంశాఖకు తెలిపారు. 2014- 15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో తెలంగాణ వాటా కింద ఏపీ నుంచి 495.21 కోట్లు రావాల్సి ఉందని తెలంగాణ సీఎస్ కోరగా రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాల్సి న కేంద్ర ప్రాయోజిత పథకాల వాటాను, అలాగే ఉమ్మడి సంస్థ లపై ఇరురాష్ట్రాలు పెట్టిన ఖర్చుల లెక్కలను త్వరగా తేల్చాలని కాగ్‌కు లేఖ రాయనున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యదర్శి హామీ ఇచ్చారు. అలాగే విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరగా ప్రారంభించాలని రాష్ట్ర అధికారులు కోరారు. దీనికి రెండేళ్ల సమయం పడుతుందని రైల్వే అధికారులు బదులిచ్చారు. తాత్కాలిక ప్రాతిపదికపై అయినా ప్రారంభించాలని కేంద్రం హోంశాఖ కార్యదర్శి రైల్వే అధికారులకు సూచించారు.

హైదరాబాద్అమరావతి మధ్య హైస్పీడ్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి తక్షణం డీపీఆర్ తయారు చేయాలని ప్రభుత్వ ప్రధాని కార్యదర్శి విజ్ఞప్తి చేయగా దీశిళి తయారీతోపాటు ఈ ప్రాజెక్ట్‌కు సూత్రప్రాయ ఆమోదముద్ర వేసే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర హోంశాఖ రవాణాశాఖ అధికారులను కోరింది. అలాగే హైదరాబాద్ విజయవాడ మధ్య ఉన్న జాతీయ రహదారిని ఆరువరుసలుగా విస్తరించే అంశంపైనా ఈ సమావేశంలో చర్చించారు. దీనికి సంబంధించిన దీశిళి మొదలుపెట్టామని, ఇప్పటికే రైట్ ఆఫ్ వే అందుబాటులో ఉన్నందున అదనంగా భూసేకరణ చేయాల్సి న అవసరం లేదని కేంద్ర రహదారి, రవాణాశాఖ కార్యదర్శి స్పష్టం చేశారు. దీంతో హోంశాఖ కార్యదర్శి ఈ విస్తరణ పనులను వేగవంతం చేయాలని సీఎస్ సూచించారు. విదేశీ సంస్థల నుంచి ఉమ్మడి రాష్ట్రంలో తీసుకున్న అప్పుల వ్యవహారంలో న్యాయ సలహా ప్రకారం వెళ్లాలని హోం శాఖ కార్యదర్శి సూచించారు. దీనికి ఇరు రాష్ట్రాలు తమ అడ్వకేట్ జనరల్ నుంచి అభిప్రాయం తీసుకుంటామని చెప్పగా, త్వరగా తీసుకోవాలని హోం కార్యదర్శి చెప్పినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల ఏజీలు చెప్పే అభిప్రాయానికి అనుగుణంగా తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని వెల్లడించిన హోం శాఖ కార్యదర్శి. విభజన, ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో రెండు రాష్ట్రాలకు హోం కార్యదర్శి కీలక సూచనలు చేసినట్లు సమాచారం. 20 సంస్థలకు సంబంధించిన నిధుల పంపకాల్లో ఉన్న సమస్యలపై ఇరువురు సానుకూల దృక్పదంతో ఉండాలని కేంద్ర హోం కార్యదర్శి తెలిపారు. రాష్ట్ర ఉన్నతాధికారుల స్థాయిలోనే అవకాశం ఉన్నంత వరకు పరిష్కారానికి ప్రయత్నం చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వాధినేతతో చర్చించి కొలిక్కి తీసుకురావాలని సూచించారు. తమకే ఎక్కువ రావాలని ఇద్దరూ పట్టుపడితే, ఇద్దరికీ నష్టం వస్తుందని హితవు పలికినట్లు సమాచారం. ఒకరి అభిప్రాయం మరొకరు కాదని కోర్టుకు వెళితే, కేంద్రంగా తాము ఏమీ చేయలేమని, ఎప్పటికి తేలుతుందో కూడా చెప్పలేని పరిస్థితి రావొచ్చని హోం శాఖ కార్యదర్శి అన్నట్లు సమాచారం. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజక్టులకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

# జయంతి వేడుకలకు ముస్తాబైన కొండగట్టు

**మల్యాల ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లోఈనెల 11 నుండి 13 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది, అంజన్న దీక్షలు చేపట్టిన వేలాదిమంది భక్తులు ఉత్సవాల సందర్భంగా కొండగట్టుకు భారీ ఎత్తున తరలి వస్తుంటారు, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో ఇప్పటికే మూడుసార్లు జయంతి ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాలతో పాటు ఆలయంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పరిశీలన జరిపి అధికారులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు, వివిధ శాఖల అధికారులు సమన్వయ తో మూడు రోజులు జరిగే జయంతి కి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున ఏర్పాట్లు సిద్ధం చేశారు, ఇప్పటికే తెలంగాణ నలుమూలల నుండి వేలాదిగా భక్తులు కొండగట్టుకు చేరుకొని స్వామివారి సన్నిధిలో దీక్షలు విరమణ చేపడుతుండగా, జయంతికి హనుమాన్ దీక్ష స్వాము లతోపాటు సాధారణ భక్తులు సుమారు 2 లక్షల పైగానే వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు, 11,21,41 రోజుల దీక్షలు చేపట్టిన భక్తులు తమ మాల విరమణ కొండగట్టు అంజన్న సన్నిధిలో చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది,, ఇందుకోసం తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు తమ దీక్షలను కొండగట్టులో విరమించేందుకు తరలి రానున్నారు, ఇదిలా ఉండగా, జయంతి ఏర్పట్లలో భాగంగా దొంగల మర్రి, దిగువ స్టేజీ , వై జంక్షన్ ల వద్ద స్వాగత తోరణాలను, ఘాట్ రోడ్డు మార్గంలో భక్తులకు అందుబాటులో చలివేంద్రాలు, బొజ్జ పోతున్న ఆలయం వద్ద వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు,అంతే కాకుండా ఆలయంలో ఇప్పుడున్న కెమెరాలకు అదనంగా 68 చోట్ల సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ తోపాటు అవుట్ పోస్ట్ వద్ద నిఘా తో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేశారు,దీక్ష ల విరమణకు వచ్చే స్వాముల తో పాటు సాధారణ భక్తుల రద్దీ కూడా విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున సాధారణ భక్తులకు నేరుగా దర్శనానికి ప్రత్యేకించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూడా ఏర్పాటు చేశారు, ఆలయ పరిసరాలలో చలువ పందులను ఏర్పాటుతోపాటు,, భక్తులకు అత్యవసర సేవలందించేందుకు వైద్య సిబ్బంది తో శిబిరాలను ఏర్పాటు చేశారు,

11-4-25 TERA PAGE 8.qxd:11-4-25 TERA PAGE 8.qxd 1/1/02 5:52 AM Page 1



# 22న నీల్‌సెట్స్‌లోకి ఎన్‌టిఆర్ ..

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మావెరిక్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి ఎన్‌టిఆర్‌నీల్ అని వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఈ ప్రాజెక్ట్ మీద ఇప్పటికే అంచనాలు ఆకాశంన్నంటేశాయి. ఈ క్రేజీ ప్రాజెక్ట్ చిత్రీకరణ ఇటీవల హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఘనంగా ప్రారంభమైంది. ఈ మూవీ సెట్స్‌లోకి ఎన్‌టిఆర్ ఎంట్రీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అభిమానుల ఎదురు చూపులకు తెర దించుతూ మేకర్లు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఏప్రిల్ 22 నుంచి సెట్స్‌లోకి ఎన్టీఆర్ అడుగు



పెడుతున్నారు. ఏప్రిల్ 22 నుంచి ఎన్టీఆర్ మీద దర్శకుడు ప్రశాంత్ నీల్ అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించబోతోన్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో రాబోతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం మరియు ఇతర భాషలలో విడుదల కానుంది. బ్లాక్ బస్టర్ చిత్రాలను అందిస్తూ సక్సెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ప్రశాంత్ నీల్, ఈ ప్రాజెక్ట్‌కి భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఇమేజ్‌ను మరింత పెంచేలా ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరి కృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి భువన్ గౌడ సినిమాటోగ్రఫర్‌గా, రవి బస్రూర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ మూవీకి ప్రొడక్షన్ డిజైనర్‌గా చలపతి వర్క్ చేస్తున్నారు. నటీనటులు: మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

సాంకేతిక బృందం: బ్యానర్లు: మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్,
నిర్మాతలు: కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు
రచన, దర్శకత్వం: ప్రశాంత్ నీల్
ప్రొడక్షన్ డిజైన్: చలపతి.

# 'పోలీస్ వారి హెచ్చరిక' నుంచి ప్రేమగీతం..

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ పోలీస్ వారి హెచ్చరిక చిత్రం నుంచి ఒక వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై



నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మిం చారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, సాధారణంగా సినిమాల్లో హీరోహీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ, ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్. ఈ సినిమా విడుదలైన తర్వాత విలన్లకు కూడా డ్యూయెట్‌లు పెట్టే ట్రెండ్ మొదలవుతుందని నానమ్మకం. ఇలాంటి సరికొత్తపాటను ఆవిష్క రించే అవకాశం రావడం నాకు సంతో షంగా ఉంది" అని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, పోలీస్ వారి హెచ్చరిక సినిమా పాట లను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. త్వర లో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నాం" అని తెలి పారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడు తూ, ఈ సినిమాను తెలుగురాష్ట్రాల్లో వీలై నన్ని ఎక్కువ థియే టర్లలో రిలీజ్ చేసేం దుకు ప్లాన్‌చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. నటినటులు: సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవి కాలే, గిద్దెష్, శుభలేఖ సుధాకర్, షాయాజీ షిండే, హిమజ, జయ వాహిని, శంకరాభరణం తులసి, ఖుషి మేఘన, రుచిత, గోవిందా, హనుమ, బాబురామ్ తదితరులు. కెమెరా: నళిని కాంత్, మ్యూజిక్: గజ్వేల్‌వేణు, ఎడిటర్:షార్వాణి శివ, పబ్లిసిటీ స్టిల్స్: శ్రీకాంత్ భోక్రె, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్: హనుమంత రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్.పి. సుబ్బారాయుడు, ప్రొడ్యూసర్: బెల్లి జనార్దన్.

# 'నారి నారి నడుమ మురారి' ఫస్ట్ సింగిల్



చార్మింగ్ స్టార్ శర్వా హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నారి నారి నడుమ మురారి. సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. అనిల్ సుంకర ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రంలో సాక్షి వైద్య, సంయుక్త కథా నాయికలుగా నటించారు. ఇప్పటికే, సినిమా నుండి ఫస్ట్‌లుక్, ఇతర పోస్టర్లు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ సినిమా ఫస్ట్ సింగిల్ దర్శనమే రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. విశాల్ చంద్ర శేఖర్ దర్శనమే కోసం క్లాసిక్ మెలోడీని ఫ్రెష్ బీట్స్‌తో అద్భుతంగా కంపోజ్‌చేశారు. మనసుని కట్టిపడేసే ట్రాక్ ఇది. యాజిన్ నిజార్ వోకల్స్ పాటను మరో స్థాయికి తీసుకెళ్తాయి, అతని వాయిస్ మెస్మరైజ్ చేసింది. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం శర్వా ఎమోషన్స్ అద్భుతంగా వర్ణిస్తుంది. స్క్రీన్‌పై శర్వా చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. సంయుక్త అందంగా కనిపిస్తుంది. శర్వాతో మ్యాజికల్ కెమిస్ట్రీని పంచుకుంటుంది. వారు తమ ప్రేమకథను ప్రేక్షకులను అలరించే విధంగా పెర్ఫామ్ చేశారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్, యువరాజ్ సినిమాటోగ్రఫీ నిర్వర్తిస్తున్నారు. భాను బోగవరపు కథను రాశారు. నందు సావిరిగణ సంభాషణలను అందించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.




# 'హిట్: ది థర్డ్ కేస్' సాంగ్ రిలీజ్

నాచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్' మ్యూజిక్ ప్రమోషన్స్ లీడ్ పెయిర్ రొమాంటిక్ సాంగ్‌తో ప్రారంభమయ్యాయి. నాని, శ్రీనిధి శెట్టి ఈ పాటలో డాజ్లింగ్ కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనాని మస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. మేకర్స్ సెకెండ్ సింగిల్ అబ్కీ బార్ అర్జున్ సర్కార్ రిలీజ్ చేశారు. ఈ పాట అర్జున్ సర్కార్ పాత్రకు ప్రాణం పోసింది. ఇది అతని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది, ఈ సాంగ్ అతని ఫెరోషియస్ ఎనర్జీని సూచి స్తోంది. అతను తన శత్రువులకు పీడకల, తప్పుకు ప్రతీకారం తీర్చుకునే కఠినమైన తత్వాన్ని కలిగి ఉంటాడు. కృష్ణకాంత్ రాసిన సాహి త్యంతో అతని పాత్ర సారాంశాన్ని పాట ద్వారా అద్భుతంగా చూపించారు. మిక్కీ జె మేయర్ ఆకట్టుకునే ట్రాక్‌ను, ఎలక్ట్రి ఫైయింగ్ ఆర్కెస్ట్రేషన్‌తో కంపోజ్‌చేశారు, అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ సాంగ్‌ని మరోస్థాయికి తీసుకెళుతుంది. నాని కమాండింగ్ ప్రజెన్స్, సాంగ్‌లో ఇంటెన్స్ ఎనర్జీని నింపుతుంది. అర్జున్ సర్కార్ ఎసెన్స్ ని కంప్లీట్‌గా ప్రజెంట్ చేసే అడ్రినలిన్‌చార్జ్ యాంథమ్‌ని క్రియేట్ చేస్తోంది. ప్రతి మూమెంట్‌ని అద్భుతంగా తీర్చిదిద్దాడు, కార్తీక శ్రీనివాస్ ఆర్



ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఏప్రిల్ 14న ట్రైలర్‌ను విడుదల చేయనున్న ట్లు మేకర్స్ పాట ద్వారా అనౌన్స్ చేశారు. 'హిట్: ది థర్డ్ కేస్' మూవీ మే 1న విడుద లకు సిద్ధమవుతోంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్. రఘునాథ్ వర్మ పీఆర్వో: వంశీ శేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'ప్రాజెక్ట్ క్రూసియల్ రోల్'లో టబు

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌ను ఇటీవలే అనౌన్స్ చేశారు. ఉగాది శుభ సందర్భంగా ప్రకటించిన ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ తమ బ్యానర్ పూరి కనెక్ట్స్ పావు గ్రాండ్‌గా



నిర్మిస్తారు. ఈ హైలీ యాంటిసిపే టెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్‌లో చూడబోతున్నారు ఆడియన్స్. ఎక్సయిట్మెంట్ పెంచుతూ, యాక్ట్రెస్ టబు ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సెలెక్టెడ్ రోల్స్‌కి పాపుల రైన టబు, ఈ పాత్ర, కథాంశం నచ్చి వెంటనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగం కావడానికి అంగీకరించారు. ఈ సినిమా జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సిబ్బందిని మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: విజయ్ సేతుపతి, టబు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, చార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్ సిఇఒ విషు రెడ్డి, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# 'అర్జున్ S/O వైజయంతి' ముచ్చటగా బంధాలే సాంగ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రానికి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించగా, విజయశాంతి హీరో తల్లిగా కీలక పాత్ర పోషిస్తుంది. తల్లీ కొడుకుల అనుబంధం సినిమా ప్రధానాంశం. ఈరోజు, చిత్తూరులో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో సినిమా సెకండ్ సింగిల్ ముచ్చటగా బంధాలే సాంగ్‌ని లాంచ్ చేశారు. స్టార్ కంపోజర్ బి అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన ముచ్చటగా బంధాలే, కళ్యాణ్ రామ్, విజయశాంతి తల్లీ కొడుకుల భావోద్వేగ అనుబంధంను సున్నితంగా చిత్రీకరించిన మేలోడిక్ మాస్టర్ పీస్. రఘు రామ్ సాహిత్యంతో కూడిన ఈ పాట తల్లి స్వభావాన్ని హైలైట్ చేస్తుంది, ఆమె తన కొడుకు విజయం సాధించాలనే కలలను సాకారం చేసుకుంటూ, అతనికి నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అదే సమయంలో, కొడుకు తన తల్లిని సంతోషంగా, గర్వంగా ఉంచేందుకు ఎంతో ప్రయత్నిస్తాడు. తల్లికొడుకుల బంధంతో పాటు, ఈ పాట కళ్యాణ్ రామ్ ప్రేమ వైపు ఒక గ్లింప్స్ అందిస్తుంది, సాయి మంజ్రేకర్‌తో అతని సున్నితమైన రిలేషన్‌ని పాటకు అదనపు ఎమోషన్‌ని జోడిస్తుంది.



హరిచరణ్ సోల్ ఫుల్ వాయిస్ ఈ పాట ఒక మ్యాజిక్‌ని క్రియేట్ చేసింది, మొత్తంమీద, ముచ్చటగా బంధాలే తల్లి కొడుకుల బంధానికి హృదయపూర్వక నివాళి. ఈ చిత్రానికి సోహైల్ ఖాన్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ప్రముఖ పాత్రల్లో కనిపిస్తారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రామ్ ప్రసాద్, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే: శ్రీకాంత్ విస్సా. ఇప్పటికే హ్యూజ్ సెన్సేషన్ సృష్టిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కానుంది.

నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి
నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు
సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్
బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్
ఎడిటర్: తమ్మిరాజు
సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి
స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా
ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి
యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్
పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్ లాంచ్

మెగాస్టార్ చిరంజీవి మాగ్న మోపస్ విశ్వంభర ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. టీజర్ విడుదలైన తర్వాత ఈ చిత్రం కోసం డిజైన్ చేసిన మెస్మరైజ్ చేసే వరల్డ్‌లోకి ఒక గ్లింప్స్ అందించింది. ప్రతిష్టాత్మక ఎంఎం క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా మేకర్స్ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ అకాడమీ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి స్వరపరిచిన రామ రామ ఏప్రిల్ 12న విడుదల కానుంది. సాంగ్ టైటిల్, పాట పోస్టర్ కూడా రామ రామ భక్తి గీతం అని సూచిస్తున్నాయి. ఈ పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ హనుమంతుడి వేషధారణలో ఉన్న పిల్లలు, బ్యాక్ డ్రాప్‌లో రాముడి గొప్ప విగ్రహం ఉంది. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాట కోసం సాహిత్యం రాశారు. తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్ మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభరని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తారు. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డివొపి చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిష కృష్ణన్, ఆశికా రంగానాథ్, కునాల్ కపూర్.



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' మీట్ ది ప్రెస్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలం టెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రిరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మమ్మల్ని సపోర్ట్ చేసిన మీడియా వారికి థాంక్ యు. మీ ద్వారా సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం మాకు ఎప్పుడూ ఆనందం. చాలా మంచి టీంతో కలిసి పని చేసే అవకాశం నాకు దొరికింది. రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చాడు. బాల్ రెడ్డి విజువల్స్ చాలా వండర్ ఫల్ వుంటాయి. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్, ప్రొడక్షన్ డిపార్ట్మెంట్, టెక్నీషియన్స్, యాక్టర్స్ అందరూ ఈ సినిమాని వోన్ చేసుకుని సొంత సిని మాలా వర్క్ చేశారు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాతో చాలామంది కొత్తవారు పరిచయం అవుతు న్నారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్ళ పేర్లు చాలా గట్టిగా వినిపిస్తాయి. నితిన్ భరత్ ఈ సినిమాతో పరిచయం అవుతు న్నారు. సరికొత్త స్టైల్‌ని స్క్రీన్‌పై చూపించబోతున్నారు. సందీప్ రాసిన కథ డైలాగ్స్ చాలా రీసౌండ్ చేస్తాయి. భరత్ నితిన్ ఈ సినిమా ద్వారా నాకు బ్రదర్స్ లాగా దొరికారు. మా యూనిట్ మొత్తానికి రాజకుమారి దీపిక. మేము కూడా తనని రాజకుమారి లాగే చూసు కున్నాం. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సపోర్టుతో తొలి అడుగు వేసాం. ఆయన మా సాంగ్‌ని లాంచ్ చేయడం మాకెంతో బలాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా సూపర్ స్టార్ మహేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞ తలు. మా సినిమా మొట్టమొదటి టికెట్‌ని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పర్చేజ్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఈ సినిమాగురించి తెలుసుకుని ఇంటికి పిలిపించి మాట్లాడారు. ఆ సపోర్ట్‌ని మేము మర్చిపోలేం. రామ్ చరణ్ పెద్ది ఫర్ ప్రదీప్ అని చెప్పడం నా అదృష్టంగా భావిస్తున్నాను.



షూటింగ్లో చాలా బిజీగా ఉంటూ కూడా మాకు సమయాన్ని కేటాయించి సపోర్ట్ చేసిన రామ్ చరణ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమా ట్రైలర్‌చూశారు. చాలా హ్యాపీగా ఫీల య్యారు. రామ్ చరణ్ మా అందరితో సరదాగా ఇన్వాల్వ్ అవుతూ టికెట్‌ని ఫస్ట్ టికెట్ ని పర్చేజ్ చేయడం మాకు ఒక బ్యూటిఫుల్ మెమొరీ. ఎంతో పెద్ద మనసుతో మాకు సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ సో మచ్. ఈ సమ్మర్లో ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా నవ్వుకునే సినిమా ఇది. మాకోసం ఒక్క రెండున్నర గంటలు స్పెండ్ చేయండి. సూపర్‌గా ఎంటర్టైన్ చేస్తాం. ఇది నా ప్రామిస్. మైత్రి మూవీ మేకర్స్ మా సినిమాని రిలీజ్ చేయడం మా బిగ్గెస్ట్ స్ట్రెంత్. వారిస్తున్న సపోర్ట్‌కి మా టీం తరపున మా టీం అందరి తరపునుంచి థాంక్యూ సో మచ్. మా సినిమా రిలీజ్ ముందే ఓటిటి శాటిలైట్ క్లోజ్ చేసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇంతమంది మా కాన్ఫిడెన్స్‌ని బిల్డ్ చేస్తున్నారంటే తప్పకుండా ఇది ప్రేక్షకులు కూడా నచ్చుతుందని నమ్ముతున్నాం. అందరికీ థాంక్యూ వెరీమచ్ అన్నారు.

11-4pg10.qxd:11-4pg10.qxd 1/1/02 6:02 AM Page 1



ఆట



# బిల్లీ జీన్ కింగ్ కప్‌లో భారత్ తొలి విజయం

## హైదరాబాదీ అమ్మాయి రష్మిక గెలుపు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్–1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో తొలి విజయం చేరింది. తొలి రోజు న్యూజిలాండ్ చేసిలో 1–2తో ఓడిపోయిన భారత్ వెంటనే తేరుకుంది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 2–1తో గెలుపొందింది. భారత్‌కు తొలిసారి ప్రతినిధ్యం వహిస్తున్న హైదరాబాదీ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ శుభారంభం అందింది. ప్రపంచ 170వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన లానియానా తారారుడితో జరిగిన తొలిన సింగిల్స్‌లో ప్రపంచ 345వ ర్యాంకర్ రష్మిక 6–2, 6–4తో సంచలన విజయం సాధించింది. 75 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక నాలుగు ఏస్‌లు సంధించింది తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేసింది. కాగా రెండో మ్యాచ్‌లో భారత్‌కు నిరాశే ఎదురైంది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మరో హైదరాబాదీ అమ్మాయి యామలపల్లి సహజ మూడో సెట్‌లో గాయం కారణంగా వైదొలగింది. థాయ్‌లాండ్‌కు చెందిన మనాన్‌చాయతో జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను 3–6తో కోల్పోయింది. రెండో సెట్‌ను ట్రైబ్రేక్‌లో 7–6 (7/3)తో సొంతం చేసుకుంది. మూడో సెట్‌లో సహజ 0–1తో వెనుబడిన దశలో గాయం కారణంగా తప్పుకుంది. ఫలితంగా థాయ్‌లాండ్ స్కోరును 1–1తో సమం చేసింది. ఇక నిర్ణయక మూడో మ్యాచ్‌లో అంకిత రైనా–ప్రార్థన తొంబారే ద్వయం సత్తా చాటుకుంది. థాయ్‌లాండ్ ద్వయం పింగ్ టార్న్–పట్‌చారిన్‌తో జరిగిన డబుల్స్‌లో అంకిత–ప్రార్థన 7–6 (7/3), 3–6, 10–3తో సూపర్ ట్రైబ్రేక్‌లో గెలిచి భారత్‌కు 2–1తో విజయాన్ని ఖరారు చేసింది.



# ఆర్య-రుద్రాంక్ష్ జోడీకి రజతం

## షూటింగ్ వరల్డ్ కప్‌లో భారత్ ఖాతాలో ఏడో పతకం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో 7వ పతకం చేరింది. దీంతో ఇప్పటి వరకూ భారత్‌కు 4 స్వర్ణాలు, 2 రజతాలు, ఒక కాంస్యతంలో కలిపి 7 పతకాలతో రెండో స్థానంలో ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే అర్జెంటీనాలో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో ఆర్య బోర్సే–రుద్రాంక్ష్ బాలాసాహెబ్ పాటిల్ జోడీ రజత పతకం సొంతం చేసుకుంది. ఫైనల్లో ఆర్య–రుద్రాంక్ష్ ద్వయం 9–17 పాయింట్ల తేడాతో చైనాకు చెందిన జిఫె వాంగ్–బుహాన్ సాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. కాంస్య పతక మ్యాచ్‌లో భారత్ జంట నర్మద నితిన్ రాజు–అర్జున్ బబూటా 13–17 పాయింట్ల తేడాతో అర్జెంటీనా జంట ఫెర్నాండా రుసో–మార్సెలో జాలియన్ గిటిరెజ్ చేతిలో ఓడిపోయింది. మహిళల ట్రాప్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు నిరాశపరిచారు. నీరూ 115 పాయింట్లతో 12వ స్థానంలో, ప్రగతి దూబే 110 పాయింట్లతో 17వ స్థానంలో, భవ్య త్రిపాఠి 106 పాయింట్లతో 26వ స్థానంలో నిలిచారు. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లోనూ భారత్ షూటర్లు ఎవరూ ఫైనల్‌కు చేరలేకపోయారు. జోరావర్ సింగ్ సంధూ 119 పాయింట్లతో ఏడో స్థానంలో, పృథ్వీరాజ్ 117 పాయింట్లతో 16వ స్థానంలో, లక్షయ్ 115 పాయింట్లతో 21వ స్థానంలో నిలిచారు. అయితే టాప్–6లో నిలిచిన వారు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.







### బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో

# సింధు శుభారంభం

## ఇంటిదారి పట్టిన ఆకర్షి, అనుపమ, మాళవిక

## పురుషుల సింగిల్స్‌లో ఫైనల్‌కు కిరణ్, ప్రియాన్షు

**న్యూఢిల్లీ:** ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ స్టార్ షట్లర్ పివి సింధు శుభారంభం చేసింది. చైనాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ సింధు 21–15, 21–19తో ప్రపంచ 36వ ర్యాంకర్, ఇండోనేషియాకు చెందిన ఎస్తర్ నురుమి వోర్డోయోపై గెలిచింది. 44 నిముషాల పాటు సాగిన ఈ పోరులో వరుస గేమ్‌ల్లో విజృంభిన సింధు 19 ఏళ్ల ప్రత్యర్థికి ఏ మాత్రం అవాకశాం ఇవ్వలేదు. ఇక ప్రి క్వార్టర్ ఫైనల్లో సింధు వరల్డ్ నాలుగో ర్యాంకర్ జపాన్‌కు చెందిన అకానె యామగుచితో తలపడనుంది. ఇక ఇతర మ్యాచ్‌ల్లో ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యా, మాళవిక బన్సోద్ ఓటమి పాలై ఇంటిదారి పట్టారు. ఆకర్షి 13–21, 7–21తో నప్రపంచ మూడో ర్యాంకర్, చైనాకు చెందిన హాన్ యూ చేతిలో ఓటమి చెందింది. ఇక అనుమ 13–21, 14–21తో ప్రపంచ 13వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ ఇంతనోన్ చేతిలో పరాజయం పాలైంది. అలాగే మాళిక 14–21, 8–21తో చైనాకు చెందిన గావ్ ఫెంగ్ జై చేతిలో ఓడింది. కాగా పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ ఆటగాళ్లు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలవగా, కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 18–21, 10–21తో చైనీస్ తైపీకి చెందిన లీ చయ్ హౌ చేతిలోను, ప్రణయ్ 16–21, 21–12, 11–21తో చైనాకు చెందిన జూ గువాంగ్ లూ చేతిలో పరాజయం చెందారు. కిరణ్ జార్జి 21–16, 21–8తో కజకిస్తాన్‌కు చెందిన దిమిత్రి పనారిన్‌పై, ప్రియాన్షు 29–22, 21–12, 21–10తో థాయ్‌లాండ్‌కు చెందిన వాంగ్ చరోయెన్‌పై విజయం సాధించారు. అలాగే మహిళల డబుల్స్‌లో ప్రియా–శ్రుతి మిశ్రా జోడీ 11–21, 13–21తో చైనా జోడీ షూ యెన్ సంగ్–చైన్ హుయి యూ చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్–రూబన్ ద్వయం 21–3, 21–12తో శ్రీలంక జంట మధుక దులంజన, లహిరు వీరసింఘేపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు అర్మత సాధించగా, పృధ్వీ–సాయి ప్రతీక్ జంట 19–21, 12–21తో చైనా ద్వయం చై సింయాంగ్ చైవాంగ్–చీలిన్ చేతిలో ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది.

# కొత్త జట్లలో జోష్

## దంచికొడుతున్న ప్లేయర్లు.. ఫ్రాంచైజీల అంచనాలు తారుమారు











**ఢిల్లీ:** వద్దనుకున్న ఫ్రాంచైజీలు అసూయపడేలా పలువురు ప్లేయర్లు దంచి కొడుతున్నారు. ప్రస్తుత ఐపీఎల్ మ్యాచ్‌ల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఈ సీజన్‌కు సంబంధించి జరిగిన వేలంలో పాత ఫ్రాంచైజీలు వద్దని వదిలేసిన వారే ఇప్పుడు తాము చేరిన కొత్త జట్లలో సత్తా చూపుతున్నారు. అంతటితో ఆగకుండా పాత జట్ల నిర్వాహకులు అసూయపడేలా ఆడుతున్నారు. తమ ఆటలో జోష్ పెంచి అదరగొడుతున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ గత ఏడాది టైటిల్ గెలుచుకోగా, ఆ జట్టును నడిపించిన శ్రేయస్ అయ్యర్‌ను మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.26.50 కోట్లకు దక్కించుకుంది. అంతే కాదు సారథ్య బాధ్యతలు ఇచ్చింది. ఇప్పటి వరకు పంజాబ్ మూడు మ్యాచుల్లో రెండింటిలో విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో శ్రేయస్ సెంచరీ జస్ట్ మిస్ అయింది. రెండో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. మూడో మ్యాచ్‌లో కాస్త నిరాశపరిచినా, తొలి రెండు మ్యాచుల్లో నాటౌట్‌గా నిలవడం గమనార్హం. ఇక మూడో మ్యాచ్‌లో (రాజస్థాన్‌పై) ఐదు బంతుల్లో 10 పరుగులు చేసి ఔటయ్యాడు. గత సీజన్‌లో 15 మ్యచుల్లో 351 పరుగులు చేసిన అయ్యర్, ఇప్పుడీ ఎడిషన్‌లో మూడింట్లోనే 159 పరుగులు రాబట్టాడు. అలాగే గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన అజింక్య రహానె ఇప్పుడు కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా మారాడు. ఇప్పుడు ఓపెనర్‌గా శుభారంభం ఇస్తున్నారు. నాలుగు మ్యాచుల్లోనే గత సీజన్‌తో పోలిస్తే సగం పరుగులు (123) సాధించాడు. దీంతో ఇప్పుడు సీఎస్కే ఎందుకు వదులుకున్నామోనని బాధపడుతుంది. ఎందుకంటే మిడిలార్డర్‌లో చెన్నైకు సరైన ప్రత్యామ్నాయమే లేకుండా పోయింది. ఇక సూపర్ స్టార్టర్ మిచెల్ ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మిచెల్ మార్ష్ సూపర్ స్టార్ట్‌లను ఇస్తున్నాడు. నాలుగు మ్యాచుల్లో 184 పరుగులు సాధించాడు. డికాక్‌ను కాదని మిచెల్ తీసుకున్న ఎల్‌ఎస్‌జీ జట్టుకు కలిసివచ్చిందని చెప్పాలి. అతడు బౌలింగ్ కూడా మరోసానుకూలాంశం. గత ఏడాది ఢిల్లీ తరఫున ఆడిన అతడు, కేవలం 4 మ్యాచుల్లో 61 పరుగులు చేశాడు. ఆ టీమ్ రిటైన్ చేయడం వల్ల ఇప్పుడు లక్నోలోకి వచ్చి అదరగొడుతున్నాడు. అలాగే దాదాపు ఆరేళ్ల పాటు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జోస్ బట్లర్‌ను ఈసారి గుజరాత్ టైటాన్స్ తీసుకుంది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచుల్లో తన వంతు న్యాయం చేస్తున్నాడు. ఇప్పటికే 166 పరుగుల రాబట్టాడు. దీంతో గుజరాత్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఆర్ఆర్ టీమ్ ఆలోచించుకునే విధంగా చేస్తున్నాడు. కాగా గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడిన నితీశ్ రాణా కేవలం రెండు మ్యాచులు ఆడి 42 పరుగులు సాధించాడు. ఆ టీమ్ వదిలేయడం వల్ల హర్ట్ అయ్యాడు. ఆ తర్వాత మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ గూటికి చేరాడు. అయితే తొలి రెండు మ్యాచుల్లో ఫెయిల్ అవ్వడం వల్ల విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ రీసెంట్‌గా చెన్నైపై 81 పరుగులు చేశాడు. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నాడు. మొత్తానికి ఈ ఐదుగురు ప్లేయర్లను ఎందుకు వదులుకున్నామోనని పాత ఫ్రాంఛైజీలు బాధపడుతుండటం గమనార్హం.



### ఐసిసి మహిళల వన్డే వరల్డ్ కప్

# క్వాలిఫయర్‌లో బంగ్లాదేశ్ గెలుపు

## 178 రన్స్ తేడాతో థాయ్‌లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** నఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్–2025 టోర్నమెంట్‌లో థాయ్‌లాండ్ చిత్తుగా ఓడింది. 178 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ అఖండ విజయం సాధించింది. లాహోర్‌లో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 80 బంతుల్లో 101 పరుగులు, 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో విధ్వంసకర శతకంతో విరుచుకుపడింది. అలాగే షర్మిన్ అక్తర్ 126 బంతుల్లో 94 రన్స్, 11 ఫోర్లు చేసి సెంచరీకి చేరువై అజేయంగా నిలిచింది. ఓపెనర్ ఫర్జానా హక్ 53 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన పసికూన థాయ్‌లాండ్ బంగ్లా స్పిన్నర్లు ఫహిమ ఖాతూన్ (8.5–1–21–5), జన్నతుల్ ఫిర్దౌస్ (5–3–7–5) చెలరేగడంతో 23.5 ఓవర్లలో 93 పరుగులకే కుప్పకూలింది. థాయ్ ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. చనిద 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ గెలుపుతో బాంగ్లాదేశ్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో బోణీ కొట్టింది.

**చెన్నై, ఏప్రిల్ 10:** ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల దిగ్గజం డిక్సన్ టెక్నాలజీస్, చెన్నైకి దగ్గర్లోని ఒరగాడంలో రూ.వెయ్యి కోట్లతో ప్లాంటును ఏర్పాటు చేయనుంది. దీనితో ప్రాంతీయంగా 5వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. ప్లాంట్ నెలకొల్పడానికి సంబంధించి తమిళనాడు ప్రభుత్వంతో కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్లాంటులో ఇతర కంపెనీల కోసం ల్యాప్‌టాప్‌లు, ఆల్ ఇన్ వన్ పర్సనల్ కంప్యూటర్లు మొదలైన వాటిని ఉత్పత్తి చేయనుంది. ఇందులో త్వరలోనే హెచ్‌పి ల్యాప్‌టాప్‌ల తయారీ ప్రారంభమవుతుందని తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజా తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం 100 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థను నిర్మించడంపై దృష్టిపెట్టిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది. డిక్సన్ టెక్నాలజీస్

# రూ.వెయ్యి కోట్ల ల్యాప్‌టాప్ ప్లాంట్



1993లో ఏర్పాటైంది. శాంసంగ్, షావోమీ, మోట రోలా, బోట్, వన్ ప్లస్ తది తర సంస్థల కోసం కాంట్రాక్ట్ తయారీ సేవలను అందిస్తోంది.

# ట్రంప్‌పై ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** భాగస్వామ్య దేశాలపై విధిం చిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. మొదటినుంచీ వెనక్కి తగ్గేది లేదంటూ ప్రకటనలు చేసిన ఆయన, ఒక్క చైనా మినహా మిగిలిన దేశాలకు తాత్కాలిక ఊరట కల్పించారు. ఈ నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లు దూసుకెళ్లాయి. అయితే, సుంకాల మినహాయింపు ప్రకటన కంటే ముందు ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు వివాదానికి కారణమైంది. ఆయన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారంటూ డెమోక్రట్లు ఆరోపిస్తున్నారు. వివిధ దేశాలపై సుంకాల వాయిదా ప్రకటనకు ముందు ఉదయం డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో అధికారిక హ్యాండిల్ నుంచి కొన్ని పోస్టులు పెట్టారు. బి కూల్: అంతా సక్రమంగా జరుగుతుంది. అమెరికా ఇంతకుముందుతో పోలిస్తే మరింత మెరుగుగ్గా రాణిస్తుంది అని తొలుత ఓ పోస్ట్ పెట్టారు. కాసేపటి తర్వాత కొనుగోలుచేయడానికి ఇదే సరైన సమయం అంటూ మరో పోస్ట్‌పెట్టారు. చివర్లో దీరిగి అని జోడించారు. డొనాల్డ్ ట్రంప్‌మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్‌ను డీజేటీగా వ్యవ హరిస్తారు. సుంకాలపై ట్రంప్ అనూహ్య నిర్ణయం అక్కడికి కొన్ని గంటల తర్వాత సుంకాలపై డొనాల్డ్ ట్రంప్




తన నిర్ణయం వెలువరించారు. ఈనేపథ్యంలో అమెరికా టెక్ సూచి అయిన నాస్‌డాక్ 12శాతం మేర రాణించింది. ఎస్‌అండ్‌పీ 500సూచి 9.5శాతం, డోజోన్స్ 8శాతం మేర లాభపడ్డాయి. డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన మీడియా కంపెనీ షేర్లు భారీగా పెరిగి 22.67శాతం మేర లాభాల్లో ముగిశాయి. ఈ కంపెనీలో ట్రంప్‌నకు 53శాతం మేర వాటా ఉంది. దీంతో ఆయన వ్యక్తిగత సంపద 415 మిలియన్ డాలర్ల మేరకు పెరిగింది. ఈ మీడియా సంస్థను ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ నిర్వహిస్తున్నారు. కొన్ని గంటల తర్వాత టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటిం చడం, ఆపై అమెరికా స్టాక్ మార్కెట్లు రాణించడం గమనార్హం. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటున్న డెమోక్రట్లు ఈ నాటకీయ పరిణామాలపై డెమోక్రట్ సెనేటర్ ఆడమ్ స్కిఫ్ తొలుత దీనిపై గళమెత్తారు. ట్రంప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని లేదా మార్కెట్ అవతవకలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని పేర్కొ న్నారు. తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇదంతా చేస్తున్నారంటూ వర్జీనియాకు చెందిన మరో సెనేటర్ టిమ్ కైన్ ఆరోపించారు. మరికొందరు డెమోక్రట్లు సైతం ఇదేతరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ట్రంప్ పోస్ట్‌ను కామర్స్ సెక్రటరీ హోవర్డ్ లుట్నిక్ సమర్థించారు. అమెరికా గొప్ప దేశం అని చెప్పడం ఆయన ఉద్దేశమని పేర్కొన్నారు.

# ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా పతంజలి!

**ముంబై, ఏప్రిల్ 10:** యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణంగా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్యమైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లాడుతూ, పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగదారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు.


అమెరికా, బ్రిటన్‌లో కూడా.. ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యా మ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభం గా లభిస్తాయి. పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్ ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీరసంరక్షణ ఉత్పత్తులు, మూలికావస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్ప త్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది. పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు. పతంజలి ఇటీవల డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా, ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రపంచంలోని అనేక దేశాలకు తన పరిధిని విస్తరించింది. పతంజలి బలమైన పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. వ్యాపార భాగస్వామ్యాల ద్వారా కంపెనీ పెద్ద సంఖ్యలో ఖాతాదారులను అభివృద్ధి చేసుకుంది. ఆయుర్వేదం పట్ల ప్రజల్లో కొత్త విశ్వాసం ఏర్పడింది. దీని కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో పతంజలి ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతోంది. పతంజలి ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌ను ప్రారంభించింది. రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో కంపెనీ మొదట రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టింది. భవిష్యత్తులో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకుంది. పతంజలి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా ఈ పార్కును నిర్మించారు. తద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ లభిస్తుంది.




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ 2024–25 ఆర్థిక సంవత్సరంలో వస్తు, సేవల ఎగుమతులు 820 బిలియన్ డాలర్లకు చేరినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 6శాతం పెరిగినట్లు తెలిపింది. 2023–24లో ఎగుమతులు 778 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. వాణిజ్య శాఖ గణాంకాల

# ఒప్పందంపై తొందరపాటు లేదు.. పియూష్ గోయల్

ప్రకారం, 2024–25 ఏప్రిల్–ఫిబ్రవరి మధ్య కాలంలో ఉత్పత్తుల ఎగుమతులు 395.38 బిలియన్ డాలర్ల నుంచి 395.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అలాగే సర్వీసుల ఎగుమతులు 311.05 బిలియన్ డాలర్ల నుంచి 354.90 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎగుమతులు, దిగుమతుల పూర్తి వివరాలను వాణిజ్య శాఖ ఏప్రిల్ 15న విడుదల చేయనుంది.అమెరికా టారాఫ్‌ల విధింపు నేపథ్యంలో ఎగుమతి



ప్రోత్సాహక మండళ్లు, పరిశ్రమ వర్గాలతో వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు. అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితుల్లో ఇటీవల తలెత్తిన సవాళ్లను అధిగమించడంలో ఎగుమతి సంస్థలకు తోడ్పాటు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి భరోసా ఇచ్చినట్లు వాణిజ్య శాఖ తెలిపింది. ఎర్రసముద్రం సంక్షోభం, ఇజ్రాయెల్–హమాస్ ఉద్రిక్తతలు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, కొన్ని సంపన్న ఎకానమీల్లో వృద్ధి నెమ్మదించడం తదితర సవాళ్లు నెలకొన్నప్పటికీ ఎగుమతులు వృద్ధి చెందడం సానుకూలాంశమని ఎగుమతి దారులు, పరిశ్రమను మంత్రి అభినందించారు. వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహించే ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలు, అంచనాలను తెలిపాయి. కష్టకాలంలో ఎగుమతి సంస్థలను ఆదుకునేందుకు ప్రభుత్వం క్రియాశీలక చర్యలు తీసుకోవాలని కోరాయి. అమెరికాతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం విషయంలో సమతుల్యత సాధించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని మంత్రి చెప్పారు. దేశానికి ప్రయోజనం కలిగే విధంగా సరైన ఫలితాలను రాబట్టేందుకు ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని, అనవసర తొందరపాటు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి పేర్కొన్నారు.

# వాణిజ్యం

## హాస్పిటాలిటీ రంగంలో భారీగా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారతదేశంలో భారీగా పెట్టుబడులు రానున్నాయి. 2028 నాటికి హాస్పిటాలిటీ రంగంలో 1బిలియన్ డాలర్ల పెట్టుబడులు అవచ్చే అవకాశాలు ఉన్నాయి. గత సంవత్సరం దశ్రకంలో 340 మిలియన్ల విలువైన హోటల్ లావాదేవీలు జరిగాయి. ఇందులో భాగంగా మరో మూడేళ్లలో భారీగా పెట్టుబడులు రానుండటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం లభించనున్నాయి. ఫ్రెంచ్ హాస్పిటాలిటీ దిగ్గజం అకార్ హోటల్స్ 2030 నాటికి భారతదేశంలో 300 హోటళ్లను ప్రారంభించాలని యోచిస్తోంది. అకార్ రెండు దశాబ్దాలకు పైగా భారతీయ విమానయాన సంస్థ ఇండిగో మాతృ సంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. అలాగే దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య మార్కెట్ విభాగాన్ని సద్వినియోగం చేసుకోవడానికి రెండు



కంపెనీలు ఏర్పాటుచేసిన ఉమ్మడి సంస్థ ద్వారా పోర్ట్‌ఫోలియో నిర్వహించబడుతుంది. అకార్ అనేది ఒక ఫ్రెంచ్ బహుళజాతి హాస్పిటాలిటీ కంపెనీ. ఇది హోటళ్ళు, రిసార్ట్‌లు, వెకేషన్ ప్రాపర్టీలను నిర్వహిస్తుంది. అలాగే ఫ్రాంచైజ్ చేస్తుంది. ఇది యూరప్‌లో అతిపెద్ద హాస్పిటాలిటీ కంపెనీ. ప్రపంచవ్యాప్తంగా ఆరవ అతిపెద్ద హాస్పిటాలిటీ కంపెనీ. ప్రస్తుతం, అకార్‌కు భారతదేశంలో 71 హోటళ్లు ఉన్నాయి. మరో 40 హోటళ్లు నిర్మాణంలో ఉన్నాయి. రెండు ప్రధాన కంపెనీలు దేశంలోని తమ ప్రస్తుత యాజమాన్యంలోని ఆస్తులు, అభివృద్ధి, నిర్వహణ వ్యాపారాలను ఒకచోట చేర్చి స్వయం ప్రతిపత్తి కలిగిన, సమగ్ర వేదికను సృష్టిస్తాయని, ఇది దేశంలోనే అతిపెద్ద వాటిలో ఒకటిగా ఉంటుందని ఉన్నత అధికారులు మీడియా సమావేశంలో తెలిపారు. అయితే భారతదేశంలో కొత్తగా 300హోటళ్ల ఏర్పాటు కావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.